నవశక్తి

Vol. 1, no. 47

(Nov. 30, 1938)

బెజవాడ, 1938

Record no. 682

Navaśakti

Vol. 1, no. 47

(Nov. 30, 1938)

Bejavāḍa, 1938

Record no. 682

చీరాల ఎన్నిక విశేషాలు

Regd. No. M. 3824

నవశక్తి

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ పత్రిక

సంపుటం 1 | బుధవారము 30-11-38 విజయవాడ | సంచిక 47



ఫాసిస్టుల సహాయంతో సోవియట్ యూనియన్‌పై కుట్రలు పన్నుచున్న ఛాంబర్లేన్.

24 పేజీలు అణా

నవశక్తి

చందా వివరాలు

సంవత్సరం చందా	రూ 3—0—0
అర్థ సంవత్సరం చందా	1—10—0
విడిప్రతి	0—1—0

* * *

చందాదారులను చేర్పించండి!

నవంబర్‌లో ఈ క్రింది ప్రకారంగా చేర్పించాలని కొత్తగా మరో లిస్టు ఇచ్చినాం. ఈ "కోటా"ను పూర్తి అయేటట్టు పార్టీ సభ్యులు, సోషలిస్టు అభిమానులు, ప్రజా సామాన్యము పని చేస్తారని ఆశిస్తున్నాం.

ముఖ్యంగా పార్టీ సభ్యులు శ్రద్ధగా పనిచేసి 'కోటా' పూర్తిచేస్తారని నమ్ముతున్నాం.

నవంబర్ నెల మూడు వారాలలో

	కోటా	చేర్పించబడినవి.
విశాఖపట్టణం	7	0
తూ. గోదావరి	50	1
ప. గోదావరి	50	7
కృష్ణా జిల్లా	50	25
గుంటూరు	30	15
నెల్లూరు	20	33
రాయలసీమ	8	4
ఇతర స్థలాలు	5	3
	200	88

7 రూపాయలకు

కథలు — కావ్యములు — కళలు

★ నవలలు — నాటకములు ★

జాతీయ అంతర్జాతీయ — రాజకీయములు

విజ్ఞాన విషయములు — నానాదేశ చరిత్రలు — వింతలు

విశేషములు — గురించిన పుస్తకములు నెలకు రెండుగాని,

రెండు నెలలకు నాలుగుగాని ప్రకటింపబడును.

అన్ని గ్రంథములు ఆధునికములే!

నవ్యసాహిత్య ★ పోస్టుబాక్సు 251 ★ మద్రాసు

పుస్తకములు 24

ప్రొఫెసర్సు అశోక అండ్ మైలీజు

అశోక:—ప్రాచ్యపాశ్చాత్య మతాల గ్రంథములు నిర్ణయము చేయబడిన ఈ ఔషధము స్త్రీలకు గలుగు సర్వవ్యాధులను నిర్మూలించి చేయుటయేగాక వంధ్యలకు సంతాన వతులుగ చేయుటలో ప్రసిద్ధి పొందినది. సీసా రు 2—4—0.

మైలీజు:—శస్త్ర చికిత్స లేకనే మూల వ్యాధులు మైలను మా మైలీజు వలన మనుగలలు 20 రోజులకు నవపాడు మందు మైపూతకు కూడా కలదు రు 2—8—0.

అయుర్వేద కుటీరము, గుంటూరు.

చదువ వలసిన హిందీ వార పత్రికలు

నయా హిందూస్థాన్ జీరో రోడ్డు, అల్హాబాద్, సం॥ చందా 2—0—0.

జనతా బంకీపూర, పాట్నా. సం॥ చందా రు 3—0—0.

హెచ్చరిక

రేటు మా తండ్రిగారగు జాలేమర్తి లక్ష్మీ నరసింహాంగారు రచియించిన పుస్తకములను గురించి, నాకును, మా తల్లిగారికిన్నీ జరిగిన వ్యాజ్యములో గుంటూరు జిల్లా కోర్టు వారు O. S. నెం. ?? సతో ది 1-10-38 న ఇచ్చియున్న రాజీనామా తీర్పు ప్రకారం ఆ పుస్తకముల భాగమును అమ్ముకొనుటకు హక్కు కలిగి యున్నాను. కనుక సదరు పుస్తకములు కావలసినవారు నా పేరు మీద వ్రాసి తెప్పించు కొనవచ్చును.

ఇట్లు:—

జాలేమర్తి నాగభూషణరావు.

అరండల్‌పేట, గుంటూరు.

ఉమామహేశ్వర ఫార్మశీ

గుంటూరు

1. వసంత కుసుమాకరం తులం రు. 40/-
2. సిద్ధ మకరధ్వజ ,, రు. 40/-
3. షడ్గుణ బలిజారిత మకరధ్వజ } ,, రు. 10/-
4. అభ్రక భస్మం 100 పుట రు. 5/-
5. రాయల్ కస్తూరి పిల్సు 50 మా॥ 0-8-0
6. వంగరాజీయ కాంపౌండు పిల్సు 25 మా॥ 1-4-0

ప్రొప్రయిటరు:

యం. అఘోరయ్య అయ్యవారు

లక్ష్మీ ప్రావిడెంటు ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్, మచిలీపట్టణము.

కార్మికులకు, కర్షకులకు సులభముగా నుండు

బీమా ప్రణాళికలు గలవు

1. రు 50 లు మొదలు, రు 500 లు. వరకు బీమాచేయుటకు వీలగునట్లు. ప్రావిడెంటు ఇన్సూరెన్సు ప్రణాళికలు గలవు.
2. వైద్య పరీక్షలేకను, చేయుటగను, బీమాచేయుట కవకాశము చేయబడినది.
3. ఏజంట్లకు ఆకర్షణీయమైన కమీషన్ పద్ధతులు గలవు.

ప్రావిడెంటు శాఖలో

రు 250 లకు

నెలసరి ప్రీమియము రు 1—0—0మాత్రమే.

వైద్యపరీక్ష లేదు.

కమీషను పద్ధతి మీదగాని, జీతముమీదగాని పనిచేయుటకు అన్ని ప్రాంతములందు ఏజంట్లు ఆవశ్యకమైనట్లు కావలెను.

వివరములకు—మేనేజింగు డైరెక్టరు పేర కంపెనీకి వ్రాయుడు.

అంధ్రవాజ్కోశ అపూర్వాలంకారము.

శ్రీ భక్త త్యాగరాజ

రచయిత:—బాలకవి దేవరకొండ చిన్ని కృష్ణశర్మ.

వెదపాడు శ్రీ రామకృష్ణ వివేకానంద గ్రంథాలయము వారి ప్రథమ పుష్పము. ఉత్తమోత్తమ నాటకరాజము. రచన సమాప్తమయి కొలమునుపే మదరాసు హిజ్‌మాస్టర్సు రికార్డింగు అంబ్ కో వారిచే సాక్షీభూతముచేసి సెట్ తీయబడిన రసవత్తర కావ్యము. జగమెరిగిన బ్రాహ్మణునకు జంధ్యమేల యన్నట్లు విఖ్యాత గాయకులు వాగ్గేయకారులగు శ్రీ త్యాగరాజ స్వామివారి నెరుక చేయవలసిన యగత్యములేదు. ప్రదర్శన యోగ్యమని నటకవతంసుల ఘోషను. ఉత్తమ కావ్యమని పండితు ప్రకాండులచేతను గొనియాడబడిన మహత్తర దృశ్య ప్రబంధము. వందల కొలది ప్రతులు అమ్ముడుచున్నవి. వెల 0—12—0 మాత్రమే. ... అతిసాహస విక్రయము. స్వల్ప వ్యయమునకే అమూల్య వస్తువు. అలసించిన ... మాత్రమే, వర్తకులకు రేట్లు ప్రత్యేకము.

వివరములకు:—

... కృష్ణ వివేకానంద గ్రంథాలయము,

వెదపాడు (Via.) నూజవీడు.

ఏలూరు తాలూకా పశ్చిమ గోదావరి జిల్లా.

50,000............

... ంగలున్నారు జాగ్రత!!

ఆంధ్ర... నవశక్తి ... —దీనికి సాధనం ఏమిటి? —

ఆంధ్రుల రక్తాన్ని పీల్చుతు దుర్వ్యాధులు పీల్చివేస్తున్నవి!! శక్తిహీనులైన ఆంధ్రులకు స్వాతంత్ర్యం ఏలాగు లభిస్తుంది?

ఇవిగో: — మా పరిశ్రమలు — వీటిని ఉద్ధరించుకొండి!!

సకల మేహ, కుష్ఠు, చర్మ రోగాలను పారద్రోలి మీలో "నవశక్తి" నిచ్చేది ఈ ఔషధమే.

25 సం॥ అనుభవంగల మూలనష్ట—

"లెప్రర్ క్యూర్"

బ్రాంచీలు

గాంధీనగర్, బెజవాడ.

బ్రాంచ్. P. B. 137 మద్రాసు.

★

లక్ష్మీ అండు కో (రిజిస్టర్డు)

H. O. వాల్తేరు, ఆర్. యస్. పోస్టు.

వారం రాజకీయాలు

ఎసంబ్లీలో ఇన్‌కంటాక్సు బిల్లు

భారతీయుల విదేశ వ్యాపారానికి నష్టము కలిగించడానికి, ఇండియా ప్రభుత్వం ఢిల్లీ ఎసంబ్లీలో ఒక బిల్లు ప్రతిపాదించింది. నేటి ఇన్‌కంటాక్సు చట్టం ప్రకారము, ఇతర దేశాలలో వ్యాపారంచేస్తూ సంపాదించిన ఆదాయాన్ని ఇండియాకు తెచ్చుకున్నప్పుడు మాత్రమే, దాని మీద పన్ను చెల్లించాలి. కాని, యిప్పుడు ప్రవేశ పెట్టబడిన బిల్లు ప్రకారము, ఆ ఆదాయము స్వదేశానికి చేరినా, చేరకపోయినా, గవర్నమెంటు పన్ను విధిస్తుంది. ఇంతే కాదు, బిల్లులో 49 వ క్లాజు ప్రకారం, ఇండియాలో వ్యాపారం చేసే విదేశీ కంపెనీలకు ప్రతి యేటా సుమారు 1,30,00,000 లు మిగిలేలాగు పన్ను విధించబడుతుంది. ఇంగ్లండులో వ్యాపారము చేసే ఇండియన్ కంపెనీలకు కూడా ఇట్టి మినహాయింపులే చేశాము అని ప్రభుత్వ సభ్యులు వాదిస్తున్నారు. ఐతే, వీటివల్ల మనకు 3 లక్షలరూపాయలు మాత్రమే వస్తుంది, కాబట్టి, యీ క్లాజు రద్దు చేయబడాలంటూ వల్లభాయి పటేల్‌గారి సలహాపై అన్ని కాంగ్రెసు మంత్రివర్గాలూ గవర్నమెంటును కోరాయి. బిల్లు ఎసంబ్లీలో తీవ్రమైన చర్చలకు గురి అవుతోంది. మితవాద పార్టీకి చెందిన కొవాస్జీ జహంగీర్ సహితం కాంగ్రెస్ సభ్యులతో ఏకీభవించి, అనేక క్లాజుల్ని వ్యతిరేకిస్తూ మాట్లాడాడు. కాంగ్రెస్ సవరణలన్నింటినీ వైస్రాయి నిరాకరించాడు. బెంగాల్ మంత్రివర్గం 49 వ క్లాజు ఉండితీరాలని లేఖ పంపింది. యూరపియన్ సభ్యుల వోట్లతో మెజారిటీ సంపాదించిన హక్ మంత్రివర్గము మరో విధముగా ఎందుకు చేస్తుంది?

బెంగాల్ మంత్రుల తతంగం.

ఏ విధంగానైనా తమ మంత్రి పదవుల్ని నిలబెట్టుకోవటానికి బెంగాల్ ప్రధాని హక్ తన ప్రతికూల పక్ష నాయకులయిన తమీజుద్దీన్‌ఖాన్, శ్యాంసుద్దీన్ అహమ్మద్ అనే యిద్దర్ని కొత్తగా మంత్రివర్గంలో చేర్చుకున్నాడు. కాని, వీరిద్దరూ తమ పార్టీ అనుచరుల్ని సంప్రతించకుండా మంత్రి పదవుల్లో చేరడము వల్ల, వారిలో అనేక మందికి అసంతృప్తి యేర్పడింది. మంత్రులు అనుసరిస్తూన్న జాతీయ ప్రతికూల వైఖరి వల్ల అనేకమంది సభ్యులలో ప్రతికూల భావము బయల్దేరుతూందనీ, వచ్చే ఎసంబ్లీ సమావేశము నాటికి తప్పక కాంగ్రెసుయొక్క బలం హెచ్చి, కాంగ్రెసు–మిశ్రమ మంత్రి వర్గము ఏర్పడగలదని సుభాష్‌బోసు అభిప్రాయం.

అస్సాం యూరపియన్లు–కాంగ్రెసు.

బెంగాల్ యూరపియన్ల వైఖరీ, అస్సాం యూరపియన్ల వైఖరీ ఒక్కటే. అస్సాం యూరపియన్ గ్రూప్ కార్యదర్శి అయిన హాకెన్‌హల్ సంతకంతో 11-10-38 వ తేదీ గల రహస్యపు సర్క్యులర్ ఒకటి వారం రోజుల క్రితము బయటపడింది. అస్సాం కాంగ్రెస్ పార్టీ సభ్యులు గత 18 నెలలలోను ఏ విధముగా స్థానిక సంస్థలలో యూరపియన్ల ప్రాతినిధ్యాన్ని తగ్గించడానికీ, యూరపియన్లకు చెందిన టీ తోటల్లో పని చేసే కూలీల స్థితిని బాగుచేయడానికీ, తీవ్ర ప్రయత్నాలు చేశారో, ఏ విధముగా పూర్వపు సాదుల్లా మంత్రివర్గం కాంగ్రెస్‌ను ఎదుర్కొందో ఆ సర్క్యులర్‌లో వివరించబడియుంది. ఇందువల్లనే యూరపియన్లు నేడు కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకిస్తున్నారని స్పష్టముగా తెలియజేయబడిఉంది.

కొద్ది రోజుల క్రితము, అస్సాము యూరపియనులనుగురించి సుభాష్‌బోసు చెప్పిన మాటలు నిజమని ఇప్పుడు రుజువయింది.

'అస్సాము జమీన్‌దార్లు యూరపియన్లను మించిపోతున్నారు. హిలాకండీ పట్టణములో హిరేంద్ర చక్రవర్తి అనే శాసనసభ్యు డున్నాడు. అత డొక పెద్ద జమీన్‌దారు, కాంగ్రెసు వ్యతిరేకి. అతన్ని కాంగ్రెసు పక్షములో చేరమని అడుగుటకు వెళ్ళితే, రవీంద్ర ఆదిత్య (కాంగ్రెస్ ఎమ్. ఎల్. ఏ.), మోతీలాల్ జాగీర్దార్ (జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి) మొదలైన ప్రముఖుల్ని యింట్లో పెట్టి క్రూరముగా కొట్టించాడు.

ముస్లిమ్ లీగ్–హైదరాబాదు కాంగ్రెసు

హైదరాబాద్ సంస్థానంలో యీ మధ్యనే బయల్దేరిన కాంగ్రెసు ఉద్యమానికి కూడా విరోధులు ఒక్కరొక్కరే లేస్తున్నారు. ఈ ఉద్యమము మహమ్మదీయులకు తీరని అపకారము చేస్తున్నది కాబట్టి, దాన్ని ఎదుర్కోవడానికి సకల ప్రయత్నాలూ చేయవలసిందంటూ నాగపూర్‌లో సమావేశమైన మధ్య రాష్ట్ర ముస్లిమ్ లీగ్ మహాసభ తీర్మానించినది.

శాంతియుతముగా సాగుతూన్న సత్యాగ్రహోద్యమాన్ని ఏవిధముగానయినా రెచ్చగొట్టడానికి చేస్తూన్న సన్నాహాలు, యివన్నీ.

బెంగుళూరులో రాజాజీ హిత బోధ

ఏ విధముగా, కాంగ్రెసేతర రాష్ట్రాలలో జాతీయ శక్తులకూ, జాతీయ విద్రోహ … లకూ మధ్య తీవ్రమైన సంఘర్షణలు జరుగుతోంటే, ఇటు కాంగ్రెసు రాష్ట్రాలలో మంత్రులు రోజు రోజుకూ విజృంభిస్తూన్న ప్రజా చైతన్యాన్ని చక్కగా ఉపయోగించుకోవడానికి మారు అది చూచి భయపడుతున్నారు. మన రాజాజీ మైసూరు యూనివర్సిటీ యూనియన్‌లో విద్యార్థుల యెదుట ఉపన్యసిస్తూ, యీ విధముగా పలికాడు: "విద్యార్థుల తరిఫీదును గురించి నిర్ణయించవలసింది విద్యార్థులు కాదు, పెద్ద వారే యిందుకు అర్హులు, హక్కుదార్లు–వారికి తెలివి తేటలు ఉన్నా సరే, లేకపోయినా సరే"

ఒక వైపు, తుపాకిని చేపట్టి, సంపూర్ణ స్వాతంత్ర్యము కొరకు చైనా విద్యార్థులు పోరా పోరిగా యుద్ధము చేస్తూంటే, ప్రక్కనే ఉన్న మన దేశములో ఒక కాంగ్రెసు ప్రధాని యుక్త వయస్సు వచ్చిన కాలేజి విద్యార్థుల్ని చంటి పిల్లల మాదిరిగా చూడ్డంవల్ల స్వరాజ్య పోరాటానికి తీరని అపకారము చేసిన వాడౌతున్నాడు.

ఇంతేకాదు, రాజాజీ యీవిధముగాకూడా అన్నాడు: "సాధారణముగా, ప్రజల అర్హతల్ని బట్టి ప్రభుత్వాలు కూడా మారుతూ ఉంటాయి. ఆ తమాషా వాటిల్లో ఉంది. ప్రజలు సరియైన తరిఫీదు పొంది, మంచివాళ్లుగా ఉంటే, ప్రభుత్వము ఏదైనప్పటికీ దాన్నుంచి మనకవసరమైన మంచిని పొందవచ్చు."

అతి ప్రమాదకరమైన యీ భావాలు ఒక కాంగ్రెసు మంత్రి నోటి నుంచి వస్తూంటే, వింటూ సహించగల సామ్రాజ్య వ్యతిరేకి ఎవడుంటాడు? సామ్రాజ్య వాదుల మాటల్నే వల్లిస్తూన్న రాజగోపాలాచారి గారి ఈ విపరీత వైఖరిని ప్రజలు యెదుర్కోవలసి యుంటుంది. లేదా, పవిత్రమైన కాంగ్రెసు సంస్థకు ద్రోహము చేసినవారమవుతాము.

బొంబాయి ప్రధాని, వర్గ సమస్య

విద్యార్థుల యెదుట మదరాసు ప్రధాని వెల్లడించిన దృక్పథాన్నే కార్మికుల యెదుట బొంబాయి ప్రధాని వల్లించాడు. "వర్గ సమస్యను గురించి కాంగ్రెసు సిద్ధాంతము, గాంధీగారి సిద్ధాంతము, ఒక్కటే: అదే వర్గ సామరస్యము," అంటూ బి. జి. ఖేర్ బొంబాయిలో ఒక కార్మిక సభలో ఉపన్యసించాడు.

జీవితము యొక్క అనేక క్లిష్ట సమస్యల మీద కొన్ని దృఢ నమ్మకా లున్నాయి, అవి అన్నీ కాంగ్రెస్ కాంగ్రెసు అభిప్రాయాలేనని బహిరంగముగా చాటడము, ఖేర్ వంటి సుప్రసిద్ధ కాంగ్రెస్‌వాదికి సాహసమే. కార్మికుల హక్కులకూ—యజమాని హక్కులకూ మధ్య సామరస్యము ఉండవచ్చునని మహాత్ముని వాదన. కాని యీనాటివరకూ కాంగ్రెసు తన నిశ్చితాభిప్రాయాన్ని ప్రకటించలేదు. వర్గ పోరాట సిద్ధాంతంలో నమ్మకము ఉండి, తదనుసారము కృషిచేస్తున్న అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసును జాతీయ పోరాటము నుంచి దూరము చేయడానికే ఉపయోగిస్తాయి, ఖేర్‌గారి మాటలు.

ఇదే మార్గము!

లాహోరులో జరిగిన పత్రికా రచయితల సమావేశంలో ఫెడరేషన్‌ను గురించి చర్చిస్తూ, సుభాష్ బోసు యీ విధముగా పలికాడు: "మన మొట్టమొదటి కర్తవ్యము ఏమంటే, చట్ట సమ్మత విధానము వైపుకు అంగలు చాచే వైఖరిని అరికట్టాలి, కొన్ని ప్రదేశాలలో, కొందరియందు, ఇది స్పష్టముగా కనబడుతోంది."

పై వాక్యములో యదార్థము ఎంతో ఉంది. ముఖ్యముగా మన రాజధానిలో ప్రెస్ అక్టు, రాజద్రోహ నేరాలు, గ్రంథ నిషేధాలు, రోజు రోజుకీ విజృంభిస్తున్నాయి. అంతేకాదు. మన రాజగోపాలాచారి వీటిని ఎంతో చమత్కారముగా సమర్థిస్తున్నాడుకూడా! స్వవినాశకరమయిన యీ వైఖరిని మనము అరికట్టగలిగినప్పుడే, ఫెడరేషన్‌నికూడా ధిక్కరించగలము. అప్పుడే, స్వరాజ్య పోరాటము వృద్ధి చెందుతుంది. కాంగ్రెసు ప్రతిష్ఠని కాపాడ్డానికికూడా యిదే మార్గము.

30—11—38 బుధవారం

జమీందారీ విచారణ సంఘ నివేదిక

రైతు లందరు ఎదురు జూస్తున్న జమీందారీ విచారణ సంఘ నివేదిక యీ నెల 28 వ తేదీన శాసన సభా సభ్యుల కందజేయబడింది. ఈ సూచనల నాధారము చేసుకొని తయారు చేయబడిన చిత్తు చట్టము కూడ ప్రకటింపబడినది.

నివేదికలోని కొన్ని ముఖ్యమైన సూచనలు యివి:

1. భూమియందు సమస్త హక్కులు రైతువే గాని జమీందారువి గావు. జమీందారు ప్రభుత్వము తరపున వసూలు చేయు ఏజెంటు మాత్రమే.

2. 1802 వ సంవత్సరపు పర్మనెంటు సెటిల్మెంటుకు ఒక సంవత్సరమునకు పూర్వమున్న శిస్తు రేట్లనే ఖాయపర్చవలెను. ఆటుపై విధించబడిన సకల వివము లయిన శిస్తు పెంపుదలలు రద్దుచేయబడవలెను.

3. (1) జలాధారములైన చెరువులు, కాలవలు మొదలగు నీటి పారుదల వసతులు అన్నీ రైతులవేగాని జమీందారులవి గావు.

(2) పరిస్తుతము నీటి వసతులకు సంబంధించిన ఎస్టేటు లాండు ఆక్టులోని సెక్షనులను రద్దు పరచి వాటి స్థానే రైతులకు నీటి వసతులపైన నున్న హక్కులను ఖాయపర్చుచు స్పష్టముగా కొత్త ఆక్టులో నిర్వచింపబడును.

(3) నిర్ణీత కాలములో జమీందారు నీటి పారుదల వసతులను గూర్చి శ్రద్ధ తీసుకొని బాగుచేయించక పోయిన ప్రభుత్వమే బాగు చేయించి అందులకైన ఖర్చులను జమీందారులనుండి వసూలు చేయవలెను.

(4) సాధ్యమైతే ఒక జలాశయ రక్షణనిధిగూడ జమీందార్లనుండి వసూలు చేయవలెను.

(5) ప్రస్తుతము చెడిపోయి వున్న జలాశయములను బాగు చేయించుటను గూర్చి జమీందార్లు శ్రద్ధగైకొనక పోయిన ప్రభుత్వమే వాని బాధ్యత గైకొని దానికైన ఖర్చులను జమీందార్ల నుండి వసూలు చేయవలెను.

4. (1) రైతులు పర్మనెంటు సెటిల్మెంటులప్పుడు అనుభవించుచున్న పోరంబోకలు, డొంకలు, కుంటలు, కొండ, అడవి మొదలగు సహాచారీ లన్నీ రైతులే వెనుకటివలె అనుభవించవలెను. వాటిపై జమీందార్లకు ఎట్టి హక్కూ లేదు.

(2) రైతులు 1802 వ సంవత్సరపు నాటి సెటిల్మెంటప్పుడు సాముదాయకముగ అనుభవించుచున్న పచ్చిక బయళ్లు, అడవులు, బంజరు భూములు, కొండలు, మొదలగున వన్నీ రైతులే అనుభవించవలెను. వాటిపై గూడ జమీందార్లకు ఎట్టి హక్కూ లేదు. అడవులనుంచి కట్టె, కలప, కంప తెచ్చుకొను హక్కు గూడ అప్పటిమాదిరిగనే ఉండవలెను.

5. శిస్తు వసూళ్లు:—శిస్తు బకాయికై ఏరైతుని ఆరెస్టు చేయరాదు. జప్తు వేలం హక్కులు జమీందార్లనుండి తొలగించవలెను. పంటలపై శిస్తు వసూలుకై మొదటి చార్జీ హక్కుండును. శిస్తు మొత్తమునకు చాలిన ఆస్తిని మాత్రమే జప్తుచేయుటగాని, వేలం వేయుట గాని జరుగవలెను. జమీందార్లకున్న అసాధారణ శిస్తు వసూలు హక్కులను తొలగించవలెను. పంటలు పోయినప్పుడు శిస్తు రిమీషన్లు నిర్బంధముగా యిచ్చే ఏర్పాటు చేయవలెను.

6. (1) రైతుల స్వాధీన మందున్న భూమి నంతను సర్వే చేయించి అందులకగు ఖర్చు జమీందారు, ప్రభుత్వము భరించవలెను.

(2) లోగడ పట్టాలు రద్దు చేసి నూతనముగా పర్మనెంటు సెటిల్మెంటుకు పూర్వమున్న రేట్లను వుదహరించి మొత్తం రైతు స్వాధీన భూమి కంతకు ప్రత్యేక పట్టాలు జమీందారే యివ్వవలయును. ఈ [illegible] ముచ్చిలికాలు, పట్టాలే రైతులకు జమీందార్లకు మధ్య బాధ్యతను తెలియచేయును. పర్మనెంటు సెటిల్మెంటు తరువాత సాగుకు తేబడిన భూ[illegible]గూడ యిదే విధంగా పట్టాలు యివ్వవలయును.

7. అక్రమ శిస్తులు:—చట్ట ప్రకారం విధించబడిన శిస్తు తప్ప మరి యే యితర నజరానాగాని శిస్తులుగాని వసూలు అట్లు చేసిన అపరాధము విధించవలెను.

8. ప్రస్తుతమున్న యస్టేటు లాండు చట్టమును పూర్తిగ రద్దుచేసి పై సూచనలననుసరించి "ఇనెస్టీ లాండు రివెన్యూ బిల్లు" అనే పేరుతో యొక నూతన చట్టము చేయబడును.

ఈ పై సూచనల నాధారముగ గొని చేయబడు చట్టము యిదివరకున్న యే చట్టము వలనా గల్గని న్యాయము రైతుకు గల్గుననుటకేమి సందేహములేదు. ఇందులకు రెవిన్యూ మంత్రిగార్కి రైతులందరూ తప్పక కృతజ్ఞత చూపుదురు. కాని యివి యింకనూ రైతులయొక్క కనీస కోర్కెలను యీడేర్చుట లేదు.

భూమి కంతకూ రైతే హక్కుదారుడు అన్న సూత్రమును అంగీకరించుట సంతోషము, దాని వలన రైతులకు సమస్త జిరాయితీ హక్కులు సంక్రమించును.

నివేదికలో రైతులకు చాల భంగకరమైన సూచన ఒకటి ఉంది. ఈ ఆక్టు పర్మనెంటుగా సెటిల్మెంటు చేయబడిన యస్టేట్లకు, అందున్న రైతులకే వర్తించుతుందని అనడము చాల అన్యాయము. మన రాజధానిలో 50 లక్షలకు పైగా ఈనాం దారీ రైతులున్నారు. ఇది గాక పర్మనెంటు సెటిల్మెంటు క్రిందికి రాని మొఖాసాలు కొన్ని గలవు. మొఖాసా ముఠా రైతులు గూడ బాధితులే. అందుచేత నూతన చట్టమును యే మినహాయింపు లేక అన్ని యస్టేట్లకునూ, వర్తించేటట్లు చేయాలి.

జమీందార్లకున్న స్వంత కమతం భూముల విషయమై నివేదికలో యేమీ చెప్పియుండలేదు. స్వంత కమతములు పెట్టుకొని రైతుల వెట్టిచాకిరీ చేయించుకొని చెరువుల క్రింద, కాలువల క్రింద వున్న స్వంత కమతముల భూములు తడిసే అంత వరకూ రైతులకు నీరు యివ్వడము లేదు. జమీందార్లు ప్రభుత్వమునకై శిస్తువసూలు చేయుటకు మాత్రమే ఏర్పడిరని అంగీకరించినప్పుడు, నానాటికీ హెచ్చుతూ వున్న శిస్తు బకాయిలకై వేలంద్వారా పొందిన కమతములు, గ్రామసాముదాయక భూముల ఆక్రమణ ద్వారా ఏర్పడిన కమతములు, దున్ని వేయక పోవడములో నిలువ లేదు. అందుచే కమతములను గూడ రద్దు చేసి ఆ భూములను ప్రభుత్వము వశపర్చుకొని పేద ప్రజలకు సాగు నిమిత్తమై సహకార పద్ధతులపై యిచ్చునట్లుగా బిల్లులో అవకాశముండవలెను.

1802 పర్మనెంటు సెటిల్మెంటు నాటి శిస్తులను అమలులోనికి తీసుకు రావడానికి అభ్యంతరం యేమీ లేదుగాని ఆ కాలపు పెద్ద రకములయిన శిస్తులను లెక్క చూపమునకు గొనివచ్చుటలో చాల ఆలస్యమైపోవును. అందుచేత యిప్పటి నుండే త్వరగా ప్రభుత్వమే యీ పనికి పూనుకొని యొక సంవత్సరములోపల పని పూర్తి అయ్యేటట్లు చేయాలి. అదిగాక బిల్లు శాసన సభలో ప్రవేశపెట్టినప్పటి నుండి అమలులోనికి వచ్చునని ప్రకటించిననే తప్ప బిల్లులోని సౌకర్యములు రైతులు పొందజాలరు.

నీటి పారుదల మరమ్మతు విషయము జమీందార్లకు వదలుట అన్యాయము. జమీందార్లు చేయజాలకపోయిన కలెక్టర్ల ద్వారా మరమ్మతు చేయించుకొను హక్కు యిప్పుడూ వుంది. అసలు చెరువులమొక్క నీటి పారుదల పరిపాలనను ప్రభుత్వమే తీసుకొని దానికయిన ఖర్చును జమీందార్లనుండి ప్రభుత్వమే వసూలు చేయునట్లు వుండిననేగాని ప్రస్తుతము జమీ పరిసరములలోని నీటి పారుదల వసతులు బాగుపడవు: అందువలన నిర్దిష్టముగ నీటి పారుదల పరిపాలనా హక్కు ప్రభుత్వమే తీసుకొనునట్లున్నూ, పంచాయతీ లేర్పడ్డపోట పంచాయతీలకే యీ అధికార మిచ్చునట్లు అవకాశ ముండవలెను.

సాముదాయక భూములు, అడవులు బంజరులయందు రైతులకున్న అనాది హక్కులే కలిగింపబడినవి. కాని యీ నిర్వచనము యింకా స్పష్టముగా వుండాలి. శిస్తు వసూలుగూర్చి చేయబడ్డ సూచనలలో యొక పెద్ద లోపమున్నది. శిస్తు వసూలు చేయు అధికారము జమీందార్ల క్రిందనే వుంచుటవలన రైతులకు చట్ట సౌకర్యములున్నప్పటికీ అనేక అక్రమ వసూళ్లు చేయుటకు అవకాశముంది. ఇట్టి అక్రమములనుగూర్చి రైతు కోర్టు ద్వారా ఎల్లప్పుడు కోర్టుకెక్కి న్యాయము పొందజాలడు. అందులకై యిట్టి అక్రమములు యికముందు జరుగకుండ యీ శిస్తు వసూలును గ్రామములోని ప్రభుత్వ ఉద్యోగులే చేయుయేర్పాటు ఉండవలయును.

జమీందారుల జప్తు, వేలం హక్కులను తొలగించుట సంతోషమే. రైతు కుటుంబ పోషణకై కనీస ఆస్తి జప్తు వేలము జరుగకుండుటకు న్యాయంచే చేయవలెను.

పట్టాల విషయములలో జమీందార్లే పట్టాలివ్వవలెనని సూచించారు. కాని నిర్బంధముగా యివ్వవలసిన యేర్పాటు వున్నప్పటికిని యిది అమలు జరుగుట చాల కష్టము. జిల్లా కలెక్టరే రైతువారీ మేరియాలపోలె పట్టాలను జమీన్ రైతులకు యిచ్చి ఆ పట్టాలను గుర్తించవలెనని శాసించవలెను. పట్టా ట్రాన్స్ఫర్లు కూడ కలెక్టరే చేయించునట్లు యేర్పాటు చేయించవలెను.

సర్వే సెటిల్మెంటు, వాటికై తగిన గ్రామరికార్డులు ఉంచడంలో నివేదికలోని సూచనలు బాగుగనే ఉన్నవి. ముఖ్యముగ సర్వే నిర్బంధముగ చేయించి దానికైన ఖర్చులను జమీందారు ప్రభుత్వం భరించాలని సూచించడం చాల న్యాయముగావుంది. ఇది ఎంతకన్న న్యాయమును కలుగ జేయుచున్నప్పటికిని నివేదిక లోపభూయిష్టముగానే వుంది. ముఖ్యంగా శిస్తు వసూలు చేయు విధానము, నీటి పారుదల పరిపాలనలగూర్చి చేయబడిన సూచనలు యిదివరకున్న హక్కులకన్న హెచ్చు హక్కులను రైతులకు సంక్రమింపజేయుటలేదు.

ఈ చట్టమును పర్మనెంటు సెటిల్మెంటు చెందని యినాము, ముఖాసా యిజారా రైతులకు వర్తింప జేయాలి. లేనిచో ఈనాందారులకు, ఈనాం రైతులకు జరుగుచున్న పోరాటములు నానాటికీ అభివృద్ధి అయిపోవును. రైతుస్థితి ఇప్పటికన్న అధ్వాన్నమగునని చెప్ప సాహసించుచున్నాము. కాన పై సూచనలకు తోడు మా సూచనలను ప్రభుత్వము గుర్తించి రైతులకు న్యాయము కలుగచేయగలదని ఆశించుచున్నాము. ఇందులకై రైతు సంఘాలు, కాంగ్రెసు సంఘాలు పై సూచనలతోగూడిన బిల్లు చట్టమయ్యే వరకూ కృషి చేయాలని కోరుచున్నాము.

ఈ నివేదికకు గూడ జమీందార్లు, జాతీయ విద్రోహులు అనేక ఆటంకములు కలుగజేయుదురు. ఈవిషయములో పూర్తిగ కాంగ్రెసు ప్రభుత్వమునకు రైతులందరు బాసటగా నిలబడాలి. అందులకు తగిన కార్యక్రమమును జరుగబోయే డిసెంబరు 4 వ తేదీ రైతుసంఘాలు సంయుక్త సమావేశంలో నిర్ణయించాలి. తీవ్రి ఆందోళనను ఇప్పటినుండీ ప్రారంభించాలి.

చీరాల ఎన్నికలలోని యదార్థ పరిస్థితులు

(మా ప్రత్యేక విలేఖరి)

ఖోర్స్పలు రిపోర్టు ప్రకారం యజ్ఞనారాయణ గారిని యూనియన్ ప్రెసిడెంటు గిరీ నుంచి తొలగించారు కంపెనీ, గవర్నమెంటు యూనియన్ వర్కింగు కమిటీ మెజారిటీ కలసి. ఈ రాయబారాల్లో కలిగించుకొన్న శ్రీ దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారికి యూనియన్ ప్రెసిడెంటుగా ఉండదగిన వ్యక్తిని సూచించమని ఎగ్జిక్యూటివ్ కమిటీవారు అధికారం యిచ్చారు. మొదట జిల్లా కాంగ్రెసు వర్కింగు కమిటీవారికి అధికారమిస్తూ ఉత్తరము వ్రాశారు: వారు విచారించే లోపలనే దేశభక్తుడికి అధికారం యిచ్చారు. దేశభక్తుడికి అధికారం యిచ్చింది కూడా ఒక్క ప్రెసిడెంటును సూచించమనే: తరువాత ఇంకో కమిటీ మీటింగులో వర్కింగు కమిటీని అంతనూ గూడ సూచించమని అధికారం యిచ్చామని అన్నారు.

నవంబరు 7 వ తారీకున జరిగిన యూనియన్ వర్కింగు కమిటీ మీటింగులో పంతులుగారిని 'అయ్యా మీరు పేరు లిస్తారే వారందరిని మేం తప్పకుండా పెట్టుకోవాలా' అంటే 'నేను పేర్లు సూచించే వాడినేకాని మీ యిష్టం లేకపోతే ఇంకొకర్ని పెట్టుకోవచ్చు' అన్నారు పంతులుగారు.

యజ్ఞనారాయణగారి మీద విశ్వాస రాహిత్య తీర్మానం పెట్టారు వర్కింగు కమిటీవారు, యజ్ఞనారాయణగారు కూడ వెంటనే రాజీనామా యిచ్చారు. కాని యూనియన్లో ఉన్న పనివాళ్లందరు, యజ్ఞనారాయణగారిని అన్యాయం చేసి విశ్వాసంలేదని తీర్మానంతో వెళ్ళగొట్టారని ఇందుకు కంపెనీ, గవర్నమెంటు కూడా తోడైనారని అభిప్రాయ పడుతున్నారు. ఇందుకు ముఖ్యంగా వర్కింగు కమిటీలో సెక్రటరీ బూదరాజు నరశింహారావుగారు కారకులని నమ్ముతున్నారు. ఇలా నమ్ముతున్న పనివాళ్ల కొందరు వీరివలె అభిప్రాయములో ఉన్న వర్కింగు కమిటీ మెంబర్లు కొందరు పంతులుగారితో "అయ్యా, మా లేబరు కెవ్వరికి ఇష్టం లేదు. బూదరాజు నరశింహారావు గారంటే, అయన్ను మట్టుకు పెట్టవొద్దండి బాబు" అని చెప్పారు.

పంతులుగారు 9వ తారీకుకే పేర్లు చెప్పుతామన్నారు. కాని చెప్పలేదనుకున్నారు. అయితే వర్కింగు కమిటీలో ఉన్న పెద్ద గుమాస్తాలు కొందరు. "వెంకటప్పయ్య పంతులుగారికి సర్వాధికారం యిచ్చాం కాబట్టి ఆయన చెప్పిన మనుష్యులను పెట్టుకోవాలనిందేనని. ఆయన నరసింహారావుగారు సెక్రటరీగా ఉండాలంటే ఉంచుకోవాలని; అదిగాక అందరు కొత్తవాళ్ళయితే ఎట్లా, హీనం సెక్రటరీ అయినా పాతవాడుంటే గాని పని సాగదు. కొత్తవాళ్ళకు అ కళింపుగావటం కష్టం" అని ప్రచారం చేశారు.

13 వ తారీకున కంపెనీవారు కచ్చెబట్టి పనిలో నుంచి తొలగించిన కూలీ సోదరు [illegible] గుంటూరు వెళ్ళి "ఏమండీ, మీరు చీరాల రావాలి. కొండా వెంకటప్పయ్యగారు ప్రెసిడెంటును ఎవర్నో చెప్తారు. మా లేబరంతా సోషలిస్టుల్లో ఘిమ్మల్ని సెక్రటరీగా పెట్టుకోవా[illegible] లనుకున్నాం. మిమ్మల్ని మా లేబరంతా కావాలనుకుంటున్నారు. మీరెప్పు డొస్తారని" శివయ్యగారితో అన్నారు. శివయ్యగారు 18 వ తారీకు మధ్యాహ్నానికి చీరాల వెళ్ళారు.

అప్పుడే వర్కింగు కమిటీలో ఉన్న గుమాస్తా సోదరుడొకడు కుశల ప్రశ్నలైన తరువాత అడిగినప్పుడు "ప్రెసిడెంటు కాళిదాసు గారిని నిర్ణయించారు. సెక్రటరీ ఇతరుల సంగతులు బాగా తెలియవు. అయినా ఆఫీసులో పాతవాడొకడైనా ఉండాలి." అన్నాడు. "ఐతే నరశింహారావుగారిని పెట్టుకుంటారా" అన్నాను "అః ఆయన పెట్టుకోమంటే పెట్టుకోవాల్సిందే" అన్నాడు. ఈయనగారి ధోరణిలో మార్పుంది, పంతులుగారు ఈ విషయంలో దిక్తేటరేనని ఆయన ఉద్దేశ్యం. "ఇదంతా కూలీలకు తెలుసునా?" అన్నాను, "లేదు. ఇంకా పబ్లికు గాలేదు. అంతా రహస్యమే. ఎక్జిక్యూటివ్‌లో కొందరికి దప్ప" అన్నారు.

19 వ తారీకు సాయంత్రము కూలీలలో పెద్దలను కలుసుకున్నాను, "మాకు కాళిదాసుగారు ప్రెసిడెంటుగా ఒద్దు. ఆయన పిరికి. కాంగ్రెసులో మంచిపేరు లేదు. ఆయన్ను జిల్లా బోర్డుకు నిలబెట్టవద్దని తాలూకా కాంగ్రెసు కమిటీ ప్యానుచేసింది. అదిగాక ఆయన మేడ మీద కూచుంటాడు ఆయనకంతా డబ్బుతోటే పని. ఆయన మా కెందుకండి ప్రెసిడెంటు. మాకింకెవరు పనికివస్తారో చెప్పండి" అన్నారు. మన జిల్లాలో కాంగ్రెసులో మంచి వాళ్ళయిన వాళ్ళలో కల్లూరు చంద్రమౌళి గారొకరు. ఆయన పలుకుబడి కలవాడు, యం. యల్. ఎ. రేపు జిల్లాబోర్డు ప్రెసిడెంటు కావటానికి అవకాశాలున్నవాడు. ఆయనైతే బాగుంటుంది" అన్నాను.

ఆయనకు కాంగ్రెసు యిదంతా ఉన్నది కదా మన లేబరుకేమన్నా మేలు జేస్తాడా, అన్నారు. "ఓః ఈ రోజుల్లో కాంగ్రెసు పనే ముంది: మనవని దప్ప. మనకు తప్పకుండా పని చేస్తాడ"ని చెప్పాను. భేష్ బాగుంది, మనం కల్లూరి చంద్రమౌళిగారిని ప్రెసిడెంటుగా. శివయ్యగారిని సెక్రటరీగా పెట్టుకుందాం. మనకు సోషలిస్టు దప్ప సెక్రటరీ యింకోరొద్దు. కాళిదాసు నరశింహారావులు మనకు వద్దు" అన్నారు. 20 వ తారీకు సాయంత్రానికల్లా దాదాపు ముఠా నాయకులందరిని చూచాం. "రేపు 22 వ తారీకున ఎలెక్షన్లుగదా: ఏం చేయదలుచుకున్నారు?" ఏమోనయ్యా మాకేం తెలియదు. అంతా రహస్యంగా ఉంది. వెంకటప్పయ్య గారేం చెపుతారోనయ్యా. అయితే గుమాస్తాలు మటుకు నరసింహారావుగారిని సెక్రటరీగా ఉండాలని చెపుతుండారయ్యా. కాని మారాజు యజ్ఞన్నారాయణయ్య గారిని, గుమాస్తాలతో గలిసి కుట్రచేసి ఎళ్ళగొట్టిండు: మేడ మీదినుంచి దిగి రాడుగదయ్యా ఆయనెట్లా ఎన్నుతుంటామయ్యా: అది గాకపోయినా ఎంకటప్పయ్య గారూ అంత గొప్పోరని [illegible] వచ్చినప్పు[illegible] [illegible] నరసిమ్మారావుగారు మేడలోనే గూసోని [illegible] ఆ గుమాస్తాలు చెప్పిన మాటనే వినిపోతాడే[illegible] మా దగ్గరకొచ్చి మమ్మల్నే మడగడే: ఇదేం [illegible] దయ్యా ఏమోనయ్యా ఈ గుమాస్తాలు ఈ [illegible] కాంబిల్ని నమ్మి చెడిపోయ్యాం. మా సంఘం నాశనం అయింది. మూడు ప్రాణాలు లేచినయి కలకటేరు యిచారణతో సంఘానికి ఎగస్పార్టీగా సాక్షమిచ్చిన గుమాస్తాలంతా ఎలెక్షన్లని తిరుగుతున్నారే. మళ్లీ ప్రెసిడెంటు సెక్కరటరీలై యూనియన్ను దొరల కప్పజెపతారు కాబోలు. ఇదంతా ఎందుకు మాలేబరుకు బుద్ధివుంటే అన్నీ సక్రమంగా ఉండేవే:"

ఇదీ కూలీల్లో ధోరణి. నా వెంట వచ్చిన ఒక పెద్దమనిషి కొంచెం పలుకుబడి ఉన్నవాడు ఒకాయన "ఇదంతా ఎందుకండీ, నే చెబుతావినం. రేపు వెంకటప్పయ్య పంతులుగారు కాళిదాసు గారిని ప్రెసిడెంటుగా బెడతారు, నరశింహారావు గారిని ఆ పాతసెక్రటరీనే బెడతారు, అందరిని బ్రాంభలను గుమస్తాలను పెడతారు మీ కిష్టమేనా:" అని అడిగాడు. "బ్రాంబలు గుమాస్తాల నుంచే చెడిపోయినాం. పాత సెకరటరీకి సుతరం ఒప్పుకోము" అన్నారు గూడాల్లో కూలీలంతా. "అయితే వినండి మనం ప్రెసిడెంటుగా కల్లూరు చంద్రమౌళిగారిని, తెనాలి తాలూకా అమృతలూరు, యమ్. యల్. ఏ. జిల్లాబోర్డు మెంబరు ప్రెసిడెంటుగూడ అవుతారు, అయన్ని బెట్టుకుందాం, సెక్రటరీగా ఇదిగో యీయన శివయ్యగారు మంచి దిట్టమైన సోషలిస్టు, గుంటూరు, యీయన్ని బెట్టుకుందాం. మనం రెండు మూడువేల జనాభా క్రిస్టియన్లు ఉన్నాం. మన తరఫున ఒక వైస్‌ప్రెసిడెంటును పెట్టుకుందాం. ఏమంటారు:" "అంతేనయ్యా అంతే. సోషలిస్టుండాలిసిందె. ఆయాల, కాలువలు జరిగితే చచ్చిపోయినోళ్ళను మోసకొచ్చినది సోషలిజము వోళ్లేనయ్యా. విశారణల్లో రెయ్యనక పగలనక గుడిశలంబడి తిరిగి తిరిగి మనకోసం పనిచేశింది వీళ్లే. అన్నానికి డబ్బులు వసూలుచేసి యిచ్చిరోళే. తీసుకోలేదుగా: సోషలిస్టు లేకపోతే యూనియన్ లేదు మనోళ్ళకు పనుల్లేవు." ఇది మా దగ్గిరకొచ్చిన కూలి సోదరులందరు మాట్లాడిన ధోరణి.

ఎవరు ఏ ఉద్దేశ్యంతో గుమాస్తాలని బ్రాహ్మణు పేరెత్తినా, కూలీలు మాత్రం, గుమాస్తాలంటే తమను బాధించే గుమాస్తాలని, బ్రాహ్మణులంటే తమను బాధించే బ్రాహ్మణులని మాత్రమే అర్థం చేసుకున్నారు. వారి శ్రేయస్సును గోరే బ్రాహ్మణులలో వారికి గురుత్వం ఉన్నది. అక్కడ కులాలను పాటించలేదు. అది సహజం కాదు కూడాను. గుమాస్తాలందరికీ, కూలీలకు తగాదాలున్నాయని, కుల వైషమ్యాలు హెచ్చినాయనేది శుద్ధ అబద్ధం.

21 వ తారీఖు సాయంత్రమే 5-30 గంటలకు కంపెనీ గేటు దగ్గర పంతులుగారు మీటింగు పెట్టారు. కూలీలు వచ్చేటప్పుడు" పాతవాళ్ళను పెట్టుకోమంటే ఎవడు పెట్టుకుంటారు. నరశింహారావుగారిని తీసెయ్యాలిసిందే" అని వాళ్ళలోవాళ్ల అనుకుంటూ వచ్చారు, ఒక పంద[illegible] మంది, లోపల పంతులుగారు 5-లేక 10 నిమి[illegible] షాల సేపు మాట్లాడారు.

"నాలో నమ్మకం ఉన్న వాళ్ల చేతులెత్తండి!" అందరూ ఎత్తారు.

"[illegible] చెప్పినట్లు వినేవాళ్ల చేతులెత్తండి!"

ఒకరు లేచి "అయ్యా మా కిష్టం లేని వాళ్ళను పెడతామంటే ఎట్లాగయ్యా:"

మీరు వాళ్ళ వీళ్ళ మాటలు వినకూడదు. ఇవ్వాళ నేను కంపెనీకి ప్రొద్దు అరగంట ముందు వదలటానికి ఒప్పుకున్నారు. ఎవరు చేస్తే వచ్చింది, అరగంట సెలవు. నేను మీకేమన్నా పని చేయాలని ఉంటే నే చెప్పినవారిని పెట్టుకోండి. నే చెప్పినట్లు వినేవాళ్ళు చేతులెత్తండి:"

(ఏ పదిమందో తప్ప అందరూ చేతులెత్తారు) పంతులుగారు ఈ ధోరణిలోనే పాకలు, గుడిసెలు అన్ని తిరిగి బోధించారు. రాత్రి 11, 12 దాకా కారులో తిరిగి రామమూర్తి నాయుడుగారిని వెంటబెట్టుకొని. మరునాడు ప్రొద్దున్న కూలీలల్లో నాయకులైన వారు కొందరు మళ్ళీ పాకలు తిరిగి తమ ప్రచారం చేసుకున్నారు.

సాయంత్రం ఎలెక్షన్లకు పోబోతుంటే నేతి చలపతిగారు అప్పుడే వచ్చి పంతులుగారితో రహస్యంగా మాట్లాడి, అక్కడే నిలుచున్న శివయ్య గొనుబేగు గార్లతో శాంతంగా జరిగిపోయేటట్లు చూడండి అని చెప్పి వెళ్ళారు.

5-30 కల్లా రామనగరు డిబ్బమీద యూనియన్ మెంబర్లు, మెంబర్లు కానివారు కూడారు. వారు వీరు విడివిడిగా కూచున్నారు.

సభకు పాత వైస్ ప్రెసిడెంటుగారు వల్లం రెడ్డి శ్రీరామమూర్తి నాయుడుగారు ఎలెక్షను ఆఫీసరుగా అధ్యక్షత వహించారు. పంతులు గారు ఉపన్యాసం.

"యజ్ఞనారాయణగారు మీకు అధ్యక్షుడుగా ఉండి చాల సేవ చేశారు. ఇప్పుడు ఆయన లేకుంటే యూనియను కొన్ని హక్కులిస్తామని, రిగగ్నైజు చేస్తామని అధికారులు చెప్పటం వల్ల, ఇంకా ఇతర కారణాల వల్ల ఆయనగారు అధ్యక్ష పదవి నుంచి విరమించుకున్నారు (కొందరు, నరశింహారావుగారు గుమాస్తాలు చేరి విశ్వాసం లేదని ప్యాసు చేశారుగా అని గొణుక్కున్నారు.) అయనగారి సేవను కొనియాడుచూ ఒక తీర్మానం ఉంది. తరువాత పాసుచేశాము. (మద్దిగిల్లి [illegible] బాదటం ఎందుకూ)..........................

........నేను పెద్దవాణ్ణనో, మీకోసం పని చేస్తానని నమ్మకం చేతనో నాకు మీ సెక్రటరీ, ప్రెసిడెంటు కార్యనిర్వాహక వర్గం పేర్లను ఏర్పాటుచేసే అధికారం ఇచ్చియున్నారు. మీ పాత కార్యనిర్వాహం వర్గంవారు మీకు బాగా తెలుసు. నేను మీకు బాగా సహాయం చేయాలంటే నేను చెప్పిన వాళ్ళను పెట్టుకోండి. అట్లా చేయుట మంచిది. నేను కొన్ని పేర్లను చదువుతున్నాను.

ఒకరు "మీరు చెప్పిన వాళ్ళందరినీ తప్పకుండా ఒప్పుకోవాలా కొందరు మార్చను [illegible] లేకపోతే" అని అన్నారు.

[illegible] చదువుతున్నాను వినండి.

"అధ్యక్షులు—[illegible] కాళిదాసుగారు [illegible] వల్లన [illegible] పెద్దవారు, [illegible] (ఆయనను కాంగ్రెసులో [illegible] పెట్టాలని పాసు చేశారంట, [illegible]

అని ఒకరిద్దరు అడిగారు) అదేంలేదు. ఊరు కోండి. ఈయనకు అనుకూలురు చేతులెత్తండి" (చాలమంది చేతులెత్తారు.) ఆ॥ అంగీకారమే.

ఉపాధ్యక్షులు—వెలగపూడి క్రిష్ణమూర్తిగారు బాపట్ల, మునివారు, సేవాసమితిలో పని చేస్తు న్నారు. ఇంగ్లాండులో అత్యంత పెద్ద చదువు చదువ్కున్నారు. ఈయన కనుకూలురు చేతు లెత్తండి.

ఒకరు "అయ్యా ఆయన మెవరంటి? ఏరీ"

"లేరు ఇక్కడ ఉండనక్కర్లేదు. కూచో. ఆ॥ అనుకూలురు చేతులెత్తండి॥"

చాలమంది ఎత్తారు. వ్యతిరేకంగా కొద్ది మంది.

"రెండవ ఉపాధ్యక్షులు— ఇదివరకు పాత వారే నల్లంచెర్ల శ్రీరామమూర్తి నాయుడుగారు" (సభలో కలకలం.) కొందరు ఆయన మా కొద్దంటి ఒక కూలీ సోదరుడు లేచి "యీయ నెక్కడ దొరికాడంటి. ఈనేనంటి మమ్మల్ని మహా బాధించాడంటి. మాకు యూనియకాకు యితిరేకంగా సాకం యిచ్చాడంటి. ఈయన మాకొద్దంటి."

"ఉండవయ్యా॥ కూచో. అనుకూలురు చేతు లెత్తండి." గుమాస్తాల నాయకులు "ఊ" చేతు లెత్తండి. అని అరిచారు. గుమాస్తాలు కొందరు. తయపడి వొంగిన కూలీలు కొందరు చేతు లెత్తారు. కలకలం మధ్య "అంగీకారమే" అన్నారు.

తరువాత నయప్రకారం జనరల్ శెక్రటరీ ఎలెక్షన్ రావాలి. కాని దేశభక్తులు జాయింటు శెక్రటరీల ఎలెక్షను పెట్టారు.

సహాయ కార్యదర్శులు— సుందరరామశాస్త్రి గారు మాయవు ఆనందరావుగారు ఏవైపు నుంచి అడ్డురాలేదు. చేతులెత్తారు. అంగీకరింపబడ్డారు. సుందరరామ శాస్త్రిగారు విత్డ్రా చేసుకుంటా మన్నారు. పంతులుగారు కూచోమన్నారు.

ప్రధాన కార్యదర్శి— బూదరాజు నరసింహా రావుగారు. పాతవారే. అనుకూలురు చేతు లెత్తండి. (ఒకరు ఎలెక్షన్ సరిగా నడవం టున్నారు.) ఏలా జరపవలసింది నాకు తెలుసు అల్లరి చేయకుండా కూచో. గుమాస్తా బలగం అంతా ఎత్తండి ఎత్తండి అని కేకలువేశారు. కొందరు చేతులెత్తారు. కొందరు ఆయన మా కొద్దండి.

"వ్యతిరేకులు" (అయ్యా అదేమిటో మాకు తెలియదు మళ్ళీ చెప్పండి)

"ప్రధాన కార్యదర్శి బూదరాజు నరసింహా రావుగారు. వ్యతిరేకులు చేతులెత్తండి" (చాల మంది చేతులెత్తారు.) మీలో ఎక్కువ మంది వీరంటే అంగీకరించుటలేదు. అట్లా అవుతు తుంది. కార్యదర్శి విషయం తరువాత చూదాం. మిగతా కార్యనిర్వాహక వర్గాన్ని ముందు కానీదాం.

తరువాత పంతులుగారికి బదులు ఎవరో గుమాస్తాగారు లేచి వరుసన ఎన్నో పేర్లు లిస్టు చదువుకుని పోతున్నారు. సభలోఉన్న కార్మికు లకు కొంతమందికి అపోకత అర్థం కాలేదు. అందరు లేస్తున్నారు కిలకిలంగా ఉంది.

పంతులుగారు "వీరంతా మీకిష్టమేనా॥ అను కూలురు చేతులెత్తండి."

వెనుకనుంచి గుమాస్తాలు కొందరు కూలీలు గూడ "ఆ యిష్టమే. ఎత్తండి ఎత్తండి." నరి పాస్తైపోయింది దేశభక్తుడు శెక్రటరీ ఎలెక్షను ఎత్తుతున్నారు. "మీలో చాలమందికి శెక్రటరీగా నరసింహారావుగారు ఉండటం ఇష్టం లేనట్లగు పడుతుంది. ఆయినగారు ఉండటంగూడ నా కిష్టంకు యిష్టం లేదు" బూదరాజు నరసింహా రావుగారు కూడ ఐదు నిమిషాల ఉపన్యాసంతో ఉపసంహరించు కొన్నారు.

"శెక్రటరీగా మునిపల్లె వెంకటేశ్వర్లుగార్ని పెట్టుతున్నాను. (వెంకటేశ్వర్లుగారు కంపెనీ గుమాస్తా లేచి నిలుచున్నారు.) అనుకూలురు చేతులెత్తండి॥" పదిమంది గూడా చేతులెత్త లేదు. పంతులుగారికేమీ తోచలేదు.

ఒకరు లేచి "పంతులుగారు ఒక మనవి.

"ఏమిటండి"

"నేను పి. వి. శివయ్యగారు జనరల్ సెక్రట రీగా ఉండాలని కోరుతున్నానండి. మా కంద రికీ అదే యిష్టం."

మాకు శివయ్యగారే కావాలి."శివయ్యగారూ, అయ్యా॥ శివయ్యగారూ" అని కేకలు వేస్తూ శివయ్యగార్ని లాక్కొనిపోయి పంతులుగారి కుర్చీ ప్రక్కను నిలుచోబెట్టారు. ఒకరు శివయ్యగారికి చేతు లెత్తమన్నారు. దాదాపు అందరూ ఎత్తారు. జయ జయ ధ్వానాలు చప్పట్లు నిండిపోయినవి. పంతులుగారు కొంచెం సేపు నిర్విణ్ణులైనారు. వెనుక నుంచి గుమా స్తాలు కొందరు "అన్యాయం. రెండు చేతు లెత్తారు. ఓటర్లు కానివాళ్ళు కూడా చేతులెత్తారు. ఒప్పుకోం బాలెటు నిష్టం ఎలెక్షను పెట్టాల సిందే దీనికి" అని గొణుగుతున్నారు.

ఇంతలో పంతులుగారు, పొద్దుపోయింది మీటింగు వాయిదా వేశామన్నారు. లేచి వెళ్ళ లేదు.

కూలీలంటారు, "కాంగ్రెసులో పెద్దంటారే. దేశభక్తులంటారే. సత్యం అంటారే. ఇష్టం లేక పోతే ఇంకోర్ని పెట్టుకోవచ్చునన్నారే. ఇప్పు డిదేమిటండి. ప్రజాభిప్రాయం ప్రకారం పోతా నన్నారే. పదిమంది కావాలన్న శివయ్యగారు తనకెందు కంగీకారం లేకపోవాలి. పదివేళ్లు తను చెప్పినవి ఒప్పుకొంటిమే. ప్రజలందరు చెప్పింది ఒక్క పేరు తను ఒప్పుకోకూడదు. "సోషలిజం వాళ్లు కూలీలు బీదోళ్లేమిటి అన తల భాగ్యవంతులేమిటి అందరు సమానంగా ఉండాలంటారు. కాంగ్రేసోళ్లు బీదోళ్ళు బీదోళ్లే భాగ్యభాగ్యవంతుల భాగ్యం అట్లాగే ఉండాలం టారు. ఇట్లాంటి పనులు చేస్తుందే కాంగ్రెసేం కాంగ్రెసురా॥"

ఇవీ పోరణి. పదేళ్ళ పిల్లలు కూడా అంటం మొదలు పెట్టారు.

"అమ్మయ్యా॥ యీ కొండెంకటప్పయ్యకి బాగా మేడమీద కూకోని గుమాస్తాలతో లాలూచీ చేసినందుకు బాగా పరాభవం అయింది లె"మ్మని చాలామంది కూలీలు గంతులు వేశారు. చంకలు కొట్టారు.

మరునాడు కూలీలు వెంకటప్పయ్య పంతు లుగారి దగ్గరకుపోతే "నా నాలుక గోసినా అబద్ధమాడను. నరసింహారావుగారికే ఎక్కువ ఓట్లు వచ్చినవి. శివయ్యకన్ని రాలేదు" అన్నా రట. ఇందుకు [illegible] ఏవర కొక సంగతి [illegible] పంతులుగారు. "మూల యకాలో [illegible] ఉండటం [illegible]" అని.

ఈ వ్యాసంలో వ్యక్తికేమి ప్రాధాన్య మీయ వద్దని వేడికోలు. చీరాల ఐ. యల్. టి. డి. కంపెనీ పనివారల సంఘ ఎలెక్షన్లమంచి రాజ కీయాల్లో అసక్తి ఉన్నవాళ్లు నేర్చుకోదగినవి ఉన్నవి. నాయకులు తమ నాయకత్వం క్రింద నడిచేవాళ్ళ దగ్గరనుంచి నేర్చుకోవాలి. లేకపోతే ఫలితం నిరంకుశత్వం. మార్క్స్ అన్నాడు 'The Educators must be educated.' ఈనేర్పే వాళ్ళందరికి పెద్ద గురువు ప్రజాసామాన్యమే॥

★ వార్తలు ★

నడగాం ఫిర్కా రైతు సమావేశం.

31—10—38 తేదీ సాయంకాలము, నడగాం గ్రామంలో, నడిగాం ఫిర్కా రైతు సమావేశం. శ్రీ ముతలాపు సన్యాసి నాయుడుగారి అధ్యక్ష తను జరిగెను. ఈ సభకు ప్రారంభోపన్యాసం, కాంగ్రెసు సంఘ కార్యదర్శి శ్రీ గిరిమెళ్ళ వెంకటరమణమూర్తిగారు సలిపిరి. సుమారు 1000 మంది రైతులు హాజరయిరి.

తరువాత యీ దిగువ తీర్మానములు ఆమో దింప బడెను.

1. వంశధార నదివలన కలుగు నష్టమును తగ్గించుటకు, రైల్వే దారికి ప్రమాదము లేకుం డుటకు, వంశధార నది - ఉర్లాం స్టేషనుల మధ్య ఒక చిన్న వంతెన సీమ తెరుచుటకు కట్టించ వలసినదిగా మద్రాసు ప్రభుత్వము, బి. యన్. రైల్వే వారికి సిఫార్సు చేయుటకు కోరుచూ ఈ సభవారు తీర్మానించు చున్నారు.

2. వంశధార వరదల వలన కలిగిన పంట నష్టమునకు, గవర్నమెంటు, జమీందారీ భూము లలో 1348 ఫసలీకి, రివెన్యూ ఉద్యోగులు పరీక్షచేసి, రిమిషన్లు యివ్వించ వలసినదిగా, మద్రాసు ప్రభుత్వమును గోరుచున్నారు.

3. అన్ని ఋనాములు రానున్న జమీందారీ బిల్లులో, ప్రజాభిప్రాయమును అనుసరించి, చేర్చి ఈ రానున్న శాసన సభలో బిల్లుపెట్టుటకు ఈ సభవారు తీర్మానించు చున్నారు.

4. వెంటనే ప్రభుత్వమువారు రైత్వారీ విచారణ సంఘమును నిర్ణయింప గోరుచు న్నారు.

5. వంశధార నాగావళి నదులకు, సం యుక్త పరచుటకు వెంటనే ప్రజల కష్ట నివా రణకై ఆమోదించ యీ సభవారు గోరుచు న్నారు.

6. రానున్న సంవత్సరమునకు అధికముగ సభ్యుల చేర్చుటకు వెంటనే కిసాను సంఘముల స్థాపించుటకు తీర్మానించడ మయి నది.

7. వెంటనే ప్రభుత్వమువారు P.W.D. శాఖలో చుండగముల చక్కగ సవరణ చేసి, క్రమ పరిపాలన స్థాపనము చేయవలసినదిగను. మానివానలు రైతుల ఉద్యమములో, వారికి సానుభూతి తెల్పుచూ, తీర్మానించుచున్నారు.

8. ఈ జిల్లాలో సహకార సంఘముల పని పాట్లు ఏమి బాగులేనందున, రైతు దుఃఖ స్థితి విచారణ చేయుటకు వెంటనే వ్యవసాయ ముదు పులను, ఏర్పరచి సంఘములు, ఋణదాతల రైవెన్యు బిల్లుపెట్టి ప్రభుత్వమును గోరుచూ తీర్మానించు చున్నారు.

★ ★ ★

పొలసానిపల్లి మొఖాసాదార్ల మంచతనము.

కృష్ణాజిల్లా నూజవీడు తాలూకా పొలసాని పల్లి గ్రామంలో రైతులు కాంగ్రెసులో చేరినా రనే దురుద్దేశ్యముతో ఆ గ్రామమునకు చెందిన మొఖాసాదార్లు రైతులకు గృహ కృత్యములు గూడ వ్యవసాయపు పనులు జరుగకుండా చాకలి, మంగలి వ్యవసాయపు కూలీలు మొద లగు వారిని పనులలోకి వెళ్ళనీయకుండా రైతు లను అనేక విధములుగా బాధ పెట్టుచున్నారు.

ఇట్లు

అక్కినేని అచ్యుతరామయ్య,

నూజవీడు తాలూకా కాంగ్రెసు సంఘసభ్యుడు.

తెనాలి తాలూకా రైతు సంఘము.

తెనాలి తాలూకా రైతు సంఘ కార్యనిర్వా హక వర్గ సమావేశము 17.11.38 వ తేదీని తెనాలి సోషలిస్టు పార్టీ ఆఫీసులో నాగళ్ళ క్రిష్ణయ్యగారి అధ్యక్షతను సమావేశమై ఈ క్రింది తీర్మానములు గావించెను.

1. కెమాల్‌పాషా మరణమునకు విచారము 2. కానిపర్తిలో రైతుల పోరాటాన్ని బల పరుస్తూ, జమీందారు దౌర్జన్యం అంతని 3. జాయింటు పట్టాలను మినహాయించ వలెనిందని, దాన్యపు బస్తా తూనిక అన్నిచోట్ల ఒకే విధ ముగా వుండేటట్లు చేయాలని ప్రభుత్వమును కోరుట 4. పూర్వపు కార్యదర్శి రాజీనామాను అంగీకరిస్తూ ఆ స్థానానికి కొత్త హనుమంత రావుగారిని, వాకచెర్ల నారాయణ ప్రసాద్‌గారిని సహాయ కార్యదర్శిగా, ముత్తేవి మాధవాచార్య గారిని తాలూకా రైతు సంఘ అధ్యక్షులుగా ఎన్నుకోవడమైనది 5. రైతు సభ్యులుగా చేరు గడువు డిశంబరు 20 వరకు పొడిగించాలని తీర్మానములు చేయుటమైనది.

తెనాలి } కొత్త హనుమంతరావు,
18.11.38 } తాలూకా రైతుసంఘ కార్యదర్శి.

★ ★ ★

భీమవరం రెండెడ్ల బండ్లవారి సంఘం.

ది 25.11.38 తేదీని భీమవరం గునుపూడి రెండెడ్ల బళ్ళ సంఘంవారు వేలూరి సత్యనారా యణగారి అధిపత్యమున సమావేశమై చేసు కొన్న తీర్మానములు.

1. యీ సంఘమునకు సుంకర వెంకట రత్నంగారిని ప్రెసిడెంటుగాను సుంకర వెంక ట్రామయ్యగారిని ఎన్నుకోవడమైనది. యీ సంఘమునకు వసూలు చేయబడే చందాలు వగ యిరాలు ప్రెసిడెంటుగారి వద్ద నిల్వ చేయుటకు తీర్మానించడ మయినది.

2. సంఘ నిధి.

వారమునకు, బండికి 0—0—3 చొ॥న సంఘ మునకు ఇవ్వవలెను. సదరు చందాలు ఏ జట్టుకు ఆ జట్టు మేస్త్రి వసూలుచేసి ప్రెసిడెంటుగారికి యివ్వవలెను.

3. రేట్లు గ్రామంలో ఎక్కడయినను సరే. బియ్యం బస్తాకు 0-1-0.

ధాన్యం బస్తా 1కి 0—0—9.

మాగరి లేక లవుకు బస్తా 1కి 0—0—6.

పొయగూరు పనికి ఏ జట్టుకు ఆ జట్టు నిర్ణ యించుకొని వెళ్ళుచుండ వలెను.

యీ రేట్లకు తగ్గించి ఎవరున్నూ పనిచేయ కూడదు. ఇందుకు వ్యతిరేకంగా తోలే యెడల ఆలా వ్యతిరేకించిన వారికి రు 5—0—0 లు అపరాధము విధించి సంఘమును జమకట్ట వలెను.

4. యీ సంఘం నెల 1కి ఒకసారి అధ మం సమావేశము అగుచుండ వలెను.

వేలూరి సత్యనారాయణ.

ప్రెసిడెంటు

2—11—38.


ఏజన్సీలో రివెన్యూ మంత్రి పర్యటనం



వ్యవసాయ కూలీ మహా సభలు.

19—11—38 వ తేదీ సాయంకాలం గుడివాడ తాలూకా వ్యవసాయకూలీ మహాసభ గుడివాడలో బల్లి పర్రు లాకు వద్ద జరుపబడినది. కామ్రేడ్ వేములపల్లి అంజనేయులుగారు అధ్యక్షత వహించిరి. మహాసభలో యీ దిగువ తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదించ బడినవి.

1. బొంబాయి ప్రభుత్వపు వారి కార్మిక బిల్లు యెడల తమ అసమ్మతిని తెలుపుటకు కార్మికులు నవం బరు 7 వ తేదీని రాష్ట్రమంతటా జయప్రదంగా జరి పిన సమ్మె సందర్భంలో కార్మికులపై ప్రభుత్వం తుపా కులు కాల్పించినందుకు ప్రభుత్వ చర్యను ఈ సభవారు నిరసించుచూ, చనిపోయిన—దెబ్బలుతిన్న కార్మికులకు, వారి కుటుంబములకు తమ హృదయపూర్వక సాను భూతిని తెల్పుచున్నారు.



గుడివాడ తాలూకా వ్యవసాయ కూలీల సభ.

2. గ్రామము లందలి బంజరులను, భూస్వాముల స్వాధీనంలో వలసాయం లేకుండా ఉన్న భూములను, వ్యవసాయ కూలీల వశం చేసి, సమిష్టి వ్యవసాయ పద్ధతులమీద సాగుచేయించవలసినదిగా గవర్నమెంటు వారిని యీ సభవారు కోరుచున్నారు.

3. ఏవిధమైన ప్రతిఫలము లేకుండా వ్యవసాయ కూలీలకు గృహ, నీటి, ఆరోగ్య వసతుల నేర్పర చుచు, పల్లెలలోని పిల్లలకు ప్రాథమిక విద్య గరపవల సినదిగా ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

4. కాలువలు, రోడ్లు, వంతెనలు మొదలగువాటి కంట్రాక్టులను గవర్నమెంటు, స్థానిక సంస్థలు, వ్యవ సాయ కూలీ సంఘాలకే యివ్వవలసినదిగా యీ సభ వారు కోరుచున్నారు.

5. చట్ట రూపేణా వ్యవసాయ కూలీలకు కనీస వేతనమును నిర్ణయించవలసినదిగా ప్రభుత్వము వారిని కోరడమైనది.

6. వ్యవసాయకూలీల ఋణములను చట్టరూపేణా రద్దు చేసి, అవసరమైన ఋణాలను ప్రభుత్వమే బ్యాంకుల ద్వారా, వ్యక్తిగత బాధ్యత మీద, వడ్డీ లేకుండా దీర్ఘ వాయిదాల మీద తీర్చుకొనే నదుపాయ ముతో వెంటనే యిప్పించవలసినదిగా ప్రభుత్వమును యీ సభవారు కోరుచున్నారు.

7. పిల్లలు తక్కువ అయారనే కారణంతో ప్రాథ మిక పాఠశాలల ఎత్తివేయకుండా, పిల్లలు ఎక్కువగా హాజరు అయ్యే సౌకర్యము లేర్పరచి, విద్యను ప్రోత్స హించ వలసిందని కోరుచున్నారు.

8. సామ్రాజ్య యుద్ధాలలో వ్యవసాయ కూలీలు పాల్గొనరాదని హెచ్చరించుచూ, జాతీయ స్వాతంత్ర్య మునకై పోరు సల్పవలసిందని యీ సభవారు కోరు చున్నారు.

★ ★ ★

రామచంద్రపురం తాలూకా వ్యవసాయకూలీ మహా సభ టేకి గ్రామంలో, డా॥ కాపూరి మీరాసాహేబుగారి అధ్యక్షత క్రింద జరిగెను. కాంగ్రెసు ప్రభుత్వమువారు కూలి సమస్యపట్ల ఉపేక్ష వహించి, ఇంత వరకూ కూలీల రక్షణ కెట్టి శాసనం చేయకపోవుట శోచనీయ మనియు, త్వరలో కనీసపు కూలి నిర్ణయిస్తూ శాసనం చేయవలెననియూ సభలో తీర్మానించబడెను.

పర్యటనం.

రివెన్యూ మంత్రియైన శ్రీ ప్రకాశం పంతులుగారు ఈ నెల 16 వ తేదీ మొదలు 20 వరకు తూర్పు గోదావరి జిల్లా ఏజన్సీ ప్రాంతాలలో పర్యటనం చేశారు. ఆంధ్ర రాష్ట్ర ఏజన్సీ ప్రజల సంఘ కార్యదర్శి కామ్రేడ్ కొరసాటి పట్టాభి రామయ్య, తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ మల్లిపూడి పళ్లంరాజు గార్లు, శ్రీ కళా వెంకట్రావుగారు, మంత్రిగారితో సంచారం చేశారు. భద్రాచలం, చర్ల, దొమ్ముగూడెం, కూనవరం మొదలయిన గ్రామాలలో కోయ ప్రజలు వందలాదిగావచ్చి వినతి పత్రాలు సమర్పించుకొన్నారు. సభలలోను, రోడ్డు వెంబడిని, ఇతర గ్రామాలనుండి, మొత్తం సుమారు 60 వినతి పత్రాలు మంత్రిగారికి సమర్పించబడినవి.

కూనవరంలో, ఆంధ్రరాష్ట్ర ఏజన్సీ ప్రజల సంఘం తరపున రివెన్యూ మంత్రిగారికి సమర్పించబడిన మెమొ రాండంలో యీ క్రింది కోరికలు గలవు: "మినహా యింపు ప్రదేశములు — అసంపూర్తి మినహాయింపు ప్రదేశములు" అనే విభజనను తొలగించి ఈ ప్రదేశా [illegible] లను వెంటనే ఇతర ప్రాంతాలవలెనే ప్రజా స్వామిక పరిపాలనకు లోబడి యుండేటట్లు చేయుట; రాజోపు ఎస్టేట్సు ల్యాండ్ ఆక్టు సవరణ చట్టాన్ని ఏజన్సీ ప్రాంతాలకుకూడా వర్తింపచేయుట; సివిల్, క్రిమినల్ తగాయిదాల విచారణకై అక్కడ స్థానిక ప్రజలచే ఎన్నుకోబడిన సంచార న్యాయ స్థానములు ఏర్పాటు చేయుట; ఏజన్సీలో సాగుకు లాయికీ అయివుండి, సాగు చేయబడకుండా ఉన్న భూముల్ని భూమిలేని ఏజన్సీ వ్యవసాయదారులకిచ్చి, పెట్టుబడి ఖర్చులకు ప్రభు త్వమే సహాయంచేయుట; ఈ సంవత్సరంలో మొదట వర్షాలులేకను, తరువాత అధిక వర్షాలవల్లను, శలభల చేతను, నష్టమైన పంటలకు పూర్తి రెమిషన్; పంట తయారయిన తరువాతనే పన్ను వసూళ్లు, మామూళ్లు, ఇతర అక్రమ వసూళ్ల నిషేధం చేయుట; ఉచిత మంచినీటి సౌకర్యాలు; వ్యవసాయదారుని స్వంత అవస రానికి అడవినుండి కంప, కర్ర మొదలయినవి ఉచిత ముగా తెచ్చుకొనే హక్కు; పుల్లరి రేట్లు రద్దుచేయుట; అడవి జంతువుల నుండి రక్షించుకోవడానికి ఆయుధ ములు ధరించే హక్కు; దీర్ఘ వాయిదాలపై సంవత్స రానికి, నూటికి, 3 రూపాయలకు మించని వడ్డీపై ఋణాలిచ్చుటకు భూమి తనఖా బ్యాంకుల స్థాపన; ఏజ న్సీలో మద్య నిషేధ చట్టాన్ని అమలుపరచుట; ఉచిత వైద్య సహాయం; పశు వైద్య శాలల స్థాపన."

నందివాడ గ్రామోద్యోగస్థుల అక్రమాలు

శ్రీ యార్లగడ్డ వెంకట నారాయణ చౌదరి గారు యీ విధంగా వ్రాస్తున్నారు; "మా గ్రామం గుడివాడ తాలూకాలో ఒక గవర్నమెంటు గ్రామం. మా గ్రామ మునసబు వేములపల్లి వీరరాఘవయ్య గారు, హెడ్ కరణం నందివాడ హనుమంతరావు గారు, అసిస్టెంటు కరణం బేతాళం కృపానందం గారు. గ్రామస్థుల మీద జరుపుతూన్న అక్రమములను గురించి మా గ్రామస్థులు ప్రభుత్వాధికార్లకున్నూ, తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెస్ కమిటీవారికినీ, చేసిన రిపోర్టులను గురించి విచారించు టకు 22—11—38 వ తేదీ సాయంత్రం తూ॥ కృ॥ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి వీరపనేని గోపాలకృష్ణయ్య గారు, గుడివాడ తాలూకా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి బల్సు విశ్వేశ్వరరావు గారు వచ్చేసి విచారించారు. కొండపల్లి వీరబ్రహ్మరెడ్డి గారు, ఇంకా ముగ్గురు రైతులు, యానాదులు, ఉప్పర్లు తాము గ్రామో ద్యోగస్థుల వలన పొందుచున్న బాధలనుగురించి చెప్పు కొని స్టేట్‌మెంట్లు దాఖలు చేసుకొన్నారు."

కరణంగారి లంచగొండితనం.

తుమ్మపూడి గ్రామ రైతు సంఘ కార్యదర్శియగు శ్రీ వాసిరెడ్డి నారాయణ ప్రసాద్‌గారు యీ విధంగా వ్రాస్తున్నారు:—"తుమ్మపూడి గ్రామంలో, [illegible] వెంకట సుబ్బయ్యగారు అనే ఒక రైతు ముగ్గితాల సహకార భూమి తనఖా బ్యాంకులో అప్పుకు దరఖాస్తు పెట్టుకొనవలెని, దరఖాస్తు ద్వారంలో [illegible]

నెంబర్లు, గ్రామ కరణంగారి సర్టిపై 'కాలం'లు వగ యిరా మినహాయించి మిగతా 'కాలం'లన్నీ పూర్తిచేసి రెండు 'కాలం'లు పూర్తిచేయవలసినదిగా గ్రామ కర ణము గారయిన సురిగె వెంకట అనంత పూర్ణచంద్ర రావుగారిని కోరగా, నీవు నా పెండ్లికి ఏమీ సహాయం చేయక పోగా తిరస్కరించినావు కాబట్టి ఆ తాలూకు ఐదు రూపాయలూ ఇప్పుడిచ్చినగాని సంతకం చేయ ననియు, నీవు చెప్పుకోవలసిన చోట చెప్పుకోమనియు, తిరస్కరించినాడని సదరు వెంకట సుబ్బయ్య మా గ్రామ రైతు సంఘమునకు అర్జీ పెట్టుకొన్నారు.

అధికారులు విచారణ జరిపించి, కరణముగారిపై తగు చర్య తీసుకోవలసినదని కోరుచున్నాను."

కృష్ణాజిల్లా రైతాంగ విద్యాలయం.

ఈ నెల 19, 20 తేదీలలో శ్రీ అరికెపూడి రామ నాథంచౌదరి, బి. ఏ., బి. యల్. వకీలుగారు రైతాంగ విద్యార్థులకు 1802 వ సంవత్సరంలో ప్రవేశపెట్టబడిన పెర్మనెంటు సెటిల్మెంటు విధానం, రైతులకు—జమీం దార్లకు—ఈనాందార్లకు గల భూమి హక్కులను గూర్చియు, వేర్వేరు శిస్తు విధానముల గురించియు, సాకల్యంగా ఉపన్యసించారు. 21-11-38 వ తేదీని శ్రీ సుంకర సూర్యనారాయణ, బి. యే. గారు ప్రభుత్వ మందలి డిపార్టుమెంట్లు, పరిపాలనా విధానం, బోర్డు స్టాండింగ్ ఆర్డరు నె 26 రు. మొదలయిన విషయా లను గురించి వివరంగా బోధించారు. 22-11-38 వ తేదీని శ్రీ చంద్ర రాజేశ్వరరావుగారు అంతర్జాతీయ రాజకీయాలను గురించి బోధించారు.

పట్టాలు వేయ చేయవలసిం దిన్నందుకు జప్తులు

శ్రీ మురుకుట్ల వెంకటప్పయ్య గారు ఈ విధంగా వ్రాస్తున్నారు:—"చిట్టేల గ్రామంలో, కొల్లి బుచ్చయ్య —పెమ్మరాజు వేణుగోపాలకృష్ణమూర్తిగార్లు మున్నగు వారు ఇవ్వవలసిన 1348 వ ఫసలీ అక్టోబరు కిస్తీ బాకీ లను యివ్వమని జమీందారుగారి ఉద్యోగులు అడుగగా పట్టా ముచ్చిలికాలు విలియావచ్చుమనియు, ఏ భూమికి ఆ భూమి నెంబరు వేసి శిస్తుకు రసీదు యివ్వమని అడుగగా పట్టా మొత్తముకు రసీదు యిచ్చెద మనిరి. ఆక్టు ప్రకారం, ఏ భూమికి ఆ భూమి నెంబరు వేసి రసీదు పొందవలెనని యున్నది గాన, అట్లు ఇవ్వనిచో మేము శిస్తు యివ్వం అనిరి. తర్వాత జమీందారుగారి ఉద్యోగులు శిస్తు బాకీకి జప్తులు ప్రారంభించి, జప్తు చేయుటలో పైవారు చెల్లించవలసిన కిస్తీ మొత్తంకు జప్తులు చేయక, వారి వారి పట్టాలలో గల కొన్ని కొన్ని భూములకు యివ్వవలసిన శిస్తు డబ్బుకు మాత్రమే జప్తులు చేసిరి."

మునగాల జమీలో జబర్దస్తీ వసూళ్లు, జప్తులు, దౌర్జన్యాలు

17—11—38 తేదీని, చిల్లంచర్ల అప్పయ్య (మున గాల రైతు) ఇంట్లో మగవా రెవరూ లేని సమయాన్ని జమీందారీ నౌకర్లు యిల్లు జొరబడి, ఇంటి తలుపు ఊడపీకి, పెట్టెలు—పెనం బస్తాలు వగైరా ఆస్తిని బయటపెట్టారు. ఇంతలో అప్పయ్యగారురాగా, అతన్ని నిలువబెట్టి, మొలకు ఉన్న వెండి బిళ్ళల మొలతాడు ఊడతీసి, అతని కొడుకు చెవులలో ఉన్న బంగారపు దుద్దులు బలవంతంగా లాక్కున్నారు. అప్పుడు అనగా జప్తు సమయాలంలో, అప్పయ్యకు డిమాండు నోటీసు యిచ్చారు. అందులో 1347 వ ఫసలీ ఏప్రిల్ రు. 19—14—6 లు అనే పద్దు తాను యివ్వవలసింది కాదు. తా నీయవలసిన 1348 వ ఫసలీ తాలూకు రు. 10—11—11 లు చెల్లిస్తానని చెప్పితే, ఉద్యోగ స్థులు అంగీకరించ లేదు. డిమాండులోని యావత్తు మొత్తం, అనగా రు. 30—10—5 లూ పూర్తిగా చెల్లించాలి, లేకపోతే ఆస్తి తీసుకు పోతాం అన్నారు. విధిలేక సదరు రైతు రు. 30—10—5 లూ చెల్లిం చారు. కాని, రసీదులో డిమాండులో ఉదహరించిన ప్రకారం 1347 వ ఫసలీ ఏప్రిల్ బాపతు అని ప్రత్యే కంగా వ్రాయలేదు. ఈపట్టా నేటివరకూ అప్పయ్యగారికి ఈయనే లేదు. జప్తు నకలును కూడా అతని వద్ద బలవంతంగా లాక్కొని వెళ్ళిపోయారు.

19, 63, 140 నెంబర్లు పట్టాల బాపతు మూడు డిమాండు నోటీసులు జాయింటుదార్లలో ఒకరయిన ఉప్పల రామయ్య గారికి 16-11-38 వ తేదీని సర్వ్ చేశారు. శిస్తుకు సంబంధించిన దాఖలా పట్టాలు ఇస్తే, శిస్తు చెల్లిస్తానని వ్రాసి, నోటీసుమీద సంతకంచేసి తీసుకున్నారు. ఇందుపై, ఎస్టేటుదారు 1934 వ సంవ త్సరంలో రిజిష్టరైన పట్టా యివ్వబోగా, ఎస్టేటు ల్యాండ్ ఆక్టు 77 వ సెక్షన్, ఎ. ప్రకారం తనకు పట్టాలు యివ్వనందున సదరు పాత పట్టాలు తీసు కొనుటకు అతడు నిరాకరించారు. మర్నాడు, అనగా 17-11-38 వ తేదీని ఎస్టేటు ఉద్యోగస్థులు సదరు ఉప్పల రామయ్య గారి ఇంటి మీదికి వెళ్ళి అక్రమంగా జప్తుచేయ సాహసించారు. 63 వ నెంబరు పట్టా తాలూకు డిమాండు నోటీసులోని ఫ. 1347 డిసెంబరు, ఏప్రిల్ బాపతు రు. 29-12-4 లు తాను యివ్వవలసినవి కావనిన్నీ, మిగిలిన రు. 3-5-3 లూ, మిగతా రెండు డిమాండ్ల బాపతు రు 18-14-8 లూ చెల్లించుమన్నా నని సదరు ఉప్పల రామయ్యగారు చెప్పగా, ఉద్యోగులు అంగీకరించలేదు. యావత్తు శిస్తుకూ జప్తు చేస్తాం అని బలవంతంగా రు. 120 ల కిమ్మతు గల బంగా రపు కంటెను లాక్కొని వెళ్లారు.

19-11-38 వ తేదీని ఎస్టేటు నౌకర్లు అలుగోజు వీరనారాయణగారు అనే రైతుయింటిమీదకి వెళ్ళి, అతడు యింట్లోలేని సమయాన 2 బిందెలూ, 3 తప్పాలలు, 1 మంచం, 10 శనగకాయ బస్తాలు బయటపెట్టి, ఇంటితలుపులుఊడదీశారు. ఇంతలో వీర నారాయణగారి తల్లి యీవలికివచ్చి, యిదేమి అన్యాయమని అడగ్గా, ఆమెను భయ పెట్టారు. విధిలేక ఆమె రు. 31-7-4 లు చెల్లించి జప్తు ఆస్తిని వశపరచుకొన్నది. డిమాండు నోటీసుకూడా ఆమెకివ్వలేదు.

సరిహద్దులో రైతుల విడుదల

సరిహద్దు రాష్ట్రంలో, తోరూ నవాబు యొక్క అక్రమాలను యెదుర్కొంటూ ఫలాధర్ రైతులు అనేక వందల మంది శాసనోల్లంఘనం చేసి జైలు, శిక్షలకు గురి అయారు. కాంగ్రెస్ మంత్రుల హయాం లోనే ఈ అన్యాయం జరగడం బాగులేదని పెద్ద ఆందో ళన బయల్దేరింది. మసానీ మొదలైన సోషలిస్టునాయ కులు సరిహద్దు ప్రధానితో సంప్రతించి, సత్యాగ్రహుల్ని విడుదల చేయవలసిందని ఒత్తిడి చేశారు. వీటికి ఫలిత ముగా, సుమారు 200 మంది ఫలాధర్ రైతులు విడు దల చేయబడ్డారు. ఇదే విధంగా, షాలం వంతెనకై రైతుల మీద విధించిన అదనపు పన్నును చెల్లించ నిరాకరించి, ప్రభుత్వ ఉత్తరువుల్ని ధిక్కరించినం దుకు అరెస్టు చేయబడ్డ రైతులలో సుమారు 100 మం దిని విడుదల చేసి, ఆ పన్నును రద్దు చేశారు.

బీహారులో సత్యాగ్రహం

గయా జిల్లా, సాంబే అను గ్రామంలో రైతులు తమ జమీందారు చేస్తూన్న అక్రమాల్ని ఎదుర్కొంటూ ప్రారంభించిన సత్యాగ్రహం సాగుతోనే ఉంది. ఉద్య మానికి నాయకత్వం వహించిన జమునందన్ శర్మగారి మీద మరియు ముగ్గురు రైతు నాయకుల మీద సబ్ మేజిస్ట్రేటు 144 వ సెక్షన్ జారీ చేసి, ఆ ప్రాంతం 24 గంటలలో విడిచిపెట్టి వెళ్ళి పోవాలని ఉత్తరువు చేశారు. కాని, వారా ఉత్తరువును లక్ష్యపెట్ట లేదు. ఆ గ్రామం విడిచిపెట్టి వెళ్ళలేదు. కాని, ఎవ్వ రేమీ జరుగలేదు. పైగా, నాలుగు రోజు లయిన తరువాత 144 వ సెక్షన్ ఉత్తరువు ఉపసంహరించుకోబడింది. ప్రజల పట్టుదల, ఆందోళనయే దీనికి కారణం.



సరిహద్దు సత్యాగ్రహుల ఊరేగింపు.

ఇదే విధంగా, మాంఘీర్ జిల్లా బడాహియాతాల్ గ్రామంలో ప్రారంభమైన రైతు సత్యాగ్రహం సాగు తోనే ఉంది. విత్తులు నాటుట పూర్తి అయింది. రయి తులు పొలాల్లో మామూలుగానే పనులు చేసుకొంటు న్నారు. జమీందారు మనుష్యులు ఇది సహించలేక, నిత్యమూ రైతుల్ని క్రూరంగా హింసిస్తున్నారు. ఈ నెల 19, 20 తేదీలలో జిల్లా రైతు మహా సభ మాంఘీర్‌లో జరిగింది. దానికి హాజరు కావడానికి 100 మంది వాలంటీర్లు, రైతులు బడాహియా గ్రామం గుండా నడిచివస్తోంటే, జమీందారీ మనుష్యులు వారిని నిర్దాక్షిణ్యంగా కర్రలతో మూడు సార్లు బాదమోదారు. ఆరుగురు రైతులు స్పృహతప్పి పడిపోయారు. అనేక మందికి గాయాలు తగిలాయి.

అస్సాంలోకూడా యిదే గాథ.

సిల్హెట్ జిల్లా షిర్కురా గ్రామములో రైతులు జైలునుంచి విడుదలయి వస్తూన్న తమ నాయకుల్ని ఆహ్వానించడానికి నవంబరు 19వ తేదీని ఎర్రజెండాలు, కాంగ్రెసు జెండాలు తీసుకొని, అబలకాంత గుప్తా మొదలయిన సోషలిస్టు నాయకులయొక్క-కాంగ్రెస్ నాయకులయొక్క నాయకత్వాన్ని బ్రహ్మాండమయిన ఊరేగింపుగా వెళ్తూంటే, ఆ తోవలో జమీందారుగారి మనుష్యులు ఊరేగింపుమీద పడి, రైతుల్ని గట్టిగా కొట్టారు, వాయిద్యాలు ధ్వంసం చేశారు. కొంత ధనాన్ని అపహరించారు. సుమారు 12 గురికి బల మైన గాయాలు తగిలాయి.

కాంగ్రెస్ అసెంబ్లీ సభ్యునికి శిక్ష

కాకినాడ

ఎనుముల వినుమల కార్మికుల కష్టసుఖాలు

కాకినాడ పట్టణ రేవులో ఎనుముల వినుమల ఎగుమతి పనులలో సుమారు 8 వేలమంది కార్మికులు పనిచేస్తున్నారు. వారికిస్తూన్న కూలిరేట్లు మగవారికి 12 గంటలు పని చేసినందుకు కూలీకి 0-8-0 అంతేకాక 0-10-0, రాత్రి పని చేసినందుకు కూలీకి 0-12-0 అంతేకాక 1-8-0 ఇస్తారు. క్రేనులలో పనిచేసి కొంత డబ్బు అనేక రేటు లలో మినహాయింపు చేయబడుతోంది. పని సమయంలో యిటీవలనే ఒక కార్మికునకు మడమ విరిగిపోయింది. ఒకనికి వేలు తెగి పోయింది. వీటికి నష్ట పరిహారం ఏమీ ఇవ్వ బడలేదు.

అక్టోబరు 26 వ తేదీని యీ కార్మికుల సంఘం ఒకటి ఏర్పాటు చేయబడింది. సుమారు 1,000 సభ్యులుగా చేరారు. వారి కనీసపు కోర్కెలను యీదిగువ వ్రకటిస్తున్నాము.

కనీసపు కోర్కెలు

1. (a) కాకినాడ ఒడ్డునుంచి స్టీమరు వద్ద కు వెళుతవెళ్ళే పడవలపై గవర్నమెంటు లెక్కల ప్రకారము ఎంతమ ప్యాసింజర్లను ఏ పడవకు ఎక్కించవచ్చునో అంత మందినే ఎక్కించి తీసుకువెళ్ళాలి.

(b) ఆ పడవలు శుభ్రంగా ఉండాలి.

(c) పడవ కేవ్పుకై కూలీల కూలిలోనుంచి మినహాయించక, యావత్తు రేవు కంపెనీలే భరించాలి.

2 (a) కాకినాడ ఒడ్డు వదలినది మొదలు తిరిగి ఒడ్డు చేరే వరకూ చాలినంత ఆరోగ్య మైన భోజనం కంపెనీలు పెట్టాలి.

(b) వంట చేయు, భోజనం చేయు, విశ్రాంతి తీసుకొను స్థలాలు బహు శుభ్రంగా ఉండాలి.

(c) స్నానం చేయుటకు సరియైన అవ కాశాలు కల్పించాలి.

(d) అన్నివేళల యందు మంచినీళ్ల సప్లయి చేయాలి.

(e) ఉదయం భోజనం చేయుటకు ఒక గంట పూర్తిగాను, మధ్యాహ్నం భోజనము నకు ఆ భోజనాంతరం విశ్రాంతికి రెండు గంటల టైమునూ యివ్వాలి.

(f) ప్రతి స్టీమరుకు అనుభవం గల డాక్టరుండాలి.

(g) జబ్బు చేసినను, ప్రమాదం వచ్చి నను, కంపెనీలే పూర్తి వైద్య సహాయం చెయ్యాలి. ఆ కాలంలో సరియైన ఆహారం సప్లయి చేయాలి.

3 ప్రమాదం వచ్చినప్పుడు 'వర్క్ మెన్సు కంపెన్ సేషన్ ఆక్టు' ప్రకారం నష్ట పరిహారం యివ్వాలి.

4 (a) ఇతర రేవులలో యీ కంపెనీలు యిచ్చుచున్న కూలికి తక్కువ గాకుండా, యిచ్చుట కూలి హెచ్చించాలి.

(b) 'దుబాష్ కంపెనీ'లకు గాని, దుబాషీ లకు గాని, తండేళ్ళకు గాని మరియే మధ్య వర్తులకు గాని కూలీల జీతము ఇవ్వరాదు.

(c) నిర్ణయింపబడిన కూలి నుండి ఎట్టి అక్రమ వసూళ్లు, ఎవరు చెయ్యక, పని పూర్తి అయిన తక్షణం ఏ కూలీ యొక్క కూలి ఆ నాటికే పూర్తిగా చెల్లించి తంపెనీ ఉద్యో గులే యివ్వాలి.

(d) క్రేన్ త్రిప్పువారు మొదలైన కష్ట మగు పనులకు రెట్టింపు కూలి యివ్వాలి. అప్పుడు పైరెన్షన్ చూపువారికే ఉండాలి.

(e) రోజు 12 గంటలు 8 గంటలు మించి చేసిన కాలం రాత్రికాలం ఓవర్ టైముగా లెక్కించి వానికి సగటు రేటుకు రెట్టింపు కూలి యివ్వాలి.

(f) వంటచేయుట, మంచినీటి సప్లయి మొదలైన ఉమ్మడి పనులకు ప్రత్యేక మనుష్యు లను నిర్ణయించి, వారికి కూడా కూలీలతో సమాన వేతనం యివ్వాలి.

5 (a) కూలీల కాకినాడ ఒడ్డు వదలినది మొదలు స్టీమరు చేరేవరకూ పని పూర్తి అయిన పిమ్మట స్టీమరు వద్దనుండి ఒడ్డు చేరే వరకూ పట్టు కాలమునకు స్టీమరు ఆలస్యమై నప్పుడు ఆ ఆలస్యమైన కాలమునకు సగటు రేటున కూలి యివ్వాలి.

(b) రోజు 12 పగలు 8 గంటలు మాత్రమే పని చేయించాలి.

(c) అంతకు హెచ్చుచేసిన పగలు టైము రాత్రికాలం 'ఓవర్ టైము'గా లెక్కించాలి.

(d) పగటి కూలి 0-12-0 న్నూ రాత్రి కూలి 1-8-0 న్నూ ప్రస్తుతం ఉండాలి.

6 ఈ కూలీల సంఘమును కంపెనీ యజ మానులు, ప్రభుత్వం గుర్తించాలి.

వీటికై యీ కార్మిక సంఘం పనిచేస్తోంది.

బెజవాడ

గురుస్వామిగారి ఉపన్యాసం.

ఆసియా అంతర్జాతీయ కార్మిక మహాసభకు వెళ్ళి తిరిగివచ్చిన గురు స్వామిగారు బెజవాడ రైల్వే కార్మికుల సభలో ఉపన్యసించారు.

కార్మిక సమస్యలు

సభకు ఎర్ర జెండాలతో పెద్ద ఊరేగింపులో ఆయనను గొనివచ్చారు. మద్రాసు రాజధానిలో కార్మికులకు మేలు చేకూర్చే శాసనాలను చేయ వలసిందని ప్రభుత్వమును హెచ్చరించారు. ప్రపంచంలోని పెట్టుబడిదారీ దేశాలలో కార్మి కుల సమస్యలన్నీ ఒక్కటేననియు దేశానికి రాజకీయ స్వాతంత్ర్యం వచ్చినంత మాత్రాన్నే కార్మికుల హక్కులు నెరవేరవనియు, తమ తమ హక్కులను రాబట్టుకోడానికి కార్మికులు ఐకమత్యం, బలం కలిగి ఉండాలి అనియు, తామేదో చేయుచున్నామనియు అంతవరకు ఆందోళన చేయకుండా ఊరకుండ వలసిన దనియు చెప్పుటవలన ప్రభుత్వము కార్మికుల బలమును తగ్గించుచున్నది అనియు, ఉపన్య సించారు. కార్మికులు తమ తమ సంఘాలను బలపరుచుకో వలసినదని హెచ్చరించారు.

ధవిళేశ్వరం

పి. డబ్ల్యు. డి. కార్మికుల సమ్మె.

ధవిళేశ్వరమువద్ద పి డబ్ల్యు. డి. వర్కు షాపులోని కార్మికులకు నిలకడగా సంవత్సరం పొడుగునా పని ఇవ్వటం లేదు. ఒక సంవత్స రము క్రిందట యిచ్చట కార్మిక సంఘము ఏర్పడి గా. గిరి, యాకూబ్ హుస్సేనుగార్లకు తమ యిబ్బందులను వెల్లడించారు. యూని యన్ యొక్క కృషివలన సంవత్సరానికి 15 రోజుల శలవు, పని సంవత్సరాల సర్వీసు అయిన తరువాత పింఛను వగైరాలు ఏర్పాటు చేయబడ్డాయి. కాని, అవి ఇంకా అమలు జరుగలేదు. పీస్‌వర్కు, జాబ్‌వర్కు పద్ధతి పోవునే ఉండాలనియు 19, 20 తేదీలలో వర్కుషాపు సూపరింటెండెంటుకు, ఎగ్జిక్యూటివు ఇంజనీయరుగారికి, తెలియచేసి ఏమీ సమాధానం లేకపోవుటచే 20 వ తేదీ నుండి పని చేయడం మానివేశారు. 23 వ తేదీని పి. ఆర్. కే. శర్మగారు ధవిళేశ్వరం వెళ్ళి విచారించి సూపరింటెండింగ్ యింజనీయరును, వర్కుషాపు ఇంజనీయరును, కార్మిక సంఘ కార్యవర్గాన్ని కలుసుకొని చర్చించి పీస్‌వర్కు పద్ధతి రద్దు చేయవలసినదని కోరుతూ, గా. గిరి, యాకూబ్ హుస్సేనుగార్లకు కబురు చేశారు.

మధుర

కార్మిక సంఘాధ్యక్షునికి 6 నెలల కఠిన శిక్ష.

పసుమలై మిల్లు కార్మిక సంఘాధ్యక్షులు శ్రీ ముత్తు రామలింగదేవరు యం. యల్. ఎ. (కాంగ్రెసు) గారిపై కేసు విచారణ ముగిసింది. మద్రాసు ప్రభుత్వము చేసిన ప్రకటన తన కేసును బలహీన పరచినదని దేవరుగారు పిటీ షను పెట్టారు. కోర్టువారు నిరాకరించారు. దేవరుగారు తన డిఫెన్సును మానివేశారు. కోర్టువారు దేవరుగారు అనుచరులను మార్గావ రోధము కలిగించు పనులు చేయులాగున ప్రోత్సాహించనని దేవరుగారి నుండి వాగ్దానం అడిగారు. ఆయన వ్రాత పూర్వకంగా అట్టి వాగ్దానం యిచ్చాడు. అందుపై ఆయన స్వంత జామీను 500 రూపాయలున్నూ అట్టివే మరి రెండు జామీను లున్నూ ఇవ్వ వలసిందని కోర్టువారు కోరారు. దేవరుగారు నిరాకరించారు. అందుపై ఆయనకు 6 నెలలు కఠిన శిక్ష విధింపబడింది. ఈ సమ్మె సందర్భంలో అరెస్టు చేయబడ్డ 88 మంది కార్మికులను ఏ షరతులు లేకుండా విడుదల చేశారు. ఇంకొక సెక్షన్ క్రింద అందులో 4 గురిని తిరిగి అరెస్టు చేశారు.

బొంబాయి

జనరల్ స్ట్రయికు అయిన మరునాడు 8వ తేదీన యథావిధిగా కార్మికులు పనిలోకి వెళ్ళారు. కాని కొందరిని పనిలోకి తీసుకోమని యజమానులు బెదిరించారు. వారందరు ట్రేడ్ యూనియన్ ఆఫీసుకు పోయి తెలియ జేశారు. అందుపై కార్మిక నాయకులు కార్మి కులకి సలహా ఇచ్చారు "నిన్నటి సమ్మెలో మేమే నెగ్గింది. మమ్మల్ని పనిలోకి తీసుకోక పోతే, మళ్ళీ జనరల్ స్ట్రయికు చేస్తాం. జాగ్రత్త" అని చెప్పమన్నారు. ఆ సలహా ప్రకారం కార్మికులు మిల్లు యజమానులతో చెప్పారు. కిక్కురు మనకుండా యజమానులు కార్మికులను పనిలోనికి తీసుకొన్నారు.

ముర్లాలోని స్వదేశీ మిల్లులలో నూలు వడికే 8 గ్గురు కార్మికులను పనిలోనుండి యజమా నులు తొలగించారు. వారిని తిరిగి పనిలో చేర్చుకోవలసిందని కోరుతూ ఆ డిపార్టుమెంటు లోని కార్మికులు సమ్మె చేస్తే యజమాను మిల్లునే మూసివేశారు. కార్మిక తగాదా బిల్లు వల్ల బలపడిన మిల్లు యజమానుల దాడి కార్మికులపై అప్పుడే ప్రారంభమయింది.

సురేశ బెనర్జీగారు

అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షులయిన సురేశచంద్ర బెనర్జీగారు, బొం బాయి కార్మిక తగాదా బిల్లువల్ల కార్మికులకు కాంగ్రెసుకు మధ్య ఏర్పడిన భేదాభిప్రాయాలను రద్దు చేయుటకు అవసరమగునట్లు బిల్లును మార్పు చేయుటకు కొన్ని సూచన లిచ్చారు. పరిశ్రమలో పనిచేసే కార్మికులలో సగము మంది సభ్యులుగానున్న ట్రేడ్ యూనియన్లను రిజి ష్టరుచేసి దానిని యజమానులు ప్రభుత్వము గుర్తించాలి. రిజిష్టరు కానట్టి ట్రేడ్ యూని యన్‌లకు మిల్లు యజమానులకు మధ్య కలిగే తగాదాలలో లేబరు ఆఫీసరు కార్మికుల ప్రతి నిధిగా ఉండటం అసహ్యాకరమైనది. వారి తగాదాల పరిష్కారానికై ఏర్పాటు చేయబడిన విచారణ కోర్టు పక్షములనుండి సాక్ష్యములను తీసుకొని పరిష్కారము చేయవలెను. లేబరు ఆఫీసరుకు అధికారములను ఇచ్చే భాగాన్ని (4వ చాప్టరును) బిల్లులో నుండి తొల గించాలి. విచారణ సమయంలో ఏమాత్రము ఆశాకరమగు ఫలితమే కనుపించినను కార్మికులు సమ్మె చేయరు, అందుచే విచారణ సమయ ములో సమ్మెలను నిషేధము చేస్తూవున్న క్లాజును రద్దుచేసి, సమ్మెలకు అవకాశ మివ్వాలి, అని కొన్ని సూచనలను చేశారు. బిల్లును ప్రతిఘటించుటలో కార్మికుల సమ్మె ఏమాత్రము కాంగ్రెసుకు వ్యతిరేకం కాదనియు తండ్రి కొడుకుల తగాదావంటిదే ననియు చెప్పారు. దీనినిగూర్చి సర్దారు వల్లభాయి పటేలుగారితోనూ గాంధీగారితోను మంత్రుల తోనూ జవహరిలాలు నెహ్రూగారితోనూ కూడా మాట్లాడారు.

గవర్నమెంటు ప్రెస్ వర్కర్ల నోటీసు.

బొంబాయి గవర్నమెంటు ప్రెస్సులో పని చేస్తూన్న కార్మికులకు కనీసపు తమ జీతాలు ఏర్పాటు చేయాలనియు, వారి జీతాలలో గ్రేడ్లు నిర్ణయించాలనియు, సాలీనా 20 రోజులు జీత ముతో శలవు ఉండాలనియు సుమారు 2 సంవ త్సరాల నుండి కోరుతున్నారు. ఇవి నెరవేర్చక పోతే సమ్మె చేస్తామని నోటీసిచ్చారు.

అహమ్మదాబాదు

కార్మికుల అరెస్టు.

సందేశ పత్రికా కార్యాలయములో ప్రెస్ కార్మికులు జీతాలకై సమ్మె ప్రారంభించారు. నవంబరు 15 నుండి పికెటింగు జరుగుతోంది. నవంబరు 17 వ తేదీకి 100 గురు పికెటర్లు అరెస్టు చేయబడ్డారు.

అస్సన్సాల్

144 ప్రయోగం

అస్సన్సాల్ సమ్మె సందర్భంలో 1 నెల వరకు 144 ను 18 వ తేదీనుండి ప్రయోగిం చారు. ఫ్యాక్టరీలోకి లారీలలో కార్మికులను పోలీసు సహాయంతో యజమానులు తీసుకొని పోతున్నారు.

(మిగతా 16 వ పేజీలో)

వెంకట్లు, గ్రామ కరణంగారి సర్టిపై 'కాలం'లు వగ యిరా మినహాయించి మిగతా 'కాలం'లన్నీ పూర్తిచేసి రెండు 'కాలం'లు పూర్తిచేయవలసినదిగా గ్రామ కర ణము గారయిన సుసగె వెంకట అనంత పూర్ణచంద్ర రావుగారిని కోరగా, నీవు నా పెంక్షనుకి ఏమీ సహాయం చేయక పోగా తిరస్కరించినావు కాబట్టి ఆ కాలాను బను రూపాయలు ఇవ్వుతిచ్చినగాని వంతకం చేయ ననియు, నీవు చెప్పుకోవలసిన చోట చెప్పుకోమనియు, తిరస్కరించినాడని నరసు వెంకట సుబ్బయ్య మా గ్రామ రైతు సంఘమునకు లక్ష్యపెట్టుకొన్నాను.

అధికారులు విచారణ జరిపించి, కరణముగారిపై తగు చర్య తీసుకోవలసినదని కోరుచున్నాము."

కృష్ణాజిల్లా రైతాంగ విద్యాలయం.

ఈ నెల 19, 20 తేదీలలో శ్రీ ఆచంటూరి రావు వానంహావతి. బి. ఏ., బి. యల్. వకీలుగారు రైతాంగ విద్యార్థులకు 1802 వ సంవత్సరంలో ప్రవేశపెట్టబడిన పెర్మనెంటు సెటిల్మెంటు విధానం, రైతులకు—జమిం దార్లకు—ఈనాందార్లకు గల భూమి హక్కులను గూర్చియు, వేర్వేరు శిస్తు విధానముల గురించియు, సాకల్యంగా ఉపన్యసించారు. 21.11.38 వ తేదీని శ్రీ మంతెన సూర్యనారాయణ, బి. యే. గారు ప్రభుత్వ మండలి రిపోర్టుమెంట్లు, పరిపాలనా విధానం, బోర్డు స్టాండింగ్ ఆర్డరు నెం 28 ను. మొదలయిన విషయా లను గురించి వివరంగా బోధించారు. 22.11.38 వ తేదీని శ్రీ చంద్ర రాజేశ్వరరావుగారు అంతర్జాతీయ రాజకీయాలను గురించి బోధించారు.

పట్టాలు వేసి ...

శ్రీ ... వెంకటసుబ్బయ్య గారు ఈ విధంగా వ్రాస్తున్నారు:—"... గ్రామంలో ... [illegible]

...

కాదు. ఈ వీయనలసిన 1848 వ ఫసలీ ... ను. 10—11—11 లు చెల్లిస్తానని చెప్పితే, ఉద్యోగ స్థులు అంగీకరించ లేదు. రివాంవులోని యావత్తు మొత్తం. అనగా రు. 30—10—8 లు పూర్తిగా చెల్లించాలి, లేకపోతే ఆస్థి తీసుకు పోతాం అన్నారు. వివిరేశ ... రైతు రు. 30—10—8 లు చెల్లిం చాను. కాని, వసీములో రివాంవులో ఉదహరించిన ప్రకారం 1847 వ ఫసలీ ఏప్రిల్ వాయిదా అది వ్రాస్తే తంగా వ్రాయలేదు, అటువంటి నోటీసు నా అప్పయ్యగారికి ఇయినే లేదు. ఇష్టు నిజంగా ఆతని పిల్ల బలవంతంగా లాక్కొని వెళ్ళిపోయారు.

19, 83, 140 నెంబర్లు పట్టాల వాసిరు మూడు రిమాండు నోటీసులు వాయించినట్లు[illegible] ఉప్పల రామయ్య గారికి 18-11-38 వ తేదీన పన్ను వేశారు. కిస్తుకు సంబంధించిన దాఖలా పట్టాలు వస్తే, కిస్తు చెల్లిస్తానని వ్రాసి, నోటీసులు వంతకంచేసి తీసుకున్నారు. ... [illegible]

...

పరిపాడ్లలో రైతుల ...

...

బీహార్‌లో సత్యాగ్రహం

గయా జిల్లా, పాండే అను గ్రామంలో రైతులు తమ హక్కులకు చేస్తున్న ఆత్మశుద్ధి సమర్థాంయా ప్రారంభించిన సత్యాగ్రహం సాగుతోనే ఉంది. ఉద్య మానికి నాయకత్వం వహించిన ... మీద ... రైతు నాయకుల మీద కలెక్టర్ మేజిస్ట్రేటు 144 వ సెక్షన్ జారీ చేసి, ఆ ప్రాంతం 24 గంటలలో విడిచిపెట్టి వెళ్ళి పోవాలని ఉత్తరువు చేశారు. కాని, ... ఆ గ్రామం విడిచిపెట్టి వెళ్ళలేదు. కాని, ... 144 సెక్షన్ ... ఉపసంహరించుకోబడింది. ...



బీహారులో సత్యాగ్రహుల ఊరేగింపు.

ఇదే విధంగా, హంపేర్ జిల్లా బరిహియాతాల్ గ్రామంలో ... రైతు సత్యాగ్రహం సాగు తోనే ఉంది. ... [illegible]

అస్సాంలో ... గాథ.

...

కాంగ్రెస్ అసెంబ్లీ సభ్యునికి శిక్ష

కాకినాడ

...

(b) ఆ పనిపాటు తక్కువగా ఉండాలి.

(c) పనిని బట్టి హాలిడే ... మూసిఉంచాలి ... కంపెనీ ... ఇవ్వాలి.

2 (a) కాకినాడ ఒక్కొ పనివానికి మొదట ... చేసే వారికి కావలసినంత ఆరోగ్య మైన భోజనం కంపెనీలు పెట్టాలి.

(b) ... భోజనం చేయు, విశ్రాంతి తీసుకొను ... ఉత్తమంగా ఉండాలి.

(c) స్నానం చేయుటకు సరియైన ఆవ కాశాలు కల్పించాలి.

(d) అస్పేటల ... సప్లయి చేయాలి.

(e) ఉదయం భోజనం చేయుటకు ఒక గంట పూర్తిగాను, మధ్యాహ్నం భోజనము నకు ఆ భోజనానంతరం విశ్రాంతికి రెండు గంటల పైనుండా యివ్వాలి.

(f) ... అనుభవం గల డాక్టరుండాలి.

(g) ... ప్రమాదం వచ్చి ... కంపెనీలే పూర్తి వైద్య సహాయం చెయాలి. ఆ కాలంలో సరియైన ఆహారం సప్లయి చేయాలి.

...

(d) ... మొదలైన ... ఉండాలి.

(e) రోజు 13 గంటలు 8 గంటలు ... హారీ 1-8-0 ... ప్రస్తుతం ఉండాలి.

8 ఈ హారీల సంఘమును కంపెనీ యజ మానులు, ప్రభుత్వం గుర్తించాలి.

వీటిపై యీ కార్మిక సంఘం పనిచేస్తోంది.

బెజవాడ

గురుస్వామిగారి ఉపన్యాసం.

జెనీవా అంతర్జాతీయ కార్మిక మహాసభకు వెళ్ళి తిరిగివచ్చిన గురుస్వామిగారు బెజవాడ రైల్వే కార్మికుల సభలో ఉపన్యసించారు. సభకు ఎర్ర జెండాలతో పెద్ద ఊరేగింపులో ఆయనను గొనివచ్చారు. మద్రాసు రాజధానిలో కార్మికులకు మేలు చేకూర్చే శాసనాలను చేయ వలసిందని ప్రభుత్వమును హెచ్చరించారు. ప్రపంచంలోని పెట్టుబడిదారీ దేశాలలో కార్మి కుల సమస్యలన్నీ ఒక్కటేననియు దేశానికి రాజకీయ స్వాతంత్ర్యం ఎంతో మాత్రాన్నే కార్మికుల హక్కులు నెరవేరవనియు, తమ హక్కులను కాపాడుకొనడానికి కార్మికులు బలవత్తరంగా ఉండాలి అనియు, కాంగ్రెస్ చేయుచున్నామనియు అంతవరకు ఆందోళన చేయకుండా ఉండవలసిన దనియు ... ప్రభుత్వము కార్మికుల బలమును తగ్గించుచున్నది అనియు, ఉపన్య సించారు. కార్మికులు తమ తమ సంఘాలను బలపరచుకొని ...

ధవిళేశ్వరం

పి. డబ్ల్యు. డి. కార్మికుల సమ్మె.

ధవిళేశ్వరమునందు పి. డబ్ల్యు. డి. వర్కు షాపులోని కార్మికులకు వేతనం ... [illegible]

కార్మిక సమస్యలు

మధుర

కార్మిక సంఘాధ్యక్షునికి

6 నెలల కఠిన శిక్ష.

మధురపై మిల్లు కార్మిక సంఘాధ్యక్షులు శ్రీ ముత్తు రామలింగ తేవరు యం. యల్. ఏ. (కాంగ్రెసు) గారిపై కేసు విచారణ ముగిసింది. మద్రాసు ప్రభుత్వము చేసిన ప్రకటన తన కేసును బలహీన పరిచినదని తేవరుగారు పిటీ షను పెట్టారు. కోర్టువారు నిరాకరించారు. తేవరుగారు తన డిఫెన్సును మానివేశారు. కోర్టువారు తేవరుగారు అనుచరులను హింసాప్ర రోధము కలిగించు పనులు చేయులాగున ప్రోత్సాహించవని తేవరుగారి నుండి వాగ్దానం అడిగారు. ఆయన వ్రాత పూర్వకంగా అట్టి వాగ్దానం యిచ్చారు. అందుపై ఆయన స్వంత జామీను 500 రూపాయలున్నూ అట్టివే మరి రెండు జామీను లున్ను ఇవ్వవలసిందని కోర్టువారు కోరారు. తేవరుగారు నిరాకరించారు. అందుపై ఆయనకు 6 నెలలు కఠిన శిక్ష విధింపబడింది. ఈ సమ్మె సందర్భంలో అరెస్టు చేయబడ్డ 88 మంది కార్మికులను ఏ షరతులు లేకుండా విడుదల చేశారు. ఇంకొక సెక్షను క్రింద అందులో 4 గురిని తిరిగి అరెస్టు చేశారు.

బొంబాయి

జనరల్ స్ట్రయిక్ అయిన మరునాడు 8వ తేదీన యథావిధిగా కార్మికులు పనిలోకి వెళ్ళారు. కాని కొందరిని పనిలోకి తీసుకోమని యజమానులు బెదిరించారు. వారందరు గ్రేట్ యూనియన్ ఆఫీసుకు పోయి తెలియ జేశారు. అందుపై కార్మిక నాయకులు కార్మి కులకి సలహా ఇచ్చారు "నిన్నటి సమ్మెలో ... [illegible]

... పరిశ్రమలో పనిచేసే కార్మికులలో సగం మంది సభ్యులుగానున్న గ్రేట్ యూనియన్ను రిజి ష్టరుచేసి దానిని యజమానులు ప్రభుత్వము గుర్తించాలి. రిజిస్టరు కానట్టి గ్రేట్ యూని యన్లకు మిల్లు యజమానులకు మధ్య కలిగే తగాదాలలో రేజరు ఆఫీసరు కార్మికుల ప్రతి నిధిగా ఉండటం అసహ్యకరమైనది. వారి తగాదాల పరిష్కారానికై ఏర్పాటు చేయబడిన విచారణ కోర్టు పదవులనుండి సాక్ష్యములను తీసుకొని పరిష్కారము చేయవలెను. రేజరు ఆఫీసరుకు అధికారములను ఇచ్చే భాగాన్ని (4వ చాప్టరును) బిల్లులో నుండి తొల గించాలి. విచారణ సమయంలో ఏమాత్రము ఆకారమగు ఘోరణి కనుపించినను కార్మికులు సమ్మె చేయరు, అందుచే విచారణ సమయ ములో సమ్మెలను శాశ్వతము చేస్తావున్న క్లాజును రద్దుచేసి, సమ్మెలకు అవకాశ మివ్వాలి. అని కొన్ని సూచనలను చేశారు. బిల్లును ప్రతిఘటించుటలో కార్మికుల సమ్మె ఏమాత్రము కాంగ్రెసుకు వ్యతిరేకం కాదనియు తండ్రి కొడుకుల తగాదావంటిదే ననియు చెప్పారు. మీసినిగూర్చి సర్దారు వల్లభాయి పటేలుగారితోనూ గాంధీగారితోను మంత్రుల తోనూ జవహర్లాలు నెహ్రూగారితోనూ కూడా మాట్లాడారు.

గవర్నమెంటు ప్రెస్ పనివార్ల నోటీసు.

బొంబాయి గవర్నమెంటు ప్రెస్సులో పని చేస్తూన్న కార్మికులకు కనీసపు తమ జీతాలు ఏర్పాటు చేయాలనియు, వారి జీతాలలో గ్రేడ్లు నిర్ణయించాలనియు, సాలీనా 20 రోజులు జీత ముతో శలవు ఉండాలనియు సుమారు 2 సంవ త్సరాల నుండి కోరుచున్నారు. ఇవి నెరవేర్చక పోతే సమ్మె చేస్తామని నోటీసిచ్చారు.

అహమ్మదాబాదు

కార్మికుల అరెస్టు.

సందేశ పత్రికా కార్యాలయములో ప్రెస్ కార్మికులు జీతాలకై సమ్మె ప్రారంభించారు. నవంబరు 15 నుండి పికెటింగు జరుగుతోంది. నవంబరు 17 వ తేదీన 100 గురు పికెటర్లు అరెస్టు చేయబడ్డారు.

అస్సకాసాల్

144 ప్రయోగం

అస్సకాసాల్ సమ్మె సందర్భంలో 144 సెక్షను ప్రయోగించారు. ... వారిని ... అరెస్టు ... చేసి ... పోయారు.

(మిగతా 18 వ పేజీలో)

'వర్గ పోరాట' సిద్ధాంతం మనకు సరిపడదా?

కామ్రేడ్ సజ్జద్ జహీర్ (నయా హిందూస్తాన్ సంపాదకులు)

"వర్గపోరాటం" విజాతీయ శబ్దం అని మన జాతీయ నాయకులు సాధారణంగా చెబుతూ ఉంటారు. ఈ సిద్ధాంతాన్ని మనము ఎక్కడినుండో దిగుమతి చేసుకొంటున్నాం అని వారంటారు. ఇది మనదేశ పరిస్థితులకి సరిపోదని వాదిస్తారు. మన ప్రాచీన నాగరికత అన్యోన్య ప్రేమమీద, వర్గ సామరస్యంమీద, ఆధారపడి యుండేది కాబట్టి ఇప్పుడు కూడా ఆ మార్గానే అనుసరించి పోవాలని వీరివాదన.

వర్గాలంటేనూ, వర్గపోరాటం అంటేనూ నేను మనకు తెలిసిన అర్థం కొత్తదే కావచ్చు. ఈ సూత్రాల్ని కనిపెట్టి ప్రపంచంలోకి తీసుకువచ్చిన కారల్‌మార్క్సు, ఎంగిల్సు, లెనిన్—వీరు విజాతీయులన్న విషయము కూడా నిర్వివాదాంశమే. అయితే, విజాతీయులచేత కనిపెట్టబడిన కొత్త విషయాల్ని, కొత్త సిద్ధాంతాల్ని, మనం ఉపేక్షించుచున్నామా? లేదు. రైలు యంత్రాన్ని, విద్యుచ్ఛక్తిని, ఇంకా యిన్నో కొత్త సూత్రాల్ని కనిపెట్టినది యూరోపా వాస్తవ్యులు. విదేశాలలో అవి ప్రజలకు ఎంత మంచి ఉపయోగ పడుతున్నాయో, మనదేశం కూడా అంతకంటే ఉపయోగ పడుతున్నాయి. లేదా యేమిటేమి. అందువల్ల మనము ఆయా ద్రవ్యాల్ని అంగీకరిస్తున్నాము. యిప్పటి పరిస్థితుల కనుగుణంగా ఉన్నది గనుక; ప్రపంచములో నివసించే ప్రతి మానవ మాత్రునికి అవి యంత్రాలూ, విద్యుచ్ఛక్తీ, ఉపయోగకారులు కాబట్టి.

ప్రకృతి శక్తులు.

కాబట్టి, పాశ్చాత్యులు చేత కనిపెట్టబడి, అభివృద్ధి చేయబడే ప్రకృతి సూత్రాల్ని, శాస్త్రీయ సిద్ధాంతాల్ని, మనం అంగీకరిస్తున్నాం. ప్రపంచమంతా అంగీకరిస్తూంది. వాటి సహాయంతోనే మనం ప్రకృతి శక్తులమీద అధికారం సంపాయించ గలుగుతున్నాం. సర్వ సాధారణమైన కొన్ని ప్రకృతి సూత్రాలు మనుష్యులందరికీ సమానంగా వర్తిస్తాయి. వాటి సహాయంతో, మనం అనేకవేల సంవత్సరాలలో మానవ సమాజం ఏవిధంగా వృద్ధి చెందిందో స్పష్టంగా తెలుసుకో గలుగుతాం. అంతేకాదు. అసూత్రాల సహాయంతో, సమాజంయొక్క భవిష్యత్తును కూడా నిర్ణయించగలం. ఒక దశకంటె మరొక దశలో ఉన్నతమైన జీవితాలు గడపగలుగుతాం. ఈ విధంగా జాతి అభివృద్ధి చెందుతుంది. మార్క్సు, ఎంగిల్సుల మూలసూత్రం.

పూర్వ యుగాలలోను, ఆధునిక యుగంలోను, మానవ సమాజంయొక్క అభివృద్ధి దశల్ని గురించి మనం తెలుసుకోడానికి మార్క్సు, ఎంగిల్సులు కొన్ని సాధారణ సూత్రాలు కనుగొన్నారు. మన భవిష్యత్తు కూడా ఏమార్గాన్ని వాలుస్తుందో ఆ సూత్రాలు తెలియచేస్తాయి. కాని, అన్నిటికంటె ముఖ్యంగా గమనించ వలసిన విషయం ఏమంటే—నేటి సమాజ పరిస్థితుల్ని తారుమారు చేసి కొత్త సమాజాన్ని నిర్మించడానికి కూడా ఆ సూత్రమే మార్గం చూపుతుంది.

ప్రజలు అవసరాల్లో కొరతగా ఉంటూ, వేటాడుతూ పశువుల్ని పెంచటం యీ వృత్తులవల్ల జీవనం గడుపుతూ, సమూహాలు సమూహాలుగా నివసించే ప్రాచీన కాలం నుంచి నేటివరకూ, సమాజం వేరు వేరు వర్గాలుగా విభజించబడుతూ వచ్చింది. మొదటి నుంచి ఈ వర్గాల మధ్య ఎడతెగని "పోరాటం" ఉంటూనే ఉంది. ఫ్రెడరిక్ ఎంగిల్సు ఈ క్రింది విధంగా వ్రాశాడు.

"ఎప్పుడైతే భూమి ప్రజలందరి యొక్క ఆస్తిగా కాకుండా, వ్యక్తుల సొంత ఆస్తిగా మారిపోయిందో, అప్పటినుంచీ మానవ చరిత్ర "వర్గ పోరాటా"ల చరిత్రగానే తయారైంది. సమాజం యొక్క వేర్వేరు పరిణామ దశలలో పీడించే వర్గాలకూ—పీడింపబడే వర్గాలకూ, పాలక వర్గాలకీ—అణగద్రొక్క బడిన వర్గాలకీ, మధ్య ఎడతెగని "పోరాటా"లు జరుగుతూ వచ్చాయి."

మన పల్లెలలో వర్గ పోరాటం.

ఈ మూలసూత్రం మన దేశానికి వర్తిస్తుందా? మన దేశంలో కూడా యిట్టి వేర్వేరు "వర్గాలు" ఉన్నాయా? "పీడించే వర్గాలకూ—పీడింపబడే వర్గాలకు, పాలకవర్గాలకు అణగద్రొక్కబడినవర్గాలకూ, మధ్య ఎడతెగని 'పోరాటం' మన దేశంలోకూడా ఉన్నదా? కళ్ళతో చూడలేని వాళ్ళు, చెవులతో వినలేని వాళ్ళు మాత్రమే "లేదు" అని జవాబు చెపుతారు. పల్లెటూళ్ళ విషయం చూద్దాం. ఒక వైపున, బహు కొద్దిమంది జమీందార్లు, షావుకార్లు, భూస్వాములు గ్రామంలో ఉన్న యించుమించు భూమి అంతటి పైనా పెత్తనం వహించి, రైతుల వద్ద శిస్తు వసూలు చేసుకొంటూ, హాయిగా కాలక్షేపం చేస్తున్నారు. మరొక వైపు, అసంఖ్యాకులైన ప్రజలు భార్యా బిడ్డలతో రోజల్లా భూమిమీద పనిచేసి, పనిచేసి విగతజీవు లౌతున్నారు? వీరు తమ శ్రమతో ధాన్యం పండిస్తున్నారు. కాని, ఆ ధాన్యంలో అధిక భాగం జమీందార్ల యొక్క, షావుకార్ల యొక్క, గాదెల్లోకి వెళ్లుతున్నాయి.

మన దేశంలో "వర్గాలు" లేనే లేవని ఇప్పుడెవరైనా చెప్పగలరా?

దోపిడీకి సాధనాలు.

రైతు, బుద్ధి పూర్వకంగా, తన జమీందారు క్రింద అణగి ఉండాలని కోరుతున్నాడా? జమీందారు యెడల "ప్రేమ" కొద్దీ, తనూ—తన కుటుంబం రెక్కలు విరుచుకొని పనిచేసి, తన శ్రమ ఫలితాన్ని జమీందారుకు స్వాధీనం చేయడం అంటే రైతుకు సంతోషమా? కాదు. శిస్తు వసూలు చేయడానికి జమీందారు తన నమున్దార్లనీ, రివెన్యూ ఇన్‌స్పెక్టర్లనీ, తహసీల్దార్లనీ, లాఠీలతో పంపుతాడు. శిస్తు చెల్లించక పోతే, గవర్నమెంటు, పోలీసులూ, కోర్టులూ—ఇవన్నీ జమీందారుకే "న్యాయం" చెలగజేస్తున్నాయి. రైతు భూమిని జమీందారు స్వాధీనం చేసుకొనే "హక్కు," రైతు పండించిన పంట నంతటినీ జప్తు చేసుకొనే "హక్కు" లాఠీల సహాయంతోనూ, పోలీసుల జబర్దస్తీతోనూ, మిలిటరీ సహాయంతోనూ, కోర్టు తీర్పులవల్లా, ఖచ్చితంగా కాపాడబడు తున్నాయి.

ఈ విధంగా, జమీందార్లు—షావుకార్లు, అంటే పీడించే వర్గాలు, ఇతరుల్ని దోపిడీ చేసుకొని బ్రతుకుతున్నారు. పాలక వర్గాలంటే, యజమాన్యంలో వీరే. తమ కొరకు 24 గంటలూ శ్రమపడి పనిచేసే రైతులతో వీరు ఎడతెగని పోరాటం సాగిస్తున్నారు.

పట్టణాల్లో వర్గ పోరాటం.

పట్టణాల్లో కూడా యింతే. ఫ్యాక్టరీలు, మిల్లులు, గనులు—వీటిపై యాజమాన్యం కలిగిన కొద్దిమంది పెట్టుబడిదార్లు తమ కూలీలకు తక్కువ జీతాలిచ్చి, ఎక్కువ గంటలు పని చేయించి, వారిని నిత్య దరిద్రంలో ఉంచుతున్నారు. రైతుల మాదిరిగానే, ఈ కార్మికులకు కూడా మరొక మార్గం లేదు. తమ యజమాని పెట్టిన షరతులకి అంగీకరించనైనా అంగీకరించాలి, లేకపోతే తిండిలేక వీధుల్లో చావనైనా చావాలి. మంచి షరతులు కావాలని వీరు ఐక్యకంఠంతో అడిగితే, వారి నణచడానికి అణచడానికి చట్టాలన్నీ యజమానికి సహాయం చేస్తాయి. అవసరం అయితే, పోలీసులు, మిలిటరీ కూడా వస్తాయి. ఈ విధంగా, కార్మికుల్ని దౌర్భాగ్య స్థితిలో ఉంచేదీ, పెట్టుబడిదార్ల సంపదను ఇంకా ఎక్కువ చేసేదీ, ప్రభుత్వం యొక్క ఈ సాధనాల ప్రయోగమే.

కాబట్టి "వర్గాలూ" "వర్గపోరాటమూ" ఇండియాకు కొత్త కావడం నిర్వివాదాంశం. ఈ సిద్ధాంతాలు విదేశాలనుంచి దిగుమతి చేయబడుతున్నాయని వాదించేవారిచే ఒక్కరూ దోపిడీ చేసే వర్గాలు తమ అధికారాన్ని, ఆస్తుల్ని, నిలబెట్టుకోవడానికి ఎన్నెన్ని ప్రయత్నాలు చేస్తున్నారో వేరే చెప్పను. రైతులు రైతు సంఘాలుగానూ, కార్మికులు కార్మిక సంఘాలుగాను ఏర్పడినప్పుడే జాతీయవాదులు యిట్టి ధర్మపన్నాలు చెపుతారు. "వర్గపోరాట" సిద్ధాంతాన్ని వీరు ఖండించడానికి కారణం, అది విజాతీయమైనదని కాదు. అణచబడే వర్గాలు తమ హక్కుల్ని గురించి తెలుసుకోవడం వారికి ఇష్టంలేదు. వీరి పోరాటానికి మార్గం చూపించే యీ సిద్ధాంతం వారికి గిట్టదు. వర్గపోరాటాన్ని వ్యతిరేకించే వారందరూ, దోపిడీ విధానాన్ని పూర్తిగా నాశనం చేయగల శక్తిని వ్యతిరేకిస్తున్నారన్న మాటే.

ప్రపంచ చరిత్ర వర్గపోరాటాల చరిత్రే

లెనిన్ యీ విధంగా వ్రాశాడు: "వర్గ పోరాటం అంటే, ప్రజలలో ఒక భాగం రెండో భాగం మీద పోరాటాన్ని సాగించడం అన్న మాట. ఎట్టి హక్కులూ లేకుండా, నిత్యమూ అణచబడి యుండే శ్రమజీవులు సర్వభోగములతోను తులతూగే దోపిడీ గాండ్రతోను సోమరిపోతులతోను చేసే పోరాటానికే 'వర్గ పోరాటం' అనిపేరు" ఏదేశ చరిత్ర చూచినా, ఇట్టి పోరాటం కొనసాగుతూనే వచ్చింది. పూర్వం గ్రీసు దేశంలో బానిసలు తమ యజమానుల మీద పోరాటం సలిపారు. మన దేశంలో, బ్రాహ్మణ నిరంకుశత్వం మీద బౌద్ధులు తిరుగుబాటు చేశారు. దీని అర్థం, ఆరోజుల్లో పూర్తిగా అణచబడ్డ "శూద్రులు" చాతుర్వర్ణ్య పద్ధతిని నిర్మూలించ డానికి చేసిన పోరాటం అన్నమాట. ప్రాచీన, మధ్యయుగాలలో మధ్య అన్యోన్యానురాగం ఉండేదని చాలామంది అంటారు. కాని, ఇది సత్యదూరం. 'మృచ్ఛకటికం' అనే సంస్కృత నాటకంలో, ఏవిధంగా ప్రజలు తమ నిరంకుశ చక్రవర్తి మీద తిరుగుబాటు చేశారో వర్ణించబడి యుంది.

మధ్య యుగాలలో, ఇండియాలోనూ—యూరోపాలో కూడా, అణచివేయబడ్డ పేద రైతులు తమ భూస్వాములమీద పోరాటాలు సాగించారు. అయితే, ఆ పోరాటాలు మత సంబంధ వైఖరి దాల్చటం సంభవించింది వల్ల, యుద్ధాలుగా కనపడతాయి. యూరోపాలో ప్రొటెస్టెంట్ ప్రెస్బిటీరియన్ క్రైస్తవ మతాల మధ్య జరిగిన పోరాటాలు నిజంగా రైతులకూ వారి భూస్వాములకూ మధ్య జరిగిన పోరాటం యొక్క బాహ్య స్వరూపమేనని చెప్పాలి. అదేవిధంగా, మహారాష్ట్రకీ—మొగలాయి చక్రవర్తికీ మధ్య జరిగిన యుద్ధాలు పైకి హిందూ—ముస్లిం పోరాటాలుగా కనపడినా, వాస్తవానికి మహారాష్ట్ర రైతులు మొగలాయి జమీందార్లమీద చేసిన తిరుగుబాట్లే.

ఆధునిక యుగంలో వర్గ పోరాటం.

ఆధునిక యుగంలో పెట్టుబడిదారీ విధానం ప్రపంచ మంతటా వ్యాపించింది. పరిశ్రమలు, వర్తక వ్యాపారం అన్ని దేశాలలోనూ పాకిపోయాయి. అణచబడిన వర్గాలు నేడు సల్పుతున్న పోరాటం విశ్వవ్యాపకం దాల్చింది. ప్రతి దేశంలోనూ, రైతులు—కార్మికులు, వారి జాతి—మతం ఏదైనప్పటికీ, జమీందార్లతోనూ—పెట్టుబడిదార్లతోనూ పోరాటం సాగిస్తున్నారు. ఎడతెగని పోరాటం సాగిస్తున్నారు. ప్రపంచం యొక్క ఆరవభాగము (సోవియట్ యూనియన్)లో వారు ఈ పోరాటంలో జయం పొందారు. గత 21 సంవత్సరాలలో వారు అనేక శ్రమలకోర్చి ఒక నూతన సమాజాన్ని నిర్మించగలిగారు. పెట్టుబడిదార్లు—జమీందార్లు అక్కడలేరు. వర్గాలూ, వర్గ పోరాటాలులేని సమష్టి జీవిత విధానము అక్కడ దివ్యజ్యోతిలాగు ప్రకాశిస్తోంది. రోజు రోజుకూ విజృంభిస్తున్న వర్గ పోరాటాన్ని అణచడానికి ఇతర దేశాలలో పెట్టుబడిదార్లు ఇతర దోపిడీవర్గాలు బ్రహ్మాండ ప్రయత్నాలు చేస్తున్నారు. జర్మనీ, ఇటలీ దేశాల్లో యీ ప్రయత్నాలు రాక్షస స్వరూపాన్ని దాల్చాయి. ఈ ప్రయత్నాల్ని ఎదుర్కోడానికి ప్రతి దేశంలోనూ ప్రజలు ఐక్య సంఘటనగా చేరి పని చేస్తున్నారు.

మన స్వరాజ్య పోరాటం.

ఇండియాలో కూడా విదేశ ప్రభుత్వాన్ని తరిమివేయడానికి ప్రజలు సల్పుతున్న స్వరాజ్య పోరాటం సామ్రాజ్య విధానాన్ని నాశనం చేయడానికి, దేశీయ జమీందార్ల యొక్క—షావుకార్ల యొక్క దోపిడీ విధానాన్ని కుదమట్టించడానికీ, సల్పుతూన్న పోరాటమే.

పెట్టుబడిదార్ల యొక్క — జమీందారుల యొక్క—సామ్రాజ్యవాదుల యొక్క పెత్తనం దౌర్జన్యం మీద ఆధారపడి ఉంది. యీ పెత్తనం వల్లనే నిరంకుశత్వం, దౌర్జన్యం దేశంలో పాతుకుపోయాయి. మానవజాతి అభివృద్ధి చెందాలంటే, ఈ పెత్తనాన్ని నిర్మూలించి తీరాలి. అసంఖ్యాక ప్రజల ఆకలిమంట, నిరుద్యోగం, దుర్భిక్ష అంతరించాలంటే మరొక మార్గం లేదు. ఇది ఎలా సాధ్యమవుతుంది? అన్యోన్య "ప్రేమ"వల్లగాని, దోపిడీ చేసేవారి హృదయాన్ని కరిగించడానికి పూనుకోవడం వల్లగాని, సాధ్యపడదు. పీడింపబడేవారి యొక్క— సంఘటన వల్లనే, "వర్గ పోరాటం" వల్లనే, సాధ్యపడుతుందని ప్రపంచ చరిత్ర చాటుతోంది.

గ్రంథావలోకనము

తెలుసుకోతగిన పట్టాభి

రచయిత: శెట్టిపల్లి వెంకటరత్నం గారు. పేజీలు 104. వెల పావలా, ప్రకాశకులు: కామ్రేడ్ శెట్టిపల్లి, గుడివాడ.

* * *

1937-38 లో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు మితవాద నాయకులు ఆధిపత్యం చేతలలో పున్న కాంగ్రెసు కమిటీలను స్వాధీనం చేసుకోడానికి చేసిన అవకతవకలు వాటికి సంబంధించిన కరెస్పాండెన్సుతో సహా యివ్వబడినాయి. ముఖ్యంగా కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలలో జరిగిన, కాంగ్రెసు వారందరికి "మనవాడెంత పనిచేయ్యాడు" అనే ఆలోచన కలిగించే, విషాద చర్యలు వివరించ బడ్డాయి. రచయిత ముఖ్యంగా ఆ చర్యల ఫలితం అనుభవించిన వారిలో ఒకరు. అయినేఁనే కాబోలు వ్రాతలో ఉద్రేకం జాస్తిగా వుంది. ఈ పుస్తకం చదువుతూంటే జరిగిపోయిన ఆ విషాద గాయల మరల తవ్వుట ఎందులకా అనిపిస్తుంది. కాని పెద్దలు ఆ పద్ధతులు మానినప్పుడు అవి మరచి పోవుటా సాధ్యముకాదు.

గాంధిగారి వాదము

రచయిత: సోమనాథ లహిరీగారు. 'నవశక్తి' నుండి పునర్ముద్రితం. 30 పేజీలు. వెల 0-1-0 ప్రకాశకులు, యువజన సంఘం, వెల్లటూరు, కృష్ణాజిల్లా.

* * *

'సత్యం, అహింస' సూత్రాన్ని గాంధిగారు, వారి అనుచరులు నైతం వివిధ సమయాల్లో వివిధ రకాలుగా అన్వయించుచున్నారు. కాని విషాద మేమిటంటే బాధితులకు నిత్యం జరిగే అన్యాయాన్ని గుర్తించుతూ కూడ బాధితులు తమ శృంఖలాలను బ్రద్దలుగొట్టడానికి చేసుకొనే ప్రయత్నాలను 'సత్యం అహింస' సూత్రాలకు విరుద్ధమని నిరసించుట.

గాంధిగారి సూత్రాల అంతరార్థం తెలుసుకోవాలనే కుతూహలం గలవారంతా చదవాల్సిన పుస్తకం ఇది.

వినోద నాటికలు

రచయిత: విశ్వనాథ కవిరాజు గారు. క్రౌను సైజు 110 పేజీలు. వెల 0-8-0. ప్రకాశకులు: మల్లాది అవధాని, నాట్యభారతి—విజయనగరం.

* * *

ఇందు, 'సారె గదిలో'; 2 కిర్రుగానుగ; 3 దొంగాటకం; 4 ప్రహ్లాద; 5 అవకృతి అను ఐదు వినోద నాటికలున్నాయి.

ధర్మ గ్రంథాల వలన తలకు పట్టి లౌకికం ఎరుగని చాందస యువకుడు 'సారె గదిలో' చేసిన వెర్రి చేష్టలు నవ్వు పుట్టిస్తాయి. బావ మరిది, స్నేహితుడు రమణారావు నాటకమాడి, ఛాందసునికి పక్కతాళం వేసి, భార్యపై నమ్మకం కలుగజేసి, ఆ సంసారాన్ని చక్కబరుస్తారు యీ నాటికలో.

'కిర్రుగానుగ'లో పూర్వాచారులైన అత్తవారింట్లో ఇంగ్లీషు చదువుకొన్న అల్లుడు, పట్టణాల్లో, రౌడీలు విద్యార్థులవలె 'కిర్,' 'టెంకలు' బ్రూట్సు అంటూ విచిత్రమగు భాష మాటాడుతాడు. అత్తింటివారు అల్లునికి పిచ్చెక్కినదని వైద్యుని సలహాపై మంచానికి కట్టి, మంగలిని పిలిపించి బుర్ర గొరిగించటానికి సిద్ధమౌతారు.

'దొంగాటకం'. ఊళ్ళో జరుగుచున్న దొంగతనాలు పట్టుకోడానికి బయలుదేరిన మునసబు నాయకుడు, భార్య బలవంతాన యింట్లో వుండి పోతాడు. ఇంట ప్రవేశించిన దొంగకు జంకి సర్వస్వము అప్పజెప్పుటతో, ప్రదర్శించే పౌరుషమంతా పై దాబునరిగా బయట పడుతుంది. దొంగ ఆటలు దొంగగాక, దొంగవేషం వేసిన బావమరిది ఆగుటచే ముప్పు తప్పుతుంది.

'ప్రహ్లాద', గ్రామ్య, గ్రాంధిక భాషా వివాదం నాటికగా వ్రాయబడింది. గ్రాంధిక వాదుల వల్ల ప్రజలు పొందే అవస్థ ప్రహ్లాద పాత్రలో చక్కగా పోషింపబడింది.

'అవకృతి', ఆస్తి పోగొట్టుకొని కంట్రాక్టు నాటకాల్లో తిరుగుతూన్న భర్త యింటికి చేరి కాన్పు ఎరుగడై తనకు సంతోషం సమకూర్చు లేదని గొణగడం, చిన్న తగవు, చివరకు సర్దుకొని మళ్ళీ సంసార జీవనం సాగించడం. ఈ నాటికలోని కథావస్తువు.

అన్నియు హాస్యరసం కలిగి, చదువరులకు కాలక్షేపం, మనో విశ్రాంతి కలుగజేయు 'హాస సాహిత్యానికి' చెందిన ఏకాంక నాటికలు.

—మ. చం.

కామ్రేడ్ లెనిన్

ప్రచురణ: ఆర్థిక—రాజకీయ విజ్ఞాన పరిషత్తు, కాకినాడ, క్రౌన్ సైజులో 43 పేజీలు, వెల 0-2-0.

ఈ కరపత్రం, కామ్రేడ్ లెనిన్‌ని గురించి స్టాలిన్ యిచ్చిన రెండు ఉపన్యాసాలకూ, "ప్రవదా" పత్రికలో లెనిన్‌ని గురించి అతడు వ్రాసిన వ్యాసానికి, తర్జుమా. ఎడతెగని కార్యదీక్ష: నిరాడంబర జీవితం; బలవత్తరమైన తార్కిక శక్తి: అసమానమైన ఆత్మ విశ్వాసం: జంకూ గొంకూ లేని నాయకత్వం; పార్టీ సిద్ధాంతాల యెడల అఖండ భక్తి; ప్రజా సామాన్యంలో అంతులేని నమ్మకం—మొదలైన లక్షణాలు ఏ విధంగా లెనిన్‌ని ప్రపంచ విప్లవ నాయకుల్లో అగ్రగణ్యునిగా చేశాయో స్టాలిన్ స్పష్టంగాను, ఉదాహరణలతోను, నిరూపించాడు. విప్లవ కెరటాలలో లెనిన్ చేపవలె ఈదేవాడట!

ఈ కరపత్రం చదవటానికి ఒక్క అరగంట కంటే ఎక్కువ కాలం పట్టదు. కాని ఈ అర గంటలోనూ నేర్చుకొనే పాఠాలు మాత్రం జీవితాంతం వరకూ మరపురావు. ముఖ్యంగా, ప్రజా ఉద్యమాలలో పనిచేసే ప్రతి వ్యక్తి దీన్ని చదివి తీరాలి. సులభమైన వాక్యాలు, సౌమ్యమైన తర్జుమా, ఉన్నతమైన భావాలు.

ఒకటి రెండు తర్జుమా దోషాలు మాత్రం ఉన్నాయి. యు. యస్. యస్. ఆర్. అంటే, యునైటెడ్ సోవియట్ సోషలిస్టు రష్యాకాదు: యూనియన్ ఆఫ్ సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్కు. Opportunists (అపర్చ్యూనిస్టులు) అంటే లోక వీకుడుగాళ్లు అనడం బాగా లేదు.

లెనిన్ ఒకానొకప్పుడు రష్యా కమ్యూనిస్టు పార్టీకి కార్యదర్శి అని వ్రాశారు. ఇది సరికాదు. విప్లవం జరిగిన తరువాత సోవియట్ యూనియన్‌కు అతడు పీపుల్సు కమిస్సారియట్ అధ్యక్షుడు.

—కం. స.

గోభూమి

రచయిత: నాగేశ్వరరావు. ఫుల్‌స్కేప్ క్వార్టర్ సైజున 64 పేజీలు. గ్లేజు కాగితం. వెల నాల్గణాలు—పుస్తకాలకు కిసాన్ ప్రెస్, 23 స్ట్రింగర్ స్ట్రీట్ మద్రాసు అని వ్రాయాలి.

*

"గోభూమి" రచయిత చిట్టి తమ్ముని కంఠం మీదుపడింది. భారతీదేవిగారు "అక్షతలు" వల్లారు. కూర్పు క్రొత్త పక్కీలో అందంగా ఉంది. సచిత్రం కూడా.

*

శైలి

గీతాలన్నీ సాఫీగా నడుస్తున్నాయి. మెంకి పాటల్లాగ. నోటికి తిరగని పదజాలాలతో, గారడీలు చేసే గీతాలు ఈ రోజుల్లో అనవసరం. మచ్చుకి

> "కోడి కూయంగానె
> కాడి మెడపైనేని
> ములుగఱ్ఱ చేబూని
> ముందు నెత్తినబెట్టి
> పొడాము పదముందె
> పదుగులెత్తాము"

అనే గీతం ఎంతో మార్దవంగా నడుస్తోంది. అయితే ప్రథమ ప్రయత్నం అవడంచేతనో, పూర్వవాసనలు ఇంకా వదలకపోవడం వల్లనో అక్కడక్కడా "పాతకొత్తల కలయిక" ఉంది. ఉదాహరణకి:

> "పంటపోతే పోని
> పొలము మెక్కుదు;
> ప్రభువు రాస్తేరాని
> పొడుగు పట్నివ్వను;"

ఇక్కడ ప్రభువు అనేదానికన్న 'పెబువు' అంటే ఎంత బాగుండేది?

ఇంకోచోట:

> "పదములె పాడావు
> పగలెల్ల పనిచేసి;
> గుటకరేముక సీవు
> గృహమును చేరావే"

ఇక్కడ 'గృహమును' అనే పదానికన్న 'కొంప' అంటే ఎంత చక్కగా ఉండేది?

మరోచోట:

> "సద్దిపిడతను దింపి
> 'చంక 'చిలుకల' నెత్తి
> సంతోషపెట్టావా
> సంతృప్తి పఱచావా"

పై రెండు పదాలకు, క్రింద రెండు పదాలకు ఎంత వ్యత్యాసం? కాని హృదయం గమమైన సరళగీతాలు లేకపోలేదు.

ఉదాహరణకు:

> "పొగల స్తమానము
> పొలములో పనిసేసి
> మంద మందగ మీరు ముందుపోతుంటే
> మురిసి మురిసి నేను మెల్లగొచ్చాను"

విషయం

సోషలిస్టు భావాలతో నిండిన కవి, పశువులచేత 'వర్గ కలహాన్ని' చూపించి పల్కించుతాడు.

> "పాలున్న పదినెల్లు
> పితికారు
> పిండారు
> పీల్చేసి
> పీనుగనె చేశారు."

అనీ;

> మనవారి పస్తుంచి
> పగవారి సెండాక
> మృష్టాన్నముల మనము
> మేపుతుండాలి?

అనీ; సామ్రాజ్య తత్వాన్ని ఖండిస్తాడు.

"మమ్మెదిరి చూడండి ఏమి చేస్తారో"

అని పౌరుషం ఎక్కిస్తాడు.

> "యజమాను లెగ్గాలి మిల్లు మనకొచ్చి
> భూస్వామి పోవాలె భూమి మనకిచ్చి
> కారితమ్ముడు పదవి, భూదేవి నారి
> తోక ముడుచుకు తెల్లకట్టురు
> తరలిపోవలె తెల్లజాతులు"

అని జమీందారీ, కేపిటలిస్టు, సామ్రాజ్యవాదాలు నశించాలని కోరతాడు.

రచయిత సోషలిస్టు భావాలకు సంతసించాల్సిందే. కాని ఇంకా ఈ పుస్తకంలో 'ధర్మ తమ్ములు, గోమాతలు, పశురాజాలు, కామధేనువులు, పైపెచ్చు భూదేవి" ఉన్నాయి. ప్రకృతినే జయించి, శాస్త్రరీత్యా (సైంటిఫిక్‌గా) సమాజ నిర్మాణాన్ని కోరే సోషలిస్టులు "భూదేవి అనీ, గోమాత" అనీ పాతదేవుళ్ళ పట్టుకొని వ్రేలాడరు. 'సంకురాత్రి, శివరాత్రి' వంటి సందర్భాలకు, వాస్తవిక జీవితాన్ని మరపించే పండుగలకు బూర్జువా రచయితలవలె మురిసిపోరు.

> "కష్టజీవులా కడుపులగొట్టి
> కార్మికుల నెల్లర కాల్చివేసితు
> రాక్షసరీతిని రాజ్యాలేలెడి
> క్రూర మానసుల కూల్చివేయక
> నిదురించెనె మన భూదేవి"

అని భూదేవిపైన భారం వేసేవరకు వెళ్లాడు రచయిత.

సోషలిస్టులు రియలిస్టు సాహిత్యంలో కోరేది, ఒక్క సంఘంలోని లోపాలు చూపించడమే కాదు. దానికి మందుకూడా చూపాలి. రష్యన్ సాహిత్యంలో టాల్‌స్టాయ్ రచనలో కూడ రష్యన్ రైతు దుర్భర జీవితాన్ని చూపించాడు కాని ఆలోపాలను సవరించడానికి క్రీస్తుపైన ఆధార పడ్డాడు. అట్టి స్థితికే మన రచయితా వచ్చాడు. అది ఆయన లోపం కాదు. మన సంఘంలోని విభిన్న ప్రకృతులే (Contradictions) ఆయన రచనలో కూడ ప్రదర్శించ బడ్డాయి. సోషలిస్టు సమాజం నెలకొల్ప బడందే సోషలిస్టు నిర్మాణ సాహిత్యాన్ని ఊహించలేము. కాని సోషలిస్టు విప్లవానికి దోహదమిచ్చే సాహిత్యాన్ని సృష్టించవచ్చు. అలాంటిదానికే ప్రయత్నించారు నాగేశ్వరరావుగారు పూర్తిగా సఫలీకృతులు కాకపోయినా.

భారతీ దేవిగారు అక్షతలలో ఈ కావ్యాన్ని గురించి "ఆ (రష్యా) కార్మిక కర్షక రాజ్యపు సాహిత్యాన్ని పోటీలో మించు స్వాతంత్ర్య ధార సంయుతమైన యీ గోభూమి" .... అని అన్నారు.

ఇది చాల అతిశయోక్తియని చెప్పక తప్పదు కాని ఒక క్రొత్త పంథా తొక్కేటప్పుడు సాధక బాధకాలు సహజం. కాబట్టి, రైతుల గోడు చిన్నిచిన్ని తేలికపదాలలో గీతాలలో అల్లబడి 'ప్రొలిటేరియన్ కవిత్వానికి' చేరువకు వచ్చిన 'గోభూమి'కి స్వాగతం. ఇది ఆంధ్రులందరికీ ఆదరణీయం.

— టి. వి. ఆర్.

'రాను. నాకిక్కడే బాగుంది.'

'ఇంకా స్త సారా త్రాగుతావా'

"తాగుతాను." అని అతను చంద్రముఖి మెడ వాలు వేసుకుని—"ఎవరు బాబూ నువ్వు, నా కింత ముఖ్య మిత్రుడివి" అన్నాడు.

చంద్రముఖి కళ్ళ వెంట నీరు కార నారంభించింది. దేవదాసు ఆమె మెడ పట్టుకుని తూలుతూ ఎలాగో చాలా ప్రయాస మీద లేచి నిల బడి చంద్రముఖి ముఖం వంక చూసి—"వహ్వా: భలే నాణ్యమైన నరు కోటు దేవదాసు" అన్నాడు.

చంద్రముఖికి ఏడుపులో కూడా నవ్వు వచ్చింది.

"అఁ, భలే నాణ్యమైన సరుకు: సరే, నా భుజం మీద చెయ్యి వేసి ఇంకా స్త మాసం నడువు. బండి కావాలి కామా?" అన్నది.

"ఎందుకు కావద్దూ" అని దేవదాసు దోవను నడుస్తూ—"నువ్వు నన్ను ఎరుగుదువా, సుందరీ:"అని పట్టుకుపోయిన గొంతుతో అడిగాడు.

"ఎరుగుదును" అన్నది చంద్రముఖి.

"అంతా నన్ను మరచిపోయిరి. ఇక నువ్వే మిగిలావ్" అన్నాడు దేవదాసు పాడుతూ.

తర్వాత చంద్రముఖి ఆధారంతో బండి ఎక్కి ఇంటికి చేరాడు. వాకిట దగ్గర నిలబడి జేబులో చెయ్యి పెట్టి—"సుందరీ: దోవలో ఉన్న వాణ్ణి పట్టుకొచ్చావు కాని జేబులో దమ్మిడీ కూడా లేదు:" అన్నాడు.

చంద్రముఖి మాట్లాడకుండా లోపలికి లాక్కొచ్చి మంచం మీద పండుకోబెట్టి నిద్రపొమ్మని చెప్పింది.

దేవదాసు పట్టుకుపోయిన గొంతుతో—"ఇంకా వేరే ఆశ లేమైనా ఉన్నాయా ఏమిటి: నేను ముందుగానే చెప్పాను—జేబు ఖాళీ, లాభం లేదని—తెలిసిందా, సుందరీ:" అన్నాడు.

సుందరి తెలుసుకుని—"రేపు ఇద్దరుగానిలే:" అన్నది.

"అంత నమ్మకం మంచిది కాదు. ఏమి కావాలో స్పష్టంగా చెప్పు" అన్నాడు దేవదాసు.

"రేపు వింటురు గాని" అని చంద్రముఖి పక్క గదిలోకి వెళ్ళిపోయింది.

దేవదాసుకు నిద్ర తెలిసేవరకు చాలా ప్రొద్దు ఎక్కింది. గదిలో ఎవ్వరూ లేరు—చంద్రముఖి స్నానం చేసి వంట చేస్తూ ఉన్నది. దేవదాసు ఒకమాటు గది అంతా పరికించాడు. ఒక్క వస్తువును కూడా అతను గుర్తించలేకపోయాడు. క్రిందటి రాత్రి సంగతులు కూడా అతని కేమీ జ్ఞాపకం లేవు: ఎవరో మనస్ఫూర్తిగా చేసిన పరిచర్య మాత్రం జ్ఞాపకం ఉన్నది—ఎవరో అతన్ని మహా ప్రేమతో తీసుకు వచ్చి నిద్ర పుచ్చటం లీలగా తోస్తున్నది.

ఇంతలో చంద్రముఖి గదిలోకి వచ్చింది. అలంకరణలో రాత్రికి ఇప్పటికీ ఆమెలో చాలా మార్పు కనిపించింది. నగ లేమీ తీసివేయలేదు: కాని తల దువ్వలేదు. అద్దకం చీరె కట్టలేదు. తాంబూలం వేయ లేదు. మామూలు సాదా చీరె కట్టుకున్నది. దేవదాసు ఆమె ముఖం వంక చూసి నవ్వి—"నిన్న నువ్వు నన్ను ఎక్కడ నుంచి దొచుకొచ్చావు:" అని అడిగాడు.

"దోచుకు రాలేదు. దోవలో పడి ఉంటే ఎత్తుకు వచ్చాను."

దేవదాసు గంభీరంగా—"సరే, ఎలాగైతే నేం తెచ్చావు. కాని, ఏమిటి మళ్ళీ ఈ వేషం: ఒంటిమీద నగలు పెట్టటం లేదు. ఎవరిచ్చారు:" అని అడిగాడు.

చంద్రముఖి దేవదాసు ముఖం వంక తీక్షణంగా చూసి— "మళ్ళీ:" అన్నది.

దేవదాసు నవ్వుతూ—"కాదు—అది కాదు. కొత్త వేషం అడితే తప్పా: ఎప్పు డొచ్చావు:"

"నెలా పదిహేను రోజు లైంది."

దేవదాసు మనస్సులో లెక్క వేసుకొని—"మా ఇంటి దగ్గర నుంచి ఇటే వచ్చావా:" అన్నాడు. చంద్రముఖికి ఆశ్చర్యం కలిగించింది.

"మీ ఇంటికి వెళ్ళానని ఎలా తెలుసుకున్నారు:"

"నువ్వెళ్ళిన రెండు రోజులకు నేను ఇంటికి వెళ్ళాను. నిన్ను మా పదినె దగ్గరికి తీసుకు వెళ్ళిన దాసీ, మున్ను ఆశ్వత్థపురం నుంచి పక్కన స్త్రీ ఒకతె వచ్చిందని చెప్పింది. ఇంక తెలుసుకోటం ఏమి కష్టం: సరేకాని ఇన్ని నగలు ఎందుకు చేయించావు:"

"చేయించ లేదు. ఇవన్నీ గిల్టువి. కలకత్తా వచ్చి కొన్నాను. చూడండి, మళ్ళీ మీ మూలాన ఎంత ఖర్చుపెట్టవలసి వచ్చిందో: అంతకూ మీరు నన్ను గుర్తించనే లేకపోయారు:"

దేవదాసు పక పక నవ్వి— "బొత్తిగా గుర్తించలేదు: కాని నీ పరిచర్య మాత్రం గుర్తించాను. చంద్రముఖి తప్ప నా కింత పరిచర్య ఎవరు చేస్తారని చాలా సార్లు అనుకున్నాను."

చంద్రముఖి ఆనందం పట్టలేక ఏడవా లనుకున్నది. కొంచెం సేపు మౌనంగా ఉండి—"మీరు నన్ను పూర్వం మాదిరిగా అసహ్యించుకోవటం లేదు కదూ:" అని అన్నది.

"లేదు. పైగా ప్రేమిస్తున్నాను."

మధ్యాహ్నం దేవదాసు స్నానం చేసేటప్పుడు, అతని పొట్ట మీద ప్లానలు గుడ్డ కట్టి ఉండటం చూసి, చంద్రముఖి భయపడుతూ— "అదేమిటి: ప్లానలు కట్టా రెందుకు:" అని అడిగింది.

"నీకెంత ఆదుర్దా ఎందుకు: కడుపులో కొంచెం నొప్పిగా ఉన్నది."

చంద్రముఖి తల వాచుకుని—"కొంప ముంచి లివరు జబ్బు కాదు గదా:" అన్నది.

"అలాగే కనపడుతున్నది, చంద్రముఖీ:" అన్నాడు దేవదాసు.

ఆరోజునే డాక్టరు వచ్చి చాలాసేపు పరీక్షించి ఈ సందేహమే వెలబుచ్చాడు. మందిచ్చి చాలా జాగ్రత్తగా ఉండకపోతే ప్రమాదం చేయవచ్చని హెచ్చరించాడు. దీన్ని అర్థం ఇద్దరూ గ్రహించారు: దేవదాసు ఇంటకు కబురుచేసి ధర్మదాసును పిలిపించాడు: చికిత్సకోసం డబ్బుకూడా తెప్పించాడు. రెండు రోజు లిలా గడిచినవి. మూడోనాడు దేవదాసుకు జ్వరం తగిలింది. చంద్రముఖిని పిలిచి—"మంచి అదనులో వచ్చాను. లేకపోతే నిన్ను చూసేవాణ్ణి కాను" అన్నాడు.

చంద్రముఖి కళ్లు తుడుచుకుని ప్రాణాలు ఒడ్డి సేవ చేయ నారంభించింది. 'వారి అవసరానికి అక్కరకు వస్తానని అనుకోలేదు—దేవదాసుకు ఆరోగ్యం కలిగించు:"అని భగవంతుని ఉద్దేశించి ప్రార్థించినది. దేవదాసు ఒక మాసంకంటే ఎక్కువే మంచంలో ఉన్నాడు. తర్వాత నెమ్మదిగా అతని జబ్బు తిరుగు ముఖం పెట్టింది—ప్రమాద స్థితికి తీసుకు రాలేదు.

ఒకనాడు దేవదాసు చంద్రముఖితో—"చంద్రముఖీ: నీ పేరు చాలా పెద్దది. ఎప్పుడూ పిలవా లంటే చాలా ఇబ్బందిగా ఉన్నది—కొంచెం చిన్నది చేయా లనుకుంటున్నాను" అన్నాడు.

"మంచిదేగా" అన్నది చంద్రముఖి.

"అయితే, ఇవ్వాళ నుంచి నేను నిన్ను 'అమ్మీ' అని పిలుస్తాను."

చంద్రముఖి నవ్వి—"అలాగే పిలవండి. కాని పిలుపుకి అర్థముండాలిగా:" అన్నది.

"అన్ని మాటలకూ అర్థ ముంటుందా: అది నా అభిలాష."

"అంత అభిలాషగా ఉంటే పిలవండి. కాని ఆ అభిలాష ఎందుకో చెప్పుతారా:"

"ఉహుఁ. అది నువ్వెప్పుడూ అడగకూడదు."

"అలాగే, అడగనులెండి." అని చంద్రముఖి ముఖం చాటుచేసుకున్నది.

దేవదాసు చాలాసేపు మాట్లాడకుండా ఉండి, అకస్మాత్తుగా—"సరే, అమ్మీ: నువ్వు నా కెవ్వరవని ఇంత ఇంత ప్రాణ ప్రదంగా సేవ చేస్తున్నావు:" అని గంభీరంగా అడిగాడు.

చంద్రముఖి కొత్త పెళ్ళికూతురు కాదు: వాక్పటుత్వంలేని బాలికా కాదు. దేవదాసు ముఖంవంక రెప్ప వాల్చకుండా, శాంతంగా చూస్తూ—"మీరే నా సర్వస్వం—అది ఇంతవరకు మీరు తెలుసుకోనేలేదా:" అన్నది స్నేహ గద్గద స్వరంతో.

దేవదాసు గోడవంక దృష్టి మరల్చి మెల్లగా—"తెలుసుకున్నాను. కాని నాకిది ఏమీ ఆనందం కలిగించటంలేదు. పార్వతిని నే నెంత ప్రేమించేవాడిని: ఆమె నన్నెంత ప్రేమించేది. అయినా ఎన్ని చిక్కులు: అనేక కష్టాలు అనుభవించిన మీదట ఇక ఈ ఉచ్చుల్లో కాలు పెట్టకూడదని స్థిరపరచుకొన్నాను: నా ఇష్టంతో పెట్టనూలేదు. కాని నువ్విలా

దేవదాసు

శరత్ బాబు

అనువాదం

ఎందుకు చేశావు: బలవంతాన నన్ను ... ఊరుకుని—"అమ్మీ: నన్ను ప్రేమి... కష్టాల పాలవుతావు:" అన్నాడు.

చంద్రముఖి చెరుగుతో ముఖం ... కూర్చున్నది. దేవదాసు మరల మెల్లి...

"మీ ఇద్దరిలో ఎంత భేదమున్న... ఎంత ఉద్ధృతం, ఎంత అభిమానం: ... నిగ్రహం. ఆమెలో ఎంత మాత్రం ... శక్తి: ఆమెకు ఎంత కీర్తి: నీకెంత ... వారే: ఇక నిన్ను అందరూ అసహ్యిం... ప్రేమిస్తున్నాను: ఎందుకు ప్రేమించను... చెప్ప నారంభించాడు: "పాప పుణ్యా... శిక్ష విధిస్తాదో నాకు తెలియదుగాని... మిద్దరం కలుసుకోవటం సంభవిస్తే, ...

చంద్రముఖి లోలోపల హృదయ... "ఏ జన్మలోనైనా, ఎప్పటికైనా ఈ ... నాకి వరమే అనుగ్రహించు, భగవంత... స్సులో ప్రార్థించింది.

* *

రెండు మాసాలు గడచినవి. దే... కాని ఇంకా వంట్లో పుంజుకోలేదు. ... చెప్పాడు. రేపు ధర్మదాసును వెంట ...

"చ ... సా ..."

అనువా...దం

"మీకు ఎలానూ ఒక దాసీ కావాలి: నన్ను వెంట రానివ్వండి." అని చంద్రముఖి పట్టు పట్టింది.

దేవదాసు ఒప్పుకోలేదు:—"... నేను అంత సిగ్గు విడవలేను." అన్నాడు.

చంద్రముఖి ఇక మాట్లాడలేదు: ... ఆమె తెలివి తక్కువది కాదు. ఈ మాటలోని అర్థం సహజంగానే గ్ర...హించింది. ఆమెకు ఈప్రపంచంలో మిగతావి ఎన్ని ఉన్నా గౌరవం మా...ంలేదు. ఆమె వెంట ఉంటే, దేవదాసు సుఖపడతాడు కాని సన్మానం పొందలేడు. చంద్రముఖి కాసేపు మౌనంగా ఉండి, కళ్ల తుడుచుకుని ... "మళ్ళీ మిమ్మల్ని ఎప్పుడు చూడగలను:" అని అడిగింది.

"చెప్పలేను. కాని నిన్ను మా... ...ం నేను బ్రతికుండగా మరచిపోను. నిన్ను చూడాలనే దాహం నా కెప్పుడూ ... చల్లారదు."

చంద్రముఖి అతనికి నమస్క...రించి ఎడంగా పోయి—"నాకిదే పదివేలు. ఇంతకంటె నేనుక్కువ ఆశ...పను." అని మెల్లగా అనుకున్నది.

వెళ్ళేటప్పుడు దేవదాసు ఇంకా రెండు వేల రూపాయలు చంద్రముఖి చేతిలో పెట్టి—"దాచుకో. ...న్న శరీరాన్ని నమ్మకూడదు. చివ...రకు నువ్వు ఎటూ కాకుండా పోతా...మో" అన్నాడు. చంద్రముఖి ఇది కూడా గ్రహించి డబ్బు తీసుకున్...ది. తర్వాత కళ్లు తుడుచుకుని—"మీరు ... నా ఒక ప్రశ్నకు జవాబు చెప్పి పో...రా:" అని అడిగింది.

"ఏమిటి:" అన్నాడు దేవదాసు చంద్రముఖి వంక చూస్తూ.

"మీ ఒంట్లో చెడు జబ్బులు ప్రవేశించా యని మీ వదినె చెప్పింది. నిజమేనా:"

ప్రశ్న విని దేవదాసు చాలా వ్యథ పడ్డాడు—"వదినె ఏదైనా చెప్పుతుంది: కాని ఉంటే నీకు తెలియనా: ఒక్క విషయంలో నువ్వు పార్వతి కంటే మిగులు."

"బ్రతికాను." అని చంద్రముఖి ఇంకో మారు కళ్ల తుడుచుకుని—"అయినా మీరు కొంచెం జాగ్రత్తగా ఉండండి. అసలే మీ వంట్లో బాగా లేదు. ఎప్పుడన్నా పొరపడతా రేమో:" అన్నది.

దేవదాసు జవాబుగా నవ్వాడు. మాట్లాడలేదు.

"ఇంకో భిక్ష—ఒంట్లో ఏమాత్రం బాగా ఉండక పోయినా నాకు కబురు చేస్తానని మాట ఇవ్వండి."

దేవదాసు చంద్రముఖి వంక చూస్తూ, తల తిప్పి —"ఎందుకు చేయను అమ్మీ:" అన్నాడు.

చంద్రముఖి ఇంకోమాటు నమస్కరించి ఏడుస్తూ ఇంట్లోకి వెళ్లింది.

౧౩

క్రలకత్తా వదలిన తర్వాత దేవదాసు కొన్నాళ్లు అలహాబాదులో ఉన్నాడు. అక్కడ ఉంటూ ఉండగా ఒకనాడు చంద్రముఖికి ఇలా ఉత్తరము వ్రాశాడు:

"అమ్మీ: ఇక నెపుడూ ఎవ్వరినీ ప్రేమించ కూడదని నిశ్చయించుకున్నాను. ప్రేమించి ఉత్త చేతులతో తిరిగి రావటం ఎవరికైనా చాలా బాధిస్తుంది. ఆ పైన నాదేనని ప్రేమించ బోవటంకంటే గొప్ప వంచన ఈ ప్రపంచంలో మరొకటి లేదు."

చంద్రముఖి దీనికి ఏమి జవాబు రాసిందో మనకు అనవసరం. కాని చంద్రముఖిని ఇక్కడకు పిలిస్తే బాగుంటుందని దేవదాసు అప్పు డప్పుడు అనుకుంటూ ఉండే వాడు. మళ్ళీ పార్వతికి తెలుస్తుందేమో: అని భయపడుతూ ఉండేవాడు.

ఇలా ఒకమాటు చంద్రముఖీ, మరోమాటు పార్వతీ,అతని హృదయ రాజ్యంలో నివసిస్తూ ఉండేవారు. ఎప్పుడన్నా వారిద్దరి ముఖాలూ—వారికి ఎంతో స్నేహ మున్నదన్నట్టుగా—అతని హృదయ పటం మీద దగ్గర దగ్గరగా అంకిత మయ్యేవి: కలుసుకు పోయేవి. ఒక్కొక్కప్పుడు దేవదాసుకు వారిద్దరు నిద్రపోతున్నారా, అని అనిపించేది. ఆ సమయంలో అతని హృదయం శూన్యంగా ఉండేది: నీరసంగా ఉండేది. ఏదో ఒక జీవం లేని అసంతృప్తి మిథ్యాప్రతిధ్వనివలె అతని మనస్సులో తిరుగుతూ ఉండేది.

దేవదాసు అక్కడి నుంచి లాహోరు బయలుదేరాడు: చున్నీలాలు అక్కడనే ఉద్యోగం చేస్తున్నాడు: అతను ఉండేచోటు తెలుసుకుని ఇంటికి వెళ్ళాడు. చాలా కాల మైనాక మిత్రులు ఒకరి నొకరు చూచుకుని సిగ్గు పడ్డారు: సంతోషపడ్డారు. మళ్ళీ దేవదాసు సురాదేవిని ఆరాధించాడు.

దేవదాసుకు చంద్రముఖి మద్యం అంటుకో వద్దని హెచ్చరించిన సంగతి జ్ఞాపకం వచ్చేది. ఆమె ఎంత తెలివి కలది, ఎంత ధైర్యం కలది: అని అతను అనుకునేవాడు. పార్వతి ఇప్పుడు నిద్రపోతున్నది :ఆరిపోయే ముందు దీపం మాదిరిగా ఎప్పుడన్నా భగ్గున వెలిగేది.

మధ మధ్య దేవదాసుకు జబ్బు చేస్తున్నది: పొట్టలో నొప్పిగా ఉన్నట్టు ఉండేది. ఒక ధర్మదాసు ఏడుస్తూ—"మీకు మళ్ళీ జబ్బు చేస్తుంది: ఎక్కడకన్నా వెళ్లదాము పదండి బాబుగారూ:" అన్నాడు.

దేవదాసు అన్యమనస్కంగా—"అలాగే వెళ్దాము" అన్నాడు.

దేవదాసు బసలో ఉండగా మద్యం తాగేవాడుకాడు. ఎప్పుడయినా చున్నీలాలు వస్తే తాగేవాడు: లేకపోతే బయటకు వెళ్ళి పోయేవాడు. తెల్లవారుతూ ఉండగా బసకు వచ్చేవాడు: ఒకో రోజున వచ్చేవాడుకాడు. ఇవ్వాళక్కు రెండు రోజులనుంచి ఇంటికి రాలేదు. ధర్మదాసు ఈ రెండు రోజులు అన్నం నీరూ ఎరగడు: ఏడుస్తూనే ఉన్నాడు. మూడోనాడు దేవదాసు పుట్టెడు జ్వరంతో ఇంటికి వచ్చాడు. ఆ పడక పడక కొన్నాళ్లపాటు లేవలేదు. ముగ్గురు నాలుగురు డాక్టర్లువచ్చి చికిత్స చేయ నారంభించారు.

"అమ్మగారికి కబురు చేయనా, బాబూ" అని ధర్మదాసు అడిగాడు. తల్లి కాశీలో ఉంటున్నది.

"వద్దు ధర్మా: నేను ఈ స్థితిలో తల్లికి ముఖం ఎలా చూపించగలను:" అన్నాడు.

"రోగాలూ కష్టాలూ అందరికీ వస్తాయి. ఇలాంటి ఆపదలోకూడా తల్లికి తెలియకుండా ఉండటమా: మీరు విడియపడకండి బాబుగారూ, కాశీ వెళ్దాము."

దేవదాసు ముఖం తిప్పుకుని—"ఇప్పుడు కాదులే ధర్మా, నయమయినాక చూసుకుందాం." అన్నాడు.

ధర్మదాసు ఒక మాటు చంద్రముఖిని జ్ఞాపకం చేద్దామా అనుకున్నాడు. కాని అతనికి చంద్రముఖి అంటే అసహ్యం. అంచేత ఆ పేరు ఎత్తలేదు.

దేవదాసుకూడా ఈ సంగతి చాలా సార్లు అనుకున్నాడు. కాని బయటపెట్టటానికి ఇష్టంలేదు. అందుకని ఈ ఊసు ఎవ్వరూ తేలేదు. తర్వాత దేవదాసుకు నెమ్మదిగా ఆరోగ్యంకలిగింది. ఒకనాడు ధర్మదాసుతో "ధర్మా, ఎక్కడకన్నా మళ్ళీ వెళ్దామా:" అన్నాడు.

"ఎక్కడకు వెళ్ళినా లాభంలేదు బాబూ: ఇంటికన్నాతల్లిగారి దగ్గరకన్నా వెళ్దాము పదండి." అన్నాడు ధర్మదాసు.

సామానంత కట్టి చున్నీలాలు దగ్గర సెలవు తీసుకుని దేవదాసు మళ్ళీ అలహాబాదు వచ్చాడు. ఒంట్లో బాగా ఆరోగ్యంగానే ఉన్నది. ఇక్కడ కొన్నాళ్ళు గడిపినాక—"ధర్మా, ఏదన్నా కొత్త చోటుకు పోకూడదా: బొంబాయి నే నెప్పుడూ చూడలేదు వెళ్దామా:" అన్నాడు, ధర్మదాసుతో.

తనకు ఇష్టం లేకపోయినా, దేవదాసు పట్టుదలచూసి, ధర్మదాసు ఒప్పు కున్నాడు. అది జ్యేష్ఠ మాసం. బొంబాయిలో ఎండలు అంత విశేషంగాలేవు. దేవదాసు ఇక్కడకు వచ్చినాక బాగుపడ్డాడు. కొన్నాళ్ళు గడచినాక ధర్మదాసు—"ఇక ఇంటికి వెళ్ళకూడదా బాబూ:" అని దేవదాసును అడిగాడు.

"ఇప్పుడు వద్దు. నా కిక్కడే బాగుంది, కొన్నాళ్ళపాటు ఉంటాను." అన్నాడు దేవదాసు.

* * * *

ఒక సంవత్సరం గడిచింది. భాద్రపద మాసంలో ఒకనాటి ఉద...యాన దేవదాసు ధర్మదాసు భుజంమీద భారంవేసి బొంబాయిలోని ఒక ఆసుపత్రినుంచి బసకు తిరిగి వచ్చాడు.

"ఇప్పుడైనా అమ్మ దగ్గరకి పోవటం మంచిదను కుంటాను బాబూ:" అన్నాడు ధర్మదాసు.

దేవదాసు కళ్ళల్లో నీరు తిరిగింది. కొన్నాళ్ళ నుంచి అతనికి ఎప్పుడూ తల్లే జ్ఞాపకం వస్తున్నది. ఆస్పత్రిలో పండుకుని అత నెప్పుడూ—"ఈ ప్రపంచంలో నాకు అందరూ ఉండి కూడా ఎవ్వరూ లేరు: తల్లి ఉన్నది, అన్న ఉన్నాడు, సోదరికంటె కూడా ముఖ్యమైన పార్వతి ఉన్నది—చంద్రముఖి ఉన్నది. అందరూ ఉన్నారు. కాని, నేనే ఎవరికీ కాను:" అని అనుకుంటూ ఉండేవాడు.

"అయితే తల్లి దగ్గరకే పోవటం స్థిరపరిచారా బాబూ:" అన్నాడు ధర్మదాసు ఏడుస్తూ. దేవదాసు ముఖం చాటు చేసుకుని కళ్ళు తుడుచుకున్నాడు.

"లేదు ధర్మా: తల్లికి ముఖం చూపించాలని లేదు. బహూశా ఆ ఘడియ ఇంకా రాలే దనుకుంటాను."

వృద్ధ ధర్మదాసు వెక్కి వెక్కి ఏడుస్తూ—"ఇంకా తల్లి బ్రతికి ఉందిగా బాబూ:" అన్నాడు.

ఈ మాటలో ఉన్న ధ్వని ఇద్దరూ పూర్తిగా గ్రహించారు.

దేవదాసు స్థితి నానాటికీ తీసికట్టుగా ఉన్నది. ప్లీహమూ కాలేయమూ పొట్టనంతా కమ్మి వేసినవి: ఆ పైన దగ్గూ జ్వరమూ. శరీరం నల్ల బడింది. ఎముకలు లెక్కపెట్ట వచ్చును. కళ్లు పీక్కుపోయినవి—కాని అస్వాభావికమైన తెలుపుతో తళ తళ మెరసిపోతున్నవి. తల వెంట్రుకలు పీచుమాదిరిగా లేచినవి—ప్రయత్నిస్తే లెక్కకూడా పెట్టవచ్చు. వేళ్ళ వంక చూస్తే అసహ్యంకూడా వేస్తున్నది—అసలే, ఎండిపోయి నవిన్నమైన ప్రొదలు...

స్టేషను దగ్గరికి వచ్చినాక—"టిక్కెట్లు ఎక్కడికి తీసుకోమంటారు, బాబూ!" అని ధర్మదాసు అడిగాడు.

దేవదాసు కొంచెం ఆలోచించి—"ముందు ఇంటికి పోదాము పద, తర్వాత ఆలోచించుకోవచ్చు." అన్నాడు.

హుగ్లీకి టిక్కెట్లు తీసుకుని బండిరాగానే ఎక్కారు. ధర్మదాసు, దేవదాసు దగ్గరనే ఉన్నాడు. సాయంకాలానికి కళ్ల మంటలతోపాటు దేవదాసుకు మళ్ళీ జ్వరం వచ్చింది.

"ఇక యింటికి చేరేదాకకూడా నమ్మకంలేదు ధర్మా?" అన్నాడు దేవదాసు.

"అలా అంటారేం బాబూ!" అన్నాడు ధర్మదాసు భయపడుతూ.

దేవదాసు నవ్వు తెచ్చుకోవాలని వృథా ప్రయాసపడి—"మళ్ళీ జ్వరం వచ్చింది, ధర్మా," అన్నాడు.

రైలు కాశీ దాటి ఇంకా కొంత దూరము పోయేవరకూ దేవదాసు ఒళ్ళు తెలియకుండానే పడి ఉన్నాడు. పాట్నా సమీపంలో అతనికి తెలివి వచ్చింది.

"అనుకున్నంత అయింది ధర్మా. అమ్మను చూడటం నిజంగానే పడలేదు!" అన్నాడు దేవదాసు.

"ముందు పాట్నాలో దిగండి బాబూ. ఎవరన్నా డాక్టరుకి చూపిద్దాం"

"ఇక్కడ వద్దు ధర్మా. ముందు ఇంటికి పోదాముపద."

బండి 'పాండువా' స్టేషనుకు వచ్చే వరకు తెల్లవారింది. రాత్రంతా వర్షం కురిసి ఇప్పుడే వెలసిన లక్షణాలు కనపడుతున్నవి. దేవదాసు లేచి నిలబడ్డాడు. ధర్మదాసు ఇంకా నిద్రపోతూ ఉన్నాడు. దేవదాసు నెమ్మదిగా అతని ముఖాన చెయ్యి పెట్టాడు. కాని అతన్ని లేపటానికి బిడియపడి మెల్లగా తలుపుతెరచి బండి దిగాడు. నిద్రిస్తూ ఉన్న ధర్మదాసుతో సహా బండి ముందుకు సాగింది.

వణుకుతూ వణుకుతూ దేవదాసు స్టేషనుదాటి, ఒక గుర్రపువాణ్ణి పిలిచి—"హాతీపోతాకు బండి కడతావా?" అనిఅడిగాడు.

వాడొక మాటు దేవదాసు ముఖంవంక చూసి, కాసేపు దిక్కులు పరికించి—"రాస్తా మంచిదికాదు బాబూ. వర్షా కాలంలో గుర్రపుబండి అక్కడికి పోలేదు." అన్నాడు.

దేవదాసు ఉద్విగ్నుడై—"పల్లకీ దొరుకుతుందా?" అని అడిగాడు.

"దొరకదు బాబూ!"

అయితే ఇక పోవటం పడదా? అనే సందేహంతో దేవదాసు కూర్చొబడినాడు. అతని ముఖం మీద, అంతిమ చిహ్నాలు అచ్చు గుద్దినట్టుగా కనపడుతున్నవి—గుడ్డివాడు కూడా చదవ గలడు! బండివానికి జాలి కలిగింది.

"ఎద్ల బండి మాట్లాడిపెట్టమంటారా, బాబూ?" అని అడిగాడు.

"ఎప్పటికి చేరుతుంది?"

"దోవ సరిగా లేదు బాబూ. రెండు రోజులు పట్టుతుం దనుకుంటాను."

ఇంకా రెండు రోజుల దాకా నేను బ్రతికి ఉంటానా? అని దేవదాసు మనస్సులో గుణించుకున్నాడు. కాని అతను పార్వతి దగ్గరికి పోకతప్పదు. చిన్నతనం నుంచీ అతను ఆమెతో ఆడిన అబద్ధాలన్నీ జ్ఞాపకం వచ్చినవి. కాని ఆఖరుతఫా అతను ఆమెకు యిచ్చిన మాట నెరవేర్చ వలసిందే: ఎలాగైనా సరే, ఆమెను కడసారి చూపు చూడవలసిందే. కాని జీవితావధి సమీపించింది: ఇదే భయపడవలసిన విషయం!

దేవదాసు ఎడ్లబండి ఎక్కాడు. తల్లి జ్ఞాపకం వచ్చి అతని కళ్ళ వెంట నీరు ధారగా కారింది. ఇంకో ముఖం కూడా ఈ అంతిమ దశలో అతనికి మహా పవిత్రంగా కనిపించింది—అది చంద్రముఖిది! పాపిష్ఠురాలని అతను ఎవరినైతే మొదటినుంచీ ఏవగిస్తూ వచ్చాడో, ఆమె ఈనాడు తల్లితోపాటు తలపుకు రావటం చూసి అతని కళ్ళ వెంట అశ్రువులు రాలినవి. ఇక ఈ జీవితంలో ఆమె కనపడదు. బహుశా చాలా కాలం వరకు ఆమె ఈ సంగతే తెలుసుకోలేదు. అయినా అతను పార్వతి దగ్గరకే వెళ్ళాలి! ఇంకోమాటు కనపడతానని అతను మాట ఇచ్చాడు! ఈ మాట తప్పకూడదు: నెరవేర్చ వలసిందే!

దొంక బాగా లేదు. వర్షపు నీరు అక్కడ దక్కడ గుంటల్లో నిల్చి ఉన్నది. ఎక్కడక్కడా గళ్ళు కూడా పడినవి. దోవంతా బురద. బండి పూటీల వరకూ దిగబడుతూ ఉన్నది. అప్పు డప్పుడూ బండివాడు దిగి చక్రం ఎత్తివేయవలసి వస్తున్న ది; ఎడ్ల తోకలు మెలి వేసి బిర్రుగా కొట్టవలసి వస్తున్నది. ఎన్ని తంటాలు పడైనా సరే, ఈ పదహారు కోసులు దాటాలి!

రంయ్ మని చలి గాలి వీస్తూ ఉన్నది. ఇవ్వాళ సాయంత్రంకూడా దేవదాసుకు బాగా జ్వరం వచ్చింది. అతను భయపడుతూ— "అబ్బీ ఇంకా ఎంత దూరం ఉంది?" అని అడిగాడు.

"ఇంకా పది కోసు లుంది బాబూ!"

"త్వరగా తీసుకెళ్ల నాయనా! నీ కెంత డబ్బయినా ఇస్తాను" అని జేబులోనుంచి వంద రూపాయల కాగితం ఒకటి తీసి—"వంద రూపాయ లిస్తాను, దబ్బున చేర్చు" అన్నాడు.

తర్వాత దేవదాసుకు ఆ రాత్రి ఏవిధంగా గడిచిందో తెలియ లేదు. ఒళ్ళు తెలియకుండా పడిపోయినాడు. ఉదయం తెలివి రాగానే— "అబ్బీ, ఇంకా ఎంత దూర ముంది?" అని అడిగాడు.

"ఇంకా ఆరు కోసులు బాబూ!"

దేవదాసు నిట్టూర్చి—"కాస్త త్వరగా తీసుకెళ్లు నాయనా. నా కిక వ్యవధి లేదు. గడువు సమీపించింది" అన్నాడు.

బండివానికి ఏమీ అర్థం కాకపోయినా, నూతనోత్సాహంతో ఎడ్లను బూతులు తిడుతూ అదలింప నారంభించాడు. ఎడ్లు శక్తి కొలది నడుస్తున్నవి. లోపల దేవదాసు మహా వ్యాకులపడు తున్నాడు. అతనికి ఒకటే ఆలోచన—చూడటానికి పడుతుందా? చేరగలనా? అని.

మధ్యాహ్నం బండివాడు బండిని ఆపి ఎడ్లను విప్పి మేత వేశాడు. చద్దిమూట విప్పి తాను భోంచేయటానికి కూర్చుని—"బాబుగారూ, మీరేమి తినరా?" అని దేవదాసును అడిగాడు.

'తినను అబ్బీ. కాని చాలా దాహం వేస్తున్నది. కాసిని మంచినీళ్ళు తెచ్చిపెట్టగలవా?'

బండివాడు దొంక పక్కన ఉన్న చెరువుకు పోయి నీళ్ళు తెచ్చి యిచ్చాడు.

ఇవ్వాళ సాయంత్రం జ్వరంతోపాటు దేవదాసు ముక్కుల్లోనుంచి ఒక్కొక్క బొట్టు నెత్తురుకూడా పడ నారంభించింది. అతను ప్రాణాలన్నీ ఒడ్డి ముక్కు బిగించి పట్టుకున్నాడు. తర్వాత పళ్ళ చిగుళ్ళలోనుంచి రక్తం రావటానికి ప్రయత్నిస్తున్నట్టుగా అతనికి తోచింది. కొంచెం ఎగశ్వాసకూడా పుట్టింది.

దేవదాసు ఆయాసంతో—'ఇంకా ఎంత దూరముంది' అని బండి వాణ్ణి అడిగాడు.

'ఇంకా రెండు కోసులు, రాత్రి పది గంటలకు చేరుతాము.'

దేవదాసు చాలా కష్టంతో తలఎత్తి దోవవంకచూసి—'భగవంతుడా!' అన్నాడు.

'ఎందుకలా అంటారు బాబూగారూ?' అన్నాడు బండివాడు.

దేవదాసు ఈ ప్రశ్నకు జవాబివ్వలేక పోయినాడు. బండి సాగి పోతూనే ఉన్నది. కాని అతను చెప్పినట్టు పది గంటలకు కాకుండా రాత్రి పన్నెండు గంటలకు హాతీపోతా జమీందారుగారి దేవిడీ ముందున్న రావిచెట్టు క్రింద ఆగింది.

'దిగండి బాబూగారూ!' అని బండివాడు దేవదాసును పిలిచాడు.

జవాబులేదు. మళ్ళీ పిలిచినా మారులేదు. అప్పుడు వాడు భయపడి దేవదాసు ముఖం దగ్గరికి దీపం తీసుకువచ్చి—'నిద్ర పోతున్నారా బాబుగారూ?' అన్నాడు.

దేవదాసు చూస్తూనే ఉన్నాడు. పెదవులుకూడా కదిలించాడు. కాని మాట మాత్రం బయటికి రాలేదు.

'ఓ బాబుగారూ!' అన్నాడు మళ్ళా బండివాడు.

దేవదాసుచెయ్యి ఎత్తాలను కున్నాడు; కాని లేవలేదు. అతని కనుకొలకుల వెంట రెండు అశ్రు బిందువులు జారినవి. బండివాడు అప్పుడు తన బుద్ధినంతా వినియోగించి రావిచెట్టు చుట్టూ కట్టిన దిమ్మెమీద గడ్డితో పక్క పరిచాడు. తర్వాత చాలా ప్రయాసతో దేవదాసును ఎత్తి దానిమీద పండుకో బెట్టాడు.

బయట ఒక పురుగుకూడా లేదు. జమీందారుగారి ఇల్లు, నిశ్శబ్దంగా నిద్రిస్తూ ఉంది. దేవదాసు మహా కష్టంతో జేబులోనుంచి వంద రూపాయల కాగితం తీసి బండివానికి ఇచ్చాడు. దేవదాసు తన వంకనే చూస్తూ ఉండటం, ఆ లాంతరు వెలుతురులో బండివాడు చూశాడు. కాని అతనేమీ చెప్పలేకుండా ఉన్నాడు. అతని స్థితి గ్రహించి బండివాడు శాలువ కప్పాడు. లాంతరు వెలుగులో దేవదాసు నిశ్చేష్టంగా చూస్తూ ఉన్నాడు. ఈ కొత్త ప్రదేశంలో దేవదాసు కళ్ళ వద్దకు రావాలని ఆలోచిస్తున్నాడు.

తెల్లవారింది. జమీందారు ఇంట్లోనుంచి మనుష్యులు బయటికి వచ్చి ఈ దృశ్యంచూసి విస్తు పోయినారు—చెట్టుక్రింద ఎవరో మనిషి చని పోయున్నాడు. పెద్దింటిమనిషి వలెనున్నాడు. శాలువ, బూట్లు—అతి ఖరీదైనవి. ఒక్కొక్కరే వచ్చి చూసి పోతున్నారు. క్రమంగా ఈ సంగతి భువన బాబు చెవిదాకా పోయింది. ఆయన డాక్టరుకు కబురు చేసి ఇక్కడకు వచ్చాడు.

దేవదాసు ఒక్కొక్కరు అందరి వంకా చూశాడు. కాని అతనికి మాటలు పడిపోయినవి. ఏమీ చెప్పలేక పోయినాడు. కళ్ళ వెంట మాత్రం నీరు కారుతున్నది. బండివాడు తనకు తెలిసినంత వరకు చెప్పాడు. కాని అందువల్ల ఏమీ ఆధారం చిక్కలేదు.

ఇంతలో డాక్టరు వచ్చి—"ఎగశ్వాస పెట్టింది, ఇక లాభం లేదు" అని తేల్చాడు.

"అయ్యో, పాపం!" అన్నారు అక్కడ ఉన్నవారంతా.

మేడమీద నుంచి చూస్తున్న పార్వతి కూడా ఈ సంగతి విని—"అయ్యో పాపం!" అన్నది.

ఎవరో పుణ్యాత్ముడు దయదలచి దేవదాసు నోట్లో ఒక నీటి బొట్టు వేశాడు. దేవదాసు అతని వంక కరుణా దృక్కులతో చూశాడు. అంతే, ఆ తర్వాత కళ్ళు మూయటం—ఇక తెరవనే లేదు.

ఇక ఎవరు దహనం చెయ్యాలి అనే ప్రశ్న కలిగింది. ఎవరు అంటు కుంటారు? ఏ జాతి అనే సమస్య మీద రాసేపు చర్చ జరిగింది. భువనబాబు దగ్గర ఉన్న పోలీసు స్టేషనుకు కబురు చేశారు. ఇన్స్పెక్టరు వచ్చి రిపోర్టు రాసుకో నారంభించాడు.

ప్లీహం, కాలేయం పెరగటం వల్ల మృత్యువు; ముక్కూ నోటా నెత్తురు దాగులు; జేబులో రెండు ఉత్తరాలు దొరికినవి. ఒకటి తాల్సోనాపురంలో ఉన్న ద్విజదాసు ముఖర్జీ బొంబాయిలో ఉన్న దేవదాసు ముఖర్జీకి రాశాడు—'ఇకడబ్బుపంపటంఅసంభవం,'అని. రెండవదికాశీలో ఉన్న హరిమతీ దేవి దేవదాసు ముఖర్జీకి, 'ఎలా వున్నావు?' అని రాసింది. కుడిచేతిని అతని పేరు ఇంగ్లీషు పొడి అక్షరాల్లో పచ్చ పొడిచి ఉన్నది. ఇన్స్పెక్టరు ఇవన్నీ పరీక్షించి అతను తప్పక దేవదాసేనని తేల్చాడు.

వ్రేలిని ఒక నీలం తాపిన ఉంగరం—ధర సుమారు 150 రూపాయలు, శాలువాలు రెండు—ధర రెండు వందల రూపాయలు, ఇంకా చొక్కా ధోవతి. ఇన్స్పెక్టరు ఇవన్నీ లెక్ఖ రాసుకున్నాడు.

భువనబాబూ మహేంద్రుడూ అక్కడనే ఉన్నారు. తాల్సోనాపురం మాట విని మహేంద్రుడు—'పిన్నిది ఆ ఊరే. ఆమె చూస్తే—'అన్నాడు.

'ఇక్కడ శవాన్ని గుర్తించటానికి వస్తుందా ఏమిటి మీ పిన్ని?' అని భువనబాబు మహేంద్రుని గద్దించాడు.

'చాదస్తు డంటే ఇలాంటివాడే!' అన్నాడు ఇన్స్పెక్టరు నవ్వుతూ.

బ్రాహ్మణుని శవమైనా ఆపల్లెటూళ్లో అగ్రజాతులవారెవరూ సంస్కారము చేయటానికి ఇష్టపడలేదు. వెట్టివాళ్లు వచ్చి కట్టుకు పోయారు. వాళ్లు ఆ శవం సరిగ్గా తగలబడక ముందే వదలిపెట్టి వెళ్లిపోయారు. కాకులూ, గద్దలూ వచ్చి శవం మీద వాలినవి. నక్కలూ నక్కలూ శవం కోసం కీచులాడినవి. అప్పుడు కూడా విన్నవాళ్లంతా 'అయ్యో పాపం,' అన్నారు.

దివాణంలో ఉన్న దాస దాసీ అందరూ ఈసంగతే చెప్పుకో నారంభించారు:

"అయ్యో పావం, కులీనుడు, ధనవంతుడు! రెండువందల రూపాయల శాలువాలూ, నూటయాభై రూపాయల ఉంగరం. అన్నీ ఇన్స్పెక్టరుగారి దగ్గరే ఉన్నాయి. ఉత్తరాలు రెండు కూడా వారే తీసుకు వెళ్ళారు."

ఈ సంగతి పార్వతికి ఉదయమే తెలిసింది. కాని ఇప్పు డామె ఏవిషయంలోనూ అంతగా కుతూహలం చూపించటం లేదు; అందువల్ల వివరాలు తెలుసుకో లేదు. కాని ప్రతివాళ్ల నోటా ఈ మాట వింటూ ఉండడంచేత పార్వతి సాయంత్రం ఒకదాసీని పిలిచి—"ఏమిటే సంగతి? వచ్చింది ఎవరు?" అని అడిగింది.

'అయ్యో! ఎవరికి తెలుసు తల్లీ,పూర్వజన్మలో ఈగడ్డను కొనిఉంటాడేమో అందుకనే ఇక్కడకు మట్టి కావటానికి వచ్చాడు. చలిలో మంచులో రాత్రంతా ఇక్కడే పడి ఉన్నాడు. ఇవ్వాళ తొమ్మిది గంటలకు చచ్చిపోయాడు."

పార్వతి నిట్టూర్చి—"అయ్యో పాపం! ఇంతకూ అతనెవరో తెలియనే లేదా?" అని అడిగింది.

"చిన్నబాబు గారికి అంతా తెలుసును, నాకు బాగా తెలియదమ్మా."

మహేంద్రునికి కబురు చేస్తే అతను వచ్చి—"మీ ఊరువాడే, దేవదాసు ముఖర్జీ" అని చెప్పాడు.

పార్వతి మహేంద్రుని దగ్గరకు వచ్చి అతనివంక తీక్ష్ణంగా చూస్తూ—"ఏమిటీ దేవదాసా? ఎలా తెలుసుకున్నావ్?" అన్నది.

"జేబులో రెండు ఉత్తరాలు దొరికాయి, ఒకటి ద్విజదాసు ముఖర్జీ రాశాడు—"

"ఆఁ, ఆయన అన్న" అన్నది పార్వతి మధ్యనే ఆపి.

"ఇంకో ఉత్తరం కాశీనుంచి హరిమతీదేవి రాసింది—"

"ఆఁ, ఆమె తల్లి."

"చేతిమీద పేరు పచ్చ."

"ఆఁ, మొట్ట మొదట కలకత్తా వెళ్ళినప్పుడు పొడిపించుకున్నాడు."

"వేలిని ఒక నీలం ఉంగరం—"

'ఆఁ, వడుగునాడు పెదబాబు ఇచ్చాడు. ఇక నేను వెళ్తాను.' అంటూ పార్వతి దడ దడ పైనుంచి దిగింది. మహేంద్రునికి ఏమీ పాలు పోలేదు.

'పిన్నీ ఎక్కడికి వెళ్ల దున్నావు' అని అడిగాడు.

"దేవదాసు దగ్గరకు"

'అతను లేడు. ఎప్పుడో వెట్టివాళ్ళు తీసుకు వెళ్ళారు.'

"అమ్మో, నాయనో!" అని అరుస్తూ పార్వతి పరుగెత్త నారంభించింది. మహేంద్రుడు అడ్డి—"నీ కేమన్నా పిచ్చా, అమ్మా! ఎక్కడికి వెళ్తావు?" అన్నాడు.

పార్వతి మహేంద్రునివంక తీక్ష్ణంగా చూసి—'మహేన్, నేను పిచ్చిదాన్ని అనుకొంటున్నావా? దోవ వదులు' అని గద్దించింది.

ఆమె కళ్లు చూసి మహేంద్రుడు దోవ వదిలి ఆమె వెను వెంటనే పోనారంభించాడు. పార్వతి బయటకు వచ్చేసింది. అప్పుడు కచ్చేరీలో గుమాస్తాలూ ముసద్దీలూ ఇంకా పనిచేస్తూనే ఉన్నారు. వాళ్లంతా ఈమెను చూశారు. చౌదరి గారు కూడా కళ్లజోడుపైనుంచి చూసి— "ఎవరా వెళ్లేది?" అని అడిగాడు.

"పిన్ని" అన్నాడు మహేంద్రుడు.

'అదేమిటి! ఎక్కడికి పోతున్నది?'

'దేవదాసును చూడటానికి.'

'మీ అందరికీ పిచ్చి ఎక్కిందా ఏమిటి? పట్టుకోండి, పట్టుకోండి. పిచ్చి ఎక్కింది! ఓ మహేన్! ఓ అమ్మా!' అని భువన చౌదరి చీత్కారం చేశాడు.

తర్వాత దాస దాసీ అందరూ కలిసి పార్వతి మూర్ఛిత దేహాన్ని ఇంట్లోకి తీసుకుపోయారు. పార్వతికి మర్నాడు స్మృతి వచ్చింది. కాని ఎక్కువ మాట్లాడలేదు. ఒక దాసీని పిలిచి—'రాత్రి రాలేదా? రాత్రంతా!' అని అడిగింది.

అంతే. పార్వతి ఇక మాట్లాడలేదు.

* * * * *

ఇప్పుడు, ఇంతకాలమైనాక పార్వతి ఏమయిందో ఎలా ఉన్నదో నాకు తెలియదు. తెలుసుకోవాలనే కోరిక కూడా లేదు నాకు. దేవదాసును గురించే నాకు చాలా దుఃఖంగా ఉంటుంది. ఈ కథ చదివితే, బహుశా, మీకు కూడా నా మాదిరిగానే దుఃఖం కలగవచ్చు. అయినా, దేవదాసు వంటి దౌర్భాగ్యులతో, నిగ్రహం లేనివారితో, పాపిష్ఠులతో ఎప్పుడైనా మీకు పరిచయం కలిగితే, వాళ్లకోసం మీరు కొంచెం ప్రార్థించండి. కనీసం అతని వంటి చావు మాత్రం ఎవ్వరికీ రాకూడదని కోరండి! మరణం వల్ల పెద్ద నష్ట మేమి లేదు. కాని, ఆసమయంలో ప్రేమపూరితమైన కరస్పర్శ లలాటానికి సోకాలి; ఆఖరికి, ఒకటైనా కరుణాపూరిత ముఖాన్ని చూస్తూ ఈ జీవితం అంతం కావాలి; చివరికి ఒక్కరి కంటినుంచైనా కన్నీటి బిందువు రాలటం చూసి ప్రాణాలు వదలాలి. చాలు, ఇంతకంటె పెద్ద కోరికలు అనవసరం!

[అయిపోయింది]

"మేమే నిజమైన కాంగ్రెసు వారము"

తిరువూరు తాలూకాలో కాంగ్రెస్ మెంబర్ల హడావిడి.

సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో తిరువూరు తాలూకాలో కాంగ్రెస్ మెంబర్ల హడావుడి జరిగింది. కొంతమంది జాతీయ జండాలతో బయలు దేరి గ్రామ గ్రామము తిరిగి కాంగ్రెస్ ప్రబోధం చేస్తూ సుమారు 60 గ్రామాల్లో 3000 సభ్యులను చేర్పించారు. మరి కొంతమంది జమీందార్ల సహాయంతో సుమారు నాల్గు గ్రామాల్లో 3000 మందిని చేర్చారు. ఎప్పుడూ పది వందల కంటే ఎక్కువ మెంబర్లు లేని యీ తాలూకాలో 3000 మంది చేయుట చాలా ఆశ్చర్యమే!

20-9-38 తేదీన యీ తాలూకాలోని పెద్ద ఎస్టేటుదారునికి ముగ్గురు కాంగ్రెస్ వారికి యీ విధంగా ముచ్చట్లు జరిగాయట. "అయ్యా మేము నిజమైన కాంగ్రెస్ వాళ్ళం జమీందారులను షాహుకార్లను అన్యాయము చేయకుండా వారి క్షేమం ఎల్లప్పుడూ కోరుతూ వుంటాము. ప్రత్యర్థుల పార్టీ కమ్యూనిజంతో కూడుకొని కాంగ్రెస్ విధానానికే వ్యతిరేకంగా వున్నది. వాళ్ల సోషలిస్టులు. ప్రతి దానికి కలుగజేసుకుంటారు. జమీందార్ల మీద లేని పోని నిందలు వేసి రైతులకు జమీందార్లకు మధ్య ప్రతి సమస్యను దెబ్బలాటగా మారుస్తారు. గాన మీరు మాకు సహాయంగా ఉంటే తప్పక ప్రత్యర్థుల్ని పట్టి కొట్టించివేస్తాం. అసెంబ్లీలో మెజార్టీ సంపాదించి ఎస్టేటు ల్యాండు యాక్టు జమీందార్లకు అనుకూలంగా చేసి శిస్తులు తగ్గకుండా చేస్తాం. ఋణ నివారణ బిల్లును సవరణ చేసి మీకు నష్టము లేకుండా చేస్తాం." అని వారు కోతలు కోసే సరికి జమీందార్లు షాహుకార్లు భళీ అంటే భళీ అన్నారు. ఒకరు జిల్లా మెంబరు మరొకరు రాష్ట్ర కాంగ్రెస్ మెంబరు అవుతామనుకొన్నారు. యిరు తెగలవారికి దివాణంలో విందులు ఆరగించి షాహుకార్లు జమీందార్లు రు. 300 వందా లేసి 1200 వందల మెంబర్లను చేర్పించటం. గెలుపు నిచ్చి, 40 పుస్తకాలు యిచ్చి తర్లిపోయారు కాంగ్రెస్ పెద్దలు. వెంటనే నౌకర్లను యితర గ్రామాలకు మెంబర్లను చేర్పించుటకు పంపేరు జమీందారుగారు. కాని లాభం లేకపోయింది. స్వగ్రామంలో డబ్బు ఇవ్వనవసరము లేదని సభ్యుల్ని చేర్పించి డబ్బుకు తరువాత నిర్బంధ పెట్టారు. లాభం లేకపోయింది. సంతకం చేసేవారివి కూడ వేలు ముద్రలు వేసుకున్నారు. మైనార్టీ వెళ్ళిన వాళ్ళీ వెన్నినవాళ్ళీ అష్ట కష్టాలు పడి 800, 900 మందిని చేర్పించారు.

ఇదేరీతిగా నిజమైన కాంగ్రెసు వారుల తత్వం. పై వ్యవహారాన్ని తెలుసుకొన్న వారికే నిజమైన కాంగ్రెస్ తత్వం అర్థ మౌతుంది. నిజమైన కాంగ్రెస్ తత్వం జమీందార్లతో చేరి రైతులకు కూలీలకు ద్రోహము చేయుటే కాబోలు. రైతులకు కూలీలకు జమీందార్ల షాహుకార్లవల్ల జరిగే అన్యాయాలు జరుగకుండా చేయుటే కమ్యూనిజం కాబోలు. యీ కొద్ది కాంగ్రెసు వారిని ఒక వ్యక్తి యిలా అడిగాడట "యేమయ్యా! ఋణనివారణ బిల్లు సవరణ చేస్తాం శిస్తులు హెచ్చింపుతాము అంటారు అంతా మీ యిష్టమేనా యెంత మెజారిటీ వున్నా కాంగ్రెస్ అంటూ మీ మ్యుగ్గురి స్వాధీనమేనా అవకతవకగా ప్రవర్తించిన కాంగ్రెస్ మంత్రి వర్గాల గతియేమైందో మీకు తెలియదా? వర్కింగు కమిటీమాట మర్చిపోయారా? ఖరే అంతటివారికి దిక్కు లేకుండా పోయిందెరుగరా? మిగతీ అంతే. మీమాటలు యెంతవారిగా నమ్మి సభ్యుల్ని చేయిస్తామన్నారు వారు. వారికి తెలియకపోతే మీకైనా జ్ఞానంలేదా?" అని అనే సరికి ఆ మోతాళ్ళ దిగువకు లాల్చీ తొడిగిన అస్థూలకాయులు మారు మాటాడకుండా దివాణంలో దూరారు. అనాటినుండి యీ మాటలు అడిగిన వారిపై చర్య తీసుకోవాలని ఆయస్టేటు దాయని పూహలు.

కార్మిక కర్షక సోదరులారా! పై వ్యవహారాన్నిబట్టి మనకు జరిగే అన్యాయాన్ని గుర్తించాలి. కాంగ్రెస్ సంస్థను జమీందార్లు షాహుకార్లు యేవిధంగా వశపర్చుకొనుచున్నారు. అధికార వ్యామోహ పీడితులు, స్వార్థపరులైన కొందరి కాంగ్రెసు వారివల్ల మనకు జరిగే దౌర్భాగ్యమిది. జరిగిన దానికి విచారము వలదు. జరుగబోవు కాంగ్రెస్ యెన్నికలలో నిజమైన కాంగ్రెస్ వారిని గుర్తించాలి. లేనియెడల మనకు జరిగే సాధక బాధకాలకు మనమే బాధ్యులం. కాంగ్రెస్ ప్రతిష్ఠ మీప్రతిష్ఠ మీరే నిలపాలి.

ఇట్లు
తిరువూరు తాలూకా కాంగ్రెసు సేవకుడు.
14—11—38.

★ ★ ★

ఉత్తరాలు

బెజవాడ తాలూకా నూతన సబురిజిస్ట్రారు వారి ఆఫీసు.

అయ్యా, బెజవాడ సబురిజిస్ట్రారు ఆఫీసులో పని ఎక్కువగుటయేగాక రాకపోకలలో ప్రజలు వ్యయ ప్రయాసలకు లోనగుటచే బెజవాడ తాలూకాలో మరొక ఆఫీసు నేర్పరచదలచి లోగడ మైలవరమా, కొండపల్లియా అని విచారించి మైలవరమే మంచిదని కొన్ని ఇండ్లను అద్దెకు కూడా మాట్లాడినట్లు తెలియుచున్నది. ఇప్పుడు బెజవాడ సబురిజిస్ట్రారు వారిని కొండపల్లిలో ఏర్పరచదలచి కొండపల్లికి అందు చేర్చబోవు గ్రామాదులు ఎంతెంత దూరమున నున్నవో లోగట్టా చేయవలసినదిగా పైవారు ఆజ్ఞాపించినట్లు తెలియుచున్నది. యీ విషయమై 21—11—38 తేదీన బెజవాడ సబురిజిస్ట్రారువారు కొందరిని విచారించినారు గనుక యీ రెండు ప్రదేశములలోని వ్యత్యాసములు వారికి విశదమైనవే గనుక తగు దానిని నిర్ణయించుట వారి కర్తవ్యమై యున్నది.

కొండపల్లికి బెజవాడ తాలూకాలోని కొన్ని గ్రామాదులు 25 మైళ్ళవరకు దూరము కలిగి యున్నవి. వారు వచ్చుటలో బెజవాడకు కొండపల్లికి గల వ్యత్యాసమేమీ కనుపించదు. కేవల ప్రజలు నష్టపడుదురని ఏర్పరచబోవు యీ ఆఫీసు కొండపల్లిలో వుండి యేవిధముగాను వ్యయ ప్రయాసలను తగ్గింపక పోవుటయేగాక కొంత నీటి వసతులలో యిబ్బందిని కలుగజేయును. నీటి విషయములో వర్షాకాలమైనను ప్రజలకు చాల ఇబ్బంది కలుగును. అలాగే విషయమునను మైలవరమునకు తీసిపోవును. యీ విషయముల స్థానికోద్యోగుల వలన ప్రభుత్వం తెలిసికొనవలసి యున్నది. నంది గామ తాలూకాలోని గ్రామాదులు కొన్ని కలిసినను, వారికిని బెజవాడ పోవుట సులువుగాని, కొండపల్లి పోవుట ఎంత మాత్రము కాదు. ఇప్పుడు బెజవాడ దూరమైనను, ప్రజలు వ్యాపార వ్యవహారములలో కలిసి వచ్చుటచే కొంత సౌకర్య మేర్పడుచున్నది. దూరస్థులకు వ్యాపార వ్యవహార సౌకర్యములు లేకపోగా తుదకు వసతులను గూడా బాధ పడవలసి యున్నది.

మైలవరమునకు బెజవాడ తాలూకాలోని చీమలపాడు, కృష్ణారావుపాలెం, మొగులూరు, ములగలమెట్టు, గూడెం, మాధవరం, రుద్రవరం, నాగులూరుటున్నా, తిరువూరు తాలూకాలోని ఓబులాపురం, తాడిగూడెం, బూరుగుగూడెం, రెడ్డిగుంట, వెలగలగూడెం, మునప, మాధవరం గ్రామములు 10 మైళ్ళ దూరములో నున్నవి. కొండపల్లి ఫిర్కాలోని కొన్ని గ్రామములు 10 మైళ్ళలోపున నున్నవి. ప్రజ రాత్రికి తిరిగి యింటికి వెళ్లుటకు వీలగును. మైలవరములో చక్కని నీటివసతి, తిరువూరు బెజవాడల కారు సర్వీసుకు మధ్యయున్న ప్రభుత్వ సిబ్బందికిని ప్రజలకును సర్వ విధముల సౌఖ్య ఆరోగ్య స్థలమును, అయివున్నది.

గాన ప్రభుత్వమువారు స్థలనిర్ణయ విషయములో స్థానికోద్యోగులను ప్రజలను సాకల్యముగా విచారించి ప్రజకు కలుగజేయనున్న సౌకర్యమును తగురీతిని ఏర్పరచి మైలవరం కొండపల్లి గ్రామములకుగల వ్యత్యాసములను గమనించ గలందులకు ప్రార్థించుచున్నాను.

యీ విషయములో ప్రజలు ఏమరుపాటును వీడనాడి స్థిరముగా వారికి కలుగబోవు కష్టనష్టములను ప్రభుత్వమునకు అర్జీలరూపమున విన్నవించుకొని సత్వరము విచారణ జరిగించునట్లు ప్రభుత్వమును కోరుట వారి కనీస కర్తవ్యమని హెచ్చరించు చున్నాను.

ఇట్లు
ప్రజాసేవకుడు
బెజవాడ 22—11—38.

★ ★ ★

మద్రాసు రాష్ట్ర చేనేత పారిశ్రామికుల సహకార క్రయ విక్రయ సంఘం.

అయ్యా, యీ సహకార సంఘమును, దుర్భర కష్టాల ననుభవించు చేనేత పారిశ్రామికుల బాధలను తగ్గించి, మధ్య వర్తులకు పోవు లాభములను నిలుపచేసి వీరికి కావలసిన వస్తువుల చౌకగా సరపరా చేయుమా, వారు తయారు చేయు వస్తువులు లావాకంగా విక్రయించి వచ్చిన లాభాన్ని నేత పారిశ్రామికులకు పెంచునట్లు చేయాలనే ఉద్దేశంతో 1935 సంవత్సరంలో మద్రాసు రాష్ట్ర చేనేత పారిశ్రామిక సహకార సంఘము ఏర్పడింది. దీనిలో యిప్పుడు 5622 మంది సభ్యులున్నారు. రు 68379-0-0 ల మూల ధనమున్నది. దీనికి అనుబంధాలుగా అన్ని ప్రాంతాలలోను 97 ప్రాథమిక సంఘాలు ఏర్పడినవి. కేంద్ర సంఘం నుండి అనుబంధ సంఘాలకు వాటి వ్యాపార వ్యయమును బట్టి నెల 1కి 10 రూపాయల మొదలుకొని రు. 60 రూపాయల వరకు గ్రాంటు ఇస్తారు. రాష్ట్ర సంఘం యొక్క హామీ మీద కొందరు నూలు మిల్లుల వర్తకులు బోకు ధరలకు యీ అనుబంధ సంఘాలకు నూలు సరఫరా చేయుదురు.

యీ సొసైటీలలో 1937 జూన్ నెల ఆఖరు నుండి 1938 మార్చి 31 వ తేదీకి 350154 గజముల సరుకు తయారైనది. 317990 గజముల సరుకు అమ్మినారు. రొమ్మిది మాసములలో యింత సరుకు తయారైతే ఇప్పటి పరిస్థితులలో సంవత్సరానికి 5 లక్షల గజాల సరుకు తయారై యీ సొసైటీల ద్వారా విక్రయం అగుటకు అవకాశమున్నది. మన రాష్ట్రములో మిగుటను మిగ్గానికి 5 గజాల వంతున తయారయితే సంవత్సరానికి 36 కోట్ల గజముల సరుకు తయారగుటకు అవకాశమున్నది. కాని ఇంత వరకు మన రాజధానిలో ఎన్ని ప్రాథమిక సొసైటీ లవసరమో తెలుస్తుంది. అనగా 4000 ప్రాథమిక సంఘా లుండవలయును. ఇన్ని సంఘాలు రాజధాని అంతటా ఏర్పడితే మలమల మాడుతూ యున్న నేత పారిశ్రామికులకు తిండానికి తిండి దొరుకుతుంది. యిందుకు కాంగ్రెసు మంత్రి వర్గమువారు ఈ కష్టజీవులకు పూర్తి చేయూత నిస్తారని నమ్ముచున్నాము.

ఇట్టి సమపాయములను ఈ పరిశ్రమకు కలిగించ వలయుననే ఉద్దేశంతో రాష్ట్రీయ సంఘాన్ని ప్రభుత్వంవారు స్థాపించిరి. కాని పారిశ్రామిక కామధనము లేని కొందరు స్వార్థపరుల నాయకత్వమున నుండుటచే అట్టి ఉద్దేశము నెరవేరకుండా పోతోంది. అతి కష్టం మీద షేర్లను కొని ఒక సహకార సంఘాన్ని స్థాపించుకొనినను రాష్ట్రీయ సంఘంవారు మంజూరు చేసిన ధనమును డబ్బు లేదను మిషతో నిరాకరించు చున్నారు. వారిచ్చు సబ్సిడీలు అతి స్వల్పమైనను 3 నెలల కొకసారి తగ్గించు చున్నారు. మన రాష్ట్ర సంఘంవారు చేయునది యిట్లున్నది.

ఇక అనుబంధ సొసైటీల చరిత్ర చూద్దాం. ముఖ్యంగా పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో ఈ చేనేత క్రయ విక్రయ సంఘం మరీ అధ్వాన్నంగా వుంది. ఈ సంఘం యొక్క డైరెక్టర్లు, కళ్రకటరీ, ప్రెసిడెంటు వీరి నాయకత్వం క్రింద నడుచుచుండ వలయును.

రాష్ట్రీయ సంఘంవారు నెల 1కి 50 రూ॥ యీ సంఘానికి గ్రాంటు యిస్తు చున్నారు. యీ కొట్టు మేనేజరుగారు 1000 మగ్గములు గల యీ ఏలూరులో వ్యాపారం వృద్ధి పరచుటకు అవకాశం లేదని 45 రూపాయలే ఖర్చు పెట్టి 5 రూపాయలు రాష్ట్ర సంఘంవారికి మిగిల్చారు. దీనిపైన రాష్ట్ర సంఘంవారు గమనించి 45 రూపాయలే గ్రాంటు చేశారు. యిది ప్రజల సంస్థ, చేనేత కష్టజీవుల అభివృద్ధి కోసం ఏర్పడ్డదన్న సంగతి మేనేజరు మరచి పోయినారు. యీ కొట్టును అభివృద్ధి పరచి సేల్ డిపోలు పెట్టి వ్యాపారం అభివృద్ధి పరచడమోయి. వారి సొంత వ్యాపారంలాగ సాధ్యమైనంత వరకు వ్యాపారం తగ్గించి చేనేత పారిశ్రామికులకు నష్టాన్ని చేకూర్చు న్నారు. ఇక ప్రెసిడెంటుగారికి ఎవరూ ఎదురు చెప్పేవారులేరు.

ఒకవేళ ఎవరైనా ఎదురు చెప్పే వారున్నప్పటికీ చెప్పలేక వారికి తలలూచ వలసిందే. మొన్ననే యీ కొట్టుకు డిప్యూ ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికలో మెంబర్లు ఎవ్వరినీ ఎన్నుకోలేము. ప్రెసిడెంటుగారే వారిష్టం వచ్చినవారిని నామినేటు చేసుకున్నారు. యిట్టి నాశ్రిత పక్షపాతవల్ల చేనేత పారిశ్రామికులకు కలిగే కొద్దిపాటి సౌఖ్యము కూడా నాశనము చేయుచున్నారు. కాన ఈ పరిస్థితులు రాష్ట్ర సంఘంవారు గమనించ ప్రార్థన.

గుడిమెట్ల గంగరాజు,
ఏలూరు, 14—10—38.

గుంటూరు జిల్లా కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ కార్యనిర్వాహక వర్గ సమావేశము.

పై సమావేశము 7-12-38 వ తేదీని నరసరావుపేట పట్టణ కాంగ్రెస్ ఆఫీసులో మధ్యాహ్నం 2 గంటకు సమావేశమగును. చాలా ముఖ్యమైన విషయాలు చర్చించ వలసి వుంది గాన సభ్యులంతా తప్పక హాజరు కావలెను.

27—11—38 } ఇట్లు,
తెనాలి } పో. నరసింహమూర్తి.

★ ★ ★

నెల్లూరు జిల్లా సోషలిస్టు పార్టీ

25—11—38 తేదీన మధ్యాహ్నం 11 గంటలకు నెల్లూరు జిల్లా కాం॥ సో॥ పార్టీ కార్యనిర్వాహక కమిటీ సమావేశము నూకలపాటి శంకరయ్యగారి అధ్యక్షతను సమావేశమై ఈ క్రింది తీర్మానములను అంగీకరించినది.

1. జనవరి రెండవ వారములో నెల్లూరు జిల్లా కాం॥ సో॥ పార్టీ వార్షిక సమావేశము నెల్లూరులో జరుగునట్లు ఈ కమిటీ నిర్ణయించడ మైనది.

2. టర్కీ స్వాతంత్ర్యము కొరకు పోరాడిన టర్కీ రిపబ్లిక్ అధ్యక్షుడైన కెమాల్ పాషాగారి మరణమునకు యీ సభ తమ విచారమును తెలియజేయు చున్నది.

3. బొంబాయి రాష్ట్ర కార్మిక చట్టము కార్మిక సంఘానికి అపకారం చేస్తుందని అట్టిది కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికకు వ్యతిరేకముగా నున్నదని తలుస్తూ అలాంటి బిల్లును ప్రవేశపెట్టిన బొంబాయి కాంగ్రెసు మంత్రివర్గం వారి చర్యను ఖండిస్తూ ఆ బిల్లును ఆలిండియా ట్రేడు యూనియను కాంగ్రెసు వర్కింగు కమిటీ సూచనల ప్రకారం మార్పు చేయవలసినదిగా కోరుచున్నది.

యీ సందర్భంలో బొంబాయి యందు జరిగిన సమ్మెయందు లాఠీలను పోలీసు కాల్పులను నిరసిస్తూ సమ్మెను జయప్రదంగా సాగించిన కార్మికులను అభినందిస్తున్నది.

సమ్మె ముందున్నూ, తర్వాతయున్నూ కూలీల మీద అపోహలను అబద్ధములను ప్రచారము చేసిన పత్రికల యొక్కయు, వ్యక్తుల యొక్కయు, సంస్థల యొక్కయు చర్యను ఈ సభ ఖండిస్తున్నది.

4. కాశీపట్నం రైతుల విషయమై ఆంధ్ర రాష్ట్ర రైతు సంఘమువారు, ఆలిండియా రైతు సంఘ కార్యదర్శి రంగాగారు విచారణ సలిపి సమగ్రమైన రిపోర్టు ప్రకటించి దేశము లోని అపోహలను తొలగించి నందులకు వారిని అభినందించుచూ, రైతులపై కేసులను ఉపసంహరించుకొని పైవారి రిపోర్టు ప్రకారము వారి న్యాయమైన హక్కులను వారికి కలుగజేయ వలసినదిగా మద్రాసు ప్రభుత్వమును ఈ సభ కోరుచున్నది.

5. ఆంధ్రదేశములోని వివిధ వర్గములను గురించియు వార్తా లేఖలు అను శీర్షికతో వివిధ రాష్ట్రములకు పంపుచున్న వార్తాలేఖ ప్రెస్ యాక్టు క్రిందికి వస్తుందని మద్రాసు ప్రభుత్వము వారు కృష్ణా జిల్లా కలక్టరు ద్వారా ఆంధ్ర కాం॥ సో॥ పార్టీ కార్యదర్శి శ్రీ పి. సుందరయ్యగారికి తెలియజేయడం, ఆ.॥ రా॥ వ్యవసాయ కూలీ సంఘ కార్యదర్శి వెన్నెలకంటి రాఘవయ్యగారు ప్రకటించిన కరపత్రమును పత్రికాశాసనము క్రిందికి వస్తుందని తెలియజేయడం మొదలగునవి కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికకు వ్యతిరేకముగా నున్నది గాన ప్రభుత్వ చర్యను తీవ్రముగా నిరసించుచూ యిటువంటి ఉత్తర్వులకు అవకాశమిచ్చెడి ప్రెస్ యాక్టును వెంటనే రద్దుపరచ వలసినదిగా మద్రాసు మంత్రివర్గమును వారిని కోరుచున్నాము.

వి. శంకరయ్య,
కార్యదర్శి,
26—11—38.

★ ★ ★

ఆంధ్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ కార్యదర్శిపై ఆంక్ష అక్రమము.

భీమవరం 22-11-38

అఖిలభారత కాంగ్రెసంఘ సభ్యుడును' ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శియు, అగు కామ్రేడ్ పి. సుందరయ్య గారిని, బెజవాడనుండి వార్తా లేఖలు పంపించ రాదని, కృష్ణాజిల్లా మేజిస్ట్రేటు పుత్తరువు నిచ్చిరన్న వార్త చాల ఆశ్చర్యమును గొల్పు చున్నది. పేదరైతులు, కార్మికులు, స్త్రీలు విద్యార్థులు, యువజనులు మొదలగు పీడిత జనాన్ని, యజమానుల దోపిడినుండి విరంపాడి కాదులనుండి సంరక్షించే పుద్దేశం తోనూ, లంచగొండి తనాన్ని రూపుమాపాలనే దీక్షతోను సర్వము లయిన విషయాల్ని, లేఖల ద్వారాను, వార్తల ద్వారాను, ప్రపంచానికి ప్రభుత్వమునకు వెల్లడిస్తున్న సుందరయ్య గారి వ్రాతలను నిషేధించుటలో గల అంతరార్థమేమో తెలియకున్నది! ప్రజలపై జరుగుచున్న అన్యాయాలను అక్రమాలను బయటపెట్టు వ్రాతలను నిషేధించుటవలనగా అక్రమాలకు అన్యాయాలకు దోహద మిచ్చుట తక్క వేరొండు కానేరదు. పైగా పౌరవర్గ హక్కులను కాపాడ వలసిన కాంగ్రెసు ప్రభుత్వ హయాములో ఇవి జరుగుచుండుట మరింత ఘోరము. యిది కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో చేసిన వాగ్దాన పత్రికా స్వాతంత్ర్య సూత్రములకు విరుద్ధము. యీవిషయము జ్ఞప్తికి తెచ్చికొని, కాంగ్రెసు ప్రభుత్వము వెంటనే తగు రీతిని తనక్రింది పుద్యోగుల చర్యలను పరిశీలించి సవరించునని ఆశించుచున్నాము. కాంగ్రెసు, అధికారములో నున్నను వుద్యోగులు తమ పాత విరంకుశ పద్ధతులకు మార్చుకొనలేదు. మార్చుకొనునట్లు చేయుట కాంగ్రెసు ప్రభుత్వ కనీస ధర్మము. లేనిచో కాంగ్రెసు వల్ల ప్రజల సదభిప్రాయము సన్నగిలుటకు సందియమేమియు లేదు. గాన కాంగ్రెసు పరువు ప్రతిష్టలను, పౌర స్వాతంత్ర్యమును, సంరక్షించ గోరు ప్రతి కాంగ్రెసువాదియు తగు ఆందోళన చేసి యిట్టివి మరల జరుగకుండు నట్లును, జరిగినవి దిద్దుకొనునట్లును చేయవలయును. ముఖ్యముగా యువజనులు, ముందడుగు వేయుదురని ఆశించెదను. యీ ఆంక్ష పత్రికా స్వాతంత్ర్యమున కడ్డు తగులుచున్నది గాన పత్రికాధిపతులు, ఆంధ్ర దేశ ప్రోగ్రెసివ్ రైతులు మహాసభవారు, ప్రతేక శక్తి పైకొని ఆందోళన చేయ ప్రార్థితులు.

ఇట్లు
అల్లూరి సత్యనారాయణ,
కార్యదర్శి, ఆంధ్రరాష్ట్ర యువజన సంఘం.

★ ★ ★

బహిరంగ సభలు.

20-11-38 తిరువూరు తాలూకా తునికిపాడు, 21-11-38 నందిగామ తాలూకా మలుగుమాడు, 22-11-38 నందిగామ తాలూకా అన్నవరం గ్రామాలలో కాంగ్రెసు బహిరంగ సభలు జరిగినవి. పై సభలకు నైజాము ప్రజలు చాలా మంది వచ్చారు. సమావేశ స్వాతంత్ర్యములేని నైజాము ప్రజలకు బ్రిటిషు సరిహద్దుల మీద సభలు ఏర్పాటు చేయబడినవి. సంస్థాన ప్రజల ఉత్సాహము రోజు రోజుకు ఇనుమడించు చున్నది. ప్రజల ఉత్సాహాన్ని అణచుటకు ఏ నిరంకుశ చర్యలు అష్టు పరచలేవని విశద పడినది. ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ సంయుక్త కార్యదర్శి పొన్నలగడ్డ రామలింగయ్యగారు, పొట్లూరి సుందరంగారు, వానిరెడ్డి నారాయణరావుగారు సభలలో ఉపన్యసించిరి. 24 వ తేదీ మధిర తాలూకాలో జరుగబోవు సత్యాగ్రహాన్ని బలపరచి విజయమును పొందవలెనని యు ఉపన్యసించిరి. ఈ క్రింది తీర్మానములు సభలలో ఆమోదింప బడెను.

1. బాధ్యతాయుత స్వపరిపాలన కొరకు న్యాయ సమ్మతమును, శాంతియుతమునగు సత్యాగ్రహ సమరమును సాగించుచున్న సంస్థాన ప్రజలకి సభవారు సానుభూతిని తెలియపరచుచున్నారు.

పత్రికా స్వాతంత్ర్యము, వాక్స్వాతంత్ర్యము సమావేశ స్వాతంత్ర్యము అరికట్టుచు నిరంకుశముగ, నిర్బంధ చర్యలు కొనసాగించుచున్న నైజాం ప్రభుత్వ చర్యలను ఈ సభవారు నిరసించు చున్నారు.

2. సామ్రాజ్యవాద యుద్ధాలు, పెట్టుబడిదారులకు, జమీందారులకు లాభదాయకములు. రైతులు కూలీలు దోచబడతారు. ప్రాణాలను కోల్పోతారు. నష్టాలకు లోనవుతారు. కాన ఈ సభవారు ధన సహాయము చేయకుండుటకు యుద్ధములో చేరకుండ యుండవలసినదిగా తీర్మానించ కోరుచున్నారు.

3. మన నెత్తిమీద రుద్ద జూచుచున్న ఫెడరేషను ఇదివరకున్న పౌరసత్వపు హక్కులను కూడ మ్రింగివేయు చున్నది. కాన యీ పెనుభూతమును యెదుర్కొని ధ్వంసము చేయవలసినదిగా ఈ సభవారు తీర్మానించు చున్నారు.

తునికిపాడు } ఇట్లు,
23-11-38. } సుంకర వీరభద్రరావు.

★ ★ ★

ఆంధ్రరాష్ట్ర ఏజన్సీ ప్రజల సంఘము.

20 డిశంబరు '38 తేదీలోగా సంఘ సభ్యులుగా చేరినవారు మాత్రమే, రానున్న ఎన్నికలలో పాల్గొన వచ్చును. నూతన కార్యనిర్వాహక వర్గము ఎన్నికలు తీరంజకు అఖరు వారములో జరుగును. కావున 10 సంవత్సరాలు దాటిన ఏజెన్సీ ప్రజలు, వారి శ్రేయోభిలాషులు నిర్ణీతకాలములోగా సంఘ సభ్యులుగాచేరి, సభ్యత్వ పత్రికా స్తులు, చందాలు వెంటనే సంఘ కార్యాలయమునకు పంపించవలెను. సభ్యత్వ పత్రికాస్తు పుస్తకములు కావలయువారు సంఘ కార్యాలయమునకు వ్రాసిన పంపబడును.

కో. పట్టాభిరామయ్య,
ప్రధాన కార్యదర్శి.

★ ★ ★

కృష్ణాజిల్లా రైతాంగ విద్యాలయం.

23-11-38 తేదీ సాయంత్రం 2 గంటల నుండి షష్ఠి గంటల వరకు శ్రీ వెల్లంకి గవర్మెంటేశ్వర శర్మగారు 1802 పెర్మనెంటు సెటిల్మెంటును గురించియు, దానివల్ల రైతులకు కల్గిన నష్టమును గురించి ఉపన్యసించుచూ పెర్మనెంటు సెటిల్మెంటు రద్దు కావలసిన వివిధ కారణములను గురించియు విపులముగా వివరించిరి. తదుపరి జమీందారీ సిద్ధాంతం పూర్తిగా తొలగిపోతేనేగాని రైతులు అభివృద్ధి పొందుటకు అవకాశముండదనెడి విషయమును గురించి కూడా ఉపన్యసించిరి.

రైతాంగ విద్యాలయపు పరణ అందు మద్రాసు వ్యవసాయ శాఖ డిపార్టుమెంటు వారిచే ఏర్పడినవి 23 వ తేదీన తెరువబడినది. యీనెల 30 వ తేదీవరకు వుండబడును.

గుంటూరు డిమాన్‌స్ట్రేటరు మద్దిపల్లి నరసింహారావుగారు 24 వ తేదీ హృదయం విద్యార్థులకు వ్యవసాయ శాఖవారు చేయుచున్న పని రైతుల కర్తవ్యమును గురించిన్నీ. డిమాన్‌స్ట్రేటరు సాంబశివరావుగారు వృక్ష శాస్త్రమును గురించిన్నీ బోధించిరి.

బెజవాడ తాలూకా డిమాన్‌స్ట్రేటరు దాసరి బాపయ్యగారు సాయంత్రం 2 గంటల నుండి 5 గంటలవరకు వ్యవసాయ శాస్త్రమునకును యితర శాస్త్రములకును ఎట్టి సంబంధమున్నదో తెలుపుచూ అన్ని శాస్త్రముల సమన్వయమే వ్యవసాయ శాస్త్రమని నిరూపించుచూ విపులముగా ఉపన్యసించిరి.

పాటలు — పద్యాలు

నిశా మంత్రిత్వం

శ్రీరంగం నారాయణబాబు గారు

వాయులీనం
నాయుకుగాట
వాయించిన
కార్వాణీరాగం!
శ్యామల నిశాగమనం!

వాసనలేగను
ఆకాశమ్మున
అగుపవత్తువై
వెలిగినవి
వేనవేలు చుక్కలు
....

స్పందించినది
కాలం హృదయం
కంచుగంట
ఒంటిగంట
విహాయస
వినినవిఖని
చ్ఛాయల
తొంగిచూచె
ఐరావతపు సంచి
అర్ధచంద్రుడు

అవలిచే
అనురాగంతో
నాదేశం పొడుగున
తల్లిలేని పిల్లలు
తల్లితిల్లి, మేల్కొని
గొల్లని ఏడ్వగ
అ స్వర్గ ద్వారమ్ముల
పెకలింపకొ,
పైశరికెను
మమతవిడని
మాతృ శ్రీ
స్తన్యధార
త్రాగేందుకు
దొరకని వెన్నెల
....

అందపు నా
చంద్రమామ!
మనలో మనమాట
మరచితివా!
సంధ్యా రక్తస్రావం!
చీకటి లాఠీదెబ్బల
చిక్కి నగంబైనావే!
స్వచ్ఛమైన నీమోమె
పచ్చవడెను!
వికయించె

అసుర బలం!
నీవెట్టుల
శాక్లైలివి!
మన్ననలందె
మంత్రివి!
అంతే
నెలవిమ్మా
కలదేమో
స్వజాతీయ
సభావేది
దాయణికై
ముక్తి!
సామ్యవాద
సంస్కరణా
శక్తి!

— "చిత్రజ్యోతి" నుంచి.

ఆక్రోశము!!

యస్. యమ్. అక్బర్ గారు

ఇంకో రాజ్యం, ఇంకో రాజ్యం,
ఇంకో రాజ్యం కావాలి!
కూలిన రైతూ, కృంగిన కూలీ,
యేలే రాజ్యం కావాలి!
జీవం రక్తం, కష్టం ఫలితం,
యిచ్చే రాజ్యం కావాలి!
ప్రాణం మానం, పావల అన్నం
యిచ్చే రాజ్యం పోవాలి!!

మూల్గుల లోపల మూల్గుయ నుండి
పతిస్థలిలో ఒత్తుకపోయి
నెత్తురు లోపల హత్తుకయుండి
ఉష్ణరక్తము నూర్చివేయుచూ
జీవన్మృతునిగ, జీర్ణమృగముగా
కృంగదీసిన కటికదాస్యమూ—
దాసుల రాజ్యం-దోచే రాజ్యం-పావాలి!
కష్ట కార్మికుల క్రాలే రాజ్యం కావాలి!!

మన్నులో మన్నై, మంటలో మంటై
రెక్కలు వంచి, రక్తమె రాల్చిన!
కంటికి మంటికి కన్నీరిచ్చి
దమ్మిడి చూపని దరిద్రరాజ్యం!
ఒంటికి ఇంటికి మన్నిరిచ్చి
సోమరులందరి పక్కగయుంచే—
పక్కనరాజ్యం, రాలేరాజ్యం పోవాలి!
కష్టజీవుల క్రాలే రాజ్యం కావాలి!!

కార్మిక సమస్యలు

(9 వ పేజీ తరువాయి)

కలకత్తా

ఆదివారాలు తమకు శలవు కావాలని ఇతర వృత్తులలో పనిచేసే కార్మికుల ఆందోళన చేస్తున్నారు. ఆదివారాల్లో వారు పని చేయాలని యజమానులు బలవంతపెట్టారు. 400 మంది నిరాకరించి, సమ్మె చేశారు. యజమానులు పనిలోనుండి వారిని తొలగించారు. తగాదాను పరిష్కారం చేయడానికి ప్రయత్నాలు సాగుతున్నాయి.

ఎలక్ట్రిక్ ట్రామ్వే పర్కుర్సు.

కలకత్తా ట్రామ్వే కార్మికులు తమ కష్టాల శ్రీ సుభాష్ చంద్రబోసుగారికి తెలియజేశారు. బోసుగారు వాటిని వెంటనే నెరవేర్చుటకు యజమానులు పూనుకోవాలని హెచ్చరించారు.

షెల్లాక్ ఫ్యాక్టరీ సమ్మె.

షెల్లాక్ ఫ్యాక్టరీలో కార్మికుల సమ్మె యింకా సాగుతూనే ఉన్నది. 144 వ సెక్షన్ ప్రయోగింపబడింది. నవంబరు 20 వ తేదీని సమ్మెదారులకు దానిని భగ్నం చేయాలనే కార్మికులకు మధ్య పోరాటం జరిగింది. 8 మంది గాయపడ్డారు. 2 అరెస్టు చేయబడ్డారు.

బెంగాల్

బో అర్స్ రైల్వే.

ఈ రైల్వేలో పనిచేస్తున్న కార్మికులకు ఇదివరలో ప్రతి సంవత్సరం ఇచ్చే రెండు నెలల శలవును 1½ నెలలకు తగ్గించారు. పని వాళ్ళను 1917 స్థితికి, సంఖ్యను తగ్గింపారు. జీతాలను కూడా తగ్గించారు.

ఇందు పనిచేసేవారు మలేరియా ప్రాంతాలలో ఎక్కువ పని చేయవలయును. వీరి ఆరోగ్యము బాగుగా నుండుటకై శలవులు ఎక్కువచేసి పనిచేసే స్టాపును ఎక్కువ చేయడానికి బదులు స్టాపును, వారి జీతాలను శలవులనూ కూడా యజమానులు తగ్గించారు.

జూట్ సమ్మె.

బెంగాలు జూట్ కార్మికుల కేంద్ర సంఘం సమావేశమై బెంగాల్ కార్మికులకి దిగువ హెచ్చరిక నిచ్చింది.

"బెంగాల్ జూట్ ఆర్డినెన్సు కార్మికుల హక్కులను పూర్తిగా రద్దుచేసి వారి కూటిని పడగొట్టింది. ఆ శాసనానికి వ్యతిరేకంగా సమ్మె చేయవలసినదని కేంద్ర సంఘము తీర్మానించిన వెంటనే సమ్మెను ప్రారంభించుటకు తయారుగా అందరూ ఉండవలసినది." అందుకై యిదివరలో అనేక సభలు జరిగాయి. వివిధ ప్రాంతాల కార్మికుల ప్రతినిధులతో చర్చించి తేదీని నిర్ణయించుటకు సభలు ఏర్పాటు చేయబడుతున్నాయి. యీ సమ్మెలో 2 లక్షలు తక్కువకాకుండా కార్మికులు పాల్గొననున్నారు.

దాల్మియానగరం

యిప్పుడున్న అన్ని పరిశ్రమలలోని కార్మికులూ సమ్మెలో చేరారు. పేపరు మిల్లు యజమానులు మిల్లు మూసివేశారు. కాని, 25 వ తేదీని ఆ దిగువ షరతులకు యజమాను లంగీకరించుటచే సమ్మె ఆపివేయబడింది.

1. నెల 13 11 రూపాయిలు జీతం. ప్రతి ఆదివారం ఒక పూట శలవు.

2. 11 నుండి 30 రూపాయిలకు మధ్య జీతం పుచ్చేవాళ్ళకు నూటికి 15 వంతున హెచ్చించుట. 30 నుండి 50 రూపాయిల మధ్య జీతం వచ్చేవాళ్ళకు నూటికి 10 వంతున హెచ్చించుట.

3. ట్రేడ్ యూనియన్ కార్యక్రమంలో పాల్గొనుటకు ఏ ఆటంకము పెట్టమని యజమానులు అంగీకరించారు.

కాన్పూరు

నిరుద్యోగుల నిశ్చయం.

సంయుక్త పరగణాల గవర్నరు కాన్పూరు వచ్చే సందర్భంలో నిరుద్యోగులగు కార్మికులు తమ కష్టాన్ని తీర్చవలసినదని ప్రదర్శనము చేయుటకు తీర్మానించారు. వీరు మజ్దూర్ మహాసభ ఆజ్ఞానువర్తులు. వీరుకాక మరికొందరు కాన్పూరు కలక్టరు ద్వారా గవర్నరుకు ఒక పిటిషన్ పంపారు. అందు కార్మిక సంఘాన్ని నిందిస్తూ కార్మికులందు పనిచేయని ఫ్యాక్టరీలలో రాత్రిపని ప్రారంభించేటట్లు చేయవలసినదనియు పల్లెటూళ్ళ నుండి పట్టణానికి వస్తున్న నిరాదాయులను ఆపు చేయవలసినదనియు కోరుతూ దస్కతులు చేశారు.

కాన్పూరు కార్మికులు తమ ఐక్యత ద్వారా ఎన్నో హక్కులు పొందారు. వారి ఐక్యతను చీలగొట్టుటకు యిట్టి ప్రయత్నాలు సాగుచున్నాయి. కార్మికులు వీటికి మోసపోరాదు.

డాల్టన్‌గంజ్

సిమెంటు కార్మికుల సమ్మె.

ఇక్కడనున్న సిమెంటు పరిశ్రమలో పనిచేసే 300 మంది తమ జీతాలు ఎక్కువ చేయవలసిందని నవంబరు 11 వ తేదీ నుండి సమ్మె సాగిస్తున్నారు. పోర్టు లాండ్ సిమెంటు కంపెనీలో పనిచేసే కార్మికులు కూడా పై హక్కులకై 4 రోజులలో సమ్మె ప్రారంభింప నున్నామని కంపెనీ యజమానులకు నోటీసిచ్చారు.

కొచ్చిన్

సమ్మె.

కొబ్బరితాడు ఫ్యాక్టరీలలో పనిచేసేవారు 1000 మంది 17 వ తేదీ నుండి సమ్మె ప్రారంభించారు. కొచ్చినులోని ఫ్యాక్టరీలన్నీ మూతపడిపోయాయి. యీ కార్మికులకు రోజు 13 0-5-9 కంటె ఎక్కువ ఎవరికీ గిట్టుటలేదు. కాని కంట్రాక్టరులకు మనిషికి 6-12-0 చొప్పున రోజు 13 దొరకుచున్నది. ఈ కంట్రాక్టు పద్ధతిని తొలగించవలసినదని ఇదివరకెన్నియో పర్యాయములు కార్మికులు యజమానులను కోరారు. యజమానులు ఏమీ లెక్కచేయలేదు. యజమానులతో సంప్రదించుటకు కొందరిని కార్మిక సంఘం నియమించింది. వీరి ప్రయత్నాలు కూడా వృధా అవడం చేత ఈ కార్మికులు సమ్మెను ప్రారంభించారు. ఎర్రటి ట్రస్సులు వేసుకొన్న వాలంటీర్లు, కార్మికుల నినాదాలతో పెద్ద ఊరేగింపును సాగించి 17 వ తేదీ సాయంత్రం పి. కేశవదేవ్‌గారి అధ్యక్షతను సభ జరిపారు. సభలో వివరాలన్నీ వివరిస్తూ పలువురు ఉపన్యసించారు.

హైద్రాబాద్ సత్యాగ్రహ దినం

జయప్రదంగా జరిగింది.

స్టేట్సు ప్రొటెక్షన్ ఆక్టు 23 వ నవంబరు నుంచి అమలు జరుపబడింది.

నవంబరు 21 వ తేదీని హైదరాబాదు స్టేటుకాంగ్రెసు 9 వ డిక్టేటరు శ్రీయుత గోపాలరావుగారు మరి 4 గురు అరెస్టు చేయబడ్డారు. "సంస్థానమం దన్నిచోట్ల సత్యాగ్రహం ప్రారంభింప నున్నాము," అని ఆయన ప్రకటించారు. 20 వ తేదీని ఔరంగాబాదులో మానెక్‌చంద్ పాక్కీగారు మరి నలుగురున్ను అరెస్టు చేయబడ్డారు. నవంబరు 23 వ తేదీని హైదరాబాదు సంస్థానములోని బ్రిటిషు పాలిత ప్రదేశా లన్నిటియందును స్టేట్సు ప్రొటెక్షన్ ఆక్టు ప్రయోగింపబడింది. సికింద్రాబాదు పట్నం, ఔరంగాబాదు కాంటోన్మెంటులలోనూ, సంస్థానమందలి రైల్వేలలోనూ ఈ చట్టము ప్రస్తుతం అమలులో నున్నది.

విజయవంతమైన హైదరాబాదు సత్యాగ్రహ దినం

నవంబరు 24 వ తేదీ ఈద్ పండుగ అవడంచేత హైదరాబాదు సత్యాగ్రహ దినోత్సవం 23 వ తేదీనే సంస్థానమం దన్ని ప్రాంతము లందును జరిగినది. 70 మంది అరెస్టు అయారు. ప్రజలు వేలకు వేలుగా సత్యాగ్రహ సమయములందు హాజరయి స్టేట్ కాంగ్రెసుకీ జై అని నినాదాలను గావించారు. పోలీసులు లాఠీచార్జీలు చేశారు. ఈ దినోత్సవ సందర్భములో విద్యార్థులు మహమ్మదీయులు, స్త్రీలు కూడా పాల్గొనుటు ముందుకు వచ్చుచున్నారు.

హైదరాబాదులో సత్యాగ్రహ దినోత్సవ సందర్భంలో ముగ్గురు సత్యాగ్రహులు ప్రభాత ఫేరీని సాగించారు. వెంటనే వేలకొలది ప్రజలు ఊరేగింపులో కలిశారు. "స్టేట్ కాంగ్రెసు వర్ధిల్లాలి" అనే నినాదాలు మిన్నంటాయి, పోలీసులు సత్యాగ్రహులను అరెస్టు చేశారు. ఖద్దరు ధరించిన ఒక కొత్తాయనను కూడా ప్రజా సామాన్యములోనుండి పోలీసులు అరెస్టు చేశారు. ఆ క్రితం రాత్రి సత్యాగ్రహ దినోత్సవాన్ని గురించి కరపత్రాలు పంచి, పోస్టర్లు అంటించుచుండగా పోలీసులు కొందరు సత్యాగ్రహులను అరెస్టు చేశారు. 23 తేదీని 10 యవ నియంత అయిన శ్రీ దిగంబరరావు బిందూగారు, ఆయనచే నియమింపబడిన కార్యదర్శులు 4 గురు అరెస్టు చేయబడ్డారు. కాచిగూడ రైల్వే స్టేషన్ మైదానంవద్ద సభను ఏర్పాటు చేశారు. సుమారు 15 వేలమంది సభకు హాజరయ్యారు. రైల్వే బ్రిటిషువారి పాలనలో ఉండడంవల్ల అచ్చట సభ జరుగుటకు వీలులేదని రైల్వే పోలీసు ఆటంకపరచాడు. ఆ చోటినుండి యింకొక చోటికి ప్రజలనందరిని తీసుకొని పోవుచుండగా నైజాము సంస్థాన పోలీసులు వారిని అరెస్టు చేశారు. ప్రజలలో మామూలు డ్రస్సులతో తిరుగుతూన్న వెంకోబారావు అను సి. ఐ. డి. పోలీసునుకూడా వీరితోపాటు అరెస్టు చేశారు. ఆయన తన కార్డును చూపిన మీదట విడుదల చేయబడ్డాడు. స్టేట్ కాంగ్రెసుయొక్క తీర్మానం ప్రజలలో పంచిపెట్టబడింది.

స్టేట్ కాంగ్రెసు దినోత్సవ సందర్భంలో నిజామాబాదులో 3 గురు సత్యాగ్రహులు 2 సభలు జరిపారు. లాఠీ చార్జీ జరిగింది, చాలామంది గాయపడ్డారు, సత్యాగ్రహులు అరెస్టు చేయబడ్డారు. భువనగిరిలో 6 గురు, వరంగల్‌లో 3 గురు సత్యాగ్రహం చేసి అరెస్టు చేయబడ్డారు. తండూరులోకూడా ఈ దినోత్సవం జరిగింది. అన్ని ప్రాంతాలలోనూ సభలకు వేలమీద ప్రజలు హాజరయారు.

జాదేవపల్లిలో జరిగిన సత్యాగ్రహము హైదరాబాదు ప్రజా పోరాటంలో ముఖ్యమైనది. ఇందు విద్యార్థులు స్త్రీలు, మహమ్మదీయులుకూడా పాల్గొన్నారు. కానివారిని పోలీసులు అరెస్టు చేయలేదు—జాదేవపల్లిలో 3 గురు మాత్రమే అరెస్టు చేయబడ్డారు. 24 వ తేదీని ప్రభాకర గుప్తా అను ఒకరిని కాంగ్రెసు అభిమాని అని తలచి ఎవరో కొట్టి గాయపరచారు, తలనిండా గాయాలయాయి, ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌లో అతనికి కట్లు కట్టి చికిత్స చేస్తున్నారు.

హైదరాబాదు స్టేట్ కాంగ్రెసు ఆక్టింగు ప్రెసిడెంటు అయిన దామోదరదాస్‌గారు "సత్యాగ్రహాన్ని జయప్రదంగా స్వయంగా సాగించండి, హిందూ సివిల్ లిబర్టీస్ యూనియన్, ఆర్యన్ లీగుల తరపున సత్యాగ్రహమును సాగించవలదని ఆయా సంస్థలను ప్రజలను కోరుతున్నాను" అని వార్ధానుండి ఒక ప్రకటన చేశారు.

25 వ తేదీని ఔరంగాబాదులో జి. యం. శేత అను పత్రికలఏజంటు పోస్టర్లలోని విశేషాలను అరుస్తు వీధుల వెంట పత్రిక లమ్ముతోంటే పోలీసులు అరెస్టు చేశారు. ఔరంగాబాదు జిల్లాలో దినోత్సవ సందర్భములో మొత్తం 33 గురు అరెస్టు చేయబడ్డారు.

హైదరాబాదు సత్యాగ్రహ దినోత్సవ సందర్భంలో స్టేట్ కాంగ్రెసుకు సానుభూతిని వెలిబుచ్చుచు, సరిహద్దులలో నున్న బ్రిటిషు యిండియా గ్రామాలలో సభలు జరిగాయి. కామేడ్పు జొన్నలగడ్డ రామలింగయ్య, పొట్లూరి సుందరం, వాసిరెడ్డి నారాయణరావు గార్లు సభలలో ఉపన్యసించారు.

అఖిల భారత సంస్థానాధీశుల మహాసభ నవంబరు 28 వ తేదీని బొంబాయిలో జరుగును. సంస్థానాధీశుల అధికారాలలో చేయబడిన మార్పులను గురించియు, ఫెడరేషన్ గురించియు వివిధ సంస్థానాలలో జరుగుతూన్న ప్రజా ఉద్యమాన్ని ఎదుర్కొనుటను గురించియు చర్చించుటకు యీ సభ జరుగుచున్నది.

రాజకోట

అఖిల భారత సంస్థాన ప్రజల మహాసభ కార్యదర్శి అయిన బల్వంతరాయి మెహతాగారు ఒక దళముతో రాజకోటలో సత్యాగ్రహం చేశారు. మెహతాగారిని మాత్రము అరెస్టు చేసి మిగిలినవారిని విడుదల చేశారు. గుజరాతు కాంగ్రెసు సోషలిస్టు పార్టీ సమావేశమై రాజకోట సత్యాగ్రహానికి ఒక దళమును పంపుటకు తీర్మానించింది. గుజరాతు రాష్ట్రీ కాంగ్రెసు కమిటీ వల్లభాయిగారి అధ్యక్షతను సమావేశమై రాజకోట సంస్థాన ప్రజల సత్యాగ్రహానికి సానుభూతిని, సహకారమును తెలియజేయుచు తీర్మానించింది.

"బార్డోలీని ఆదర్శప్రాయముగా చేశాను, ఇప్పుడిక రాజకోటను చేయనున్నాను. సంస్థానాధీశులు సాగించే దుష్పరిపాలనను కప్పిపుచ్చేటందుకు కాదు కాంగ్రెసు తీర్మానం ఉపయోగించేది. దానిని వప్పదేసేందుకే. సంస్థానాలలోని భారతీయులను, ఇతర భారతీయులను విడదీయ రాదు. వారంతా ఒకటే. నేనే రాజకోట పోరాటాన్ని నడిపిస్తున్నాను, గుజరాతులోని యితర సంస్థానాధీశులు తమ వైఖరిని మార్చుకోకపోతే జాగ్రత్త. వాటన్నిటిలోనూ రాజకోటయే మూర్తీభవిస్తుంది.

"సంస్థాన ప్రజలకు పరిపాలనచేత కాదని ప్రభువులంటున్నారు. ప్రభువులకు మాత్రం ఏమి చేతనవును. వారు నేర్చుకొనిన విద్యలు వారిని పశువులను చేశాయి, మానవులను చేయలేదు. సంస్థానాలలో సాగుతూన్న ప్రజా పోరాటాన్ని చూచి బెదిసి ప్రభువులందరు పై ప్రభువు (బ్రిటిషు ప్రభుత్వం) వద్దకు పోయి మొరపెట్టుకొంటున్నారు. సంస్థానాధీశులకు వారి ప్రజలే పై ప్రభువులు; బ్రిటిషు ప్రభుత్వం కాదు. ప్రజలు తలచుకొంటే ఏమైనా జరుగుతుంది. ప్రజల ఏ నేరమును చేయకుండా బ్రిటిషు ప్రభుత్వం ఏమీ చేయలేదు. రాజకోట సంస్థాన ప్రజలకు, ధనానికి, మనుష్యులకి, ఇతర సహాయ సంపత్తికి కరువేమీలేదు. సాగించండి పోరాటం. బాధ్యతాయుత ప్రభుత్వం వచ్చే వరకూ సాగవలసినదే! నేను పరాయివాడినని సంస్థాన ప్రభుత్వము అంటోంది. పరాయివాడిని నేను కాదు. సముద్రాలుదాటి ఇక్కడకి దిగుమతి అయినవారే పరాయివాళ్లు. నా అనుమతి లేనిదే ఏ సంస్కరణకి అంగీకరించకండి. పోరాటం సాగించండి" అని రాజకోట ప్రజలను మిగిలిన సంస్థాన ప్రజలను వల్లభాయి పటేలుగారు హెచ్చరించారు.

22 వ తేదీని 15 మంది అరెస్టు చేయబడ్డారు. నవంబరు 9 వ తేదీ నుండి 22 వరకూ జరిగిన సత్యాగ్రహములో లాఠీ చార్జీలవల్ల 300 పైగా గాయపడ్డారు. ఇందులో చాలామంది స్త్రీలు, బాలురుకూడా ఉన్నారు. 23 వ తేదీని 40 మంది అరెస్టు చేయబడ్డారు. ప్రజా పరిషత్తు సేవకులచే వాడబడుతున్నాయని 3 సైకిళ్ళను ఒక మోటారు కారును పోలీసులు వశం చేసుకొన్నారు. సత్యాగ్రహులను అరెస్టుచేసి దూరముగా తీసుకొనివెళ్ళి కొందరిని విడుదలచేయుట, కొట్టుటలు ప్రారంభమయాయి. రాజకోటలో జరుగుచున్న హింసా కాండను విచారించడానికి 4 లాయర్లు సంచారం చేస్తున్నారు. వారు పోయినచోటల్లా "తీవ్రమయిన లాఠీ చార్జీలు జరిగాయి" అని ప్రజలు హోరు పెట్టు తున్నారు. "ప్రజా పరిషత్తు సేవకులకు మంచి నీళ్లు ఇచ్చారన్న కారణంచేత తన కుటుంబములోని 7 గురిని ప్రభుత్వము శిక్షించింద"ని ఒక ముసలి ఆమె ఈ లాయర్లతో చెప్పింది. జైళ్లలో సత్యాగ్రహులను కొట్టడము, మొదలగు హింసలు జరుగుతున్నాయి. "మాహుదీ" జైలులో 9 గురు హంగురు స్ట్రయిఖు చేస్తున్నారు. 21 వ తేదీని అరెస్టు చేయబడ్డ 3 గ్గురికి

తింది పెట్టనేలేదు. అందుచే వారూ నిరశన వ్రతం ప్రారంభించారు.

రాజకోట సత్యాగ్రహంలో పాల్గొనడానికి గుజరాతు రాష్ట్రము అన్ని మూలలనుండి సత్యాగ్రహులు వెళ్లుతున్నారు. హాల్లెన్డానుండి సార్థాకు 2 రోజులు రైతు యాత్ర ఏర్పాటు చేయబడింది. ఇందు చాలమంది స్త్రీలు, పురుషులు, బాలురు అందరూ పాల్గొంటున్నారు. గ్రామాలలోనుంచి ప్రజా మండలి సేవకులను అరెస్టు చేసి మోటారుగా తీసుకొనివెళ్ళి వదిలివేయుచున్నారు. 25 తేదీని 20 మందిని ఇల్లా పట్టుకొని వదలిపెట్టారు. ఒక స్లీపరుగారిని 13 వలంటీర్లను అరెస్టు చేశారు.

మీవార్

ప్రజా మండలి సత్యాగ్రహం ప్రారంభించింది. 4గురు అరెస్టు జరిగింది. అందులో ముగ్గురు స్త్రీలు ఉన్నారు. లాఠీచార్జీ జరిగింది. 1 గాయపడ్డారు. చాలా మంది ప్రజలు సభకు హాజరయారు.

ధేంకానల్

"సంస్థానంలో నిర్బంధ సేవను రద్దు చేస్తాను. సాలీనా 80 వేల రూపాయలు కన్సెషన్ ప్రజలకు ఇస్తాను"అని సంస్థాన ప్రభువు కొందరు ప్రజామండలి నాయకులతో చెప్పారు. "ఇది చాలదు. ప్రభుత్వ పరిపాలన ప్రజా ప్రతినిధుల సలహా ప్రకారం సాగుతుందనే సూచన కూడ ఈ ప్రకటనలో లేదు. ఇంత వరకు 7 పర్యాయములు జరిగిన కాల్పులను గూర్చి విచారణ జరగాలి"అని ప్రజామండలి నాయకులు నిరాకరించారు. అరెస్టులు యథాప్రకారంగానే జరుగుతున్నాయి.

టెల్చార్

టెల్చార్ సంస్థానములో సాగుచున్న ప్రజాందోళన వలన చాలమంది ప్రజల పంటలను సంస్థాన ప్రభుత్వము జప్తు చేసినది. ఇట్లు బాధింపబడిన రైతులు 8000 మంది "అంగులు" పట్టడానికి చేరుకొన్నారు. సంస్థాన ప్రభుత్వపు ఈ వైఖరిపట్ల ఒరిస్సా గవర్నమెంటు చాలాఆందోళన పడుచున్నట్లు తెలియుచున్నది.

తిరువాన్కూరు

తిరువాన్కూరు స్టేట్ కాంగ్రెసు రాయబారి వర్గము మహాత్మునితో సంప్రదించారు. "దివాన్‌పై ఆరోపణలను ఉపసంహరించుకొంటారా?" అని గాంధీగారడిగారు. "అవి అబద్ధమైనవి కావు. అవి ఉపసంహరించుకొంటే స్టేట్ కాంగ్రెస్ ప్రతిష్ఠయే పోతుంది. వాటి విషయమై విచారణ జరుగనిదే ఈ దివాన్ పోరాటము జరుగదు" అని తిరువాన్కూరువారు సమాధానమిచ్చారు. "అయినా గాని ఈ విషయాన్ని గురించి ఎక్కువమంది ప్రతినిధులతో మాట్లాడి నిర్ణయించాలి. మామీదే యీ బాధ్యత అంతా వదలితే వాటిని ఉపసంహరించుకొనకుండా మాకు చేతనైన విధాన్ని పోరాటాన్ని సాగిస్తాము" అను అభిప్రాయాన్ని స్టేట్ కాంగ్రెసు నాయకులు వెల్లడించారు. అందరూ తిరువాన్కూరు తిరిగి పోయారు.

అనీ మాస్కర్నీ గారిపై రాజద్రోహ నేరపు కేసు జరుగుతోంది.

తిరువాన్కూరు సంస్థానమునందలి కోర్టులలో వకీలుగా పనిచేసే హక్కు తనకున్నదని వాదిస్తూ కె. టి. థామస్ గారు హైకోర్టులో పిటీషను పెట్టారు. దానిని హైకోర్టు నిరాకరించింది. క్రిమినల్ లా అక్టు క్రింద శిక్షింపబడినందున వీరి కీహక్కు రెండేళ్ళవరకూ లేదని నిర్ణయించబడింది.

తనతో తిరువాన్కూరు రాయబారులు మాట్లాడిన విషయాలన్నీ వేరనియు, పత్రికలలో ప్రకటింపబడినవి సరికాదనియు మహాత్మా గాంధీగారు ప్రకటన చేశారు.

మైసూరు

విదురాశ్వత్థం విచారణ కమిటీయొక్క నివేదిక చాలా అక్రమమైన తీర్పు చెప్పిందని దేశములోని పత్రికలన్నీ గగ్గోలు చేస్తున్నాయి. సంస్థాన ప్రభుత్వము అంగీకరించింది. స్టేట్ కాంగ్రెసు "రామేశం కమిటీ నివేదిక సత్యానికి, న్యాయానికి, విరుద్ధము అయినది. సంస్థానములోని ప్రజా ఉద్యమానికి వ్యతిరేకముగా తీర్పుచెప్పేటట్టి గవర్నమెంటుయొక్క యంత్రమువలెనే పని చేసింది. వృథా అర్పు మాత్రము పెట్టింది. కాంగ్రెసుచే సాగింపబడ్డ సక్రమాందోళన అక్రమమన్నది. రాజకీయ సమస్యలను ఎత్తుకొనని బాధ్యతాయుత ప్రభుత్వము సంగతి వదలి క్రిమినల్ లా అమెండుమెంటు అక్టును సమర్థించింది" అని నివేదికను ఖండించింది. నవంబరు 26 వ తేదీని "విదురాశ్వత్థ దినం" మైసూరంతటా జరిపి రామేశం కమిటీ నివేదికను ప్రభుత్వ ఆర్డరును ఖండించవలసినదని ప్రకటించింది. ఆ ప్రకారము బెంగుళూరులో హర్తాలు జరిగింది. సాయంత్రము సభ జరిగింది. యీ ప్రదర్శనాలు వేటిలోనూ కూడా విద్యార్థులు పాల్గొనరాదని విద్యాలయాధికారులు నోటీసులు ప్రకటించారు. మళ్ళీ నిషేధాజ్ఞలు పోరాటము ప్రారంభమయేటట్లున్నది.

కొచ్చిన్

కొచ్చిన్ సంస్థానములో మహారాజా యొక్క ఆధిపత్యాన సంపూర్ణ బాధ్యతాయుత ప్రభుత్వం యేర్పాటు చేయాలని. కొచ్చిన్ శాసన సభలో ఒక తీర్మానాన్ని కె. అప్పయ్యన్ గారు ప్రతిపాదించనున్నారు.

కాశ్మీరం

కాశ్మీర సంస్థానంలో ప్రజా ఉద్యమము నడుపుతూ ఉన్న "నేషనల్ కాన్ఫరెన్సు" ప్రతినిధి జి. యం. బక్షీ గారు సుభాస్‌బోసుతో సంప్రదించి ఈ ప్రకటన చేశారు.

"కాశ్మీర సంస్థాన ప్రజా పోరాటాన్ని గూర్చి బోసు గారితో మాట్లాడిన పిదప నాలో ఎంతో "ఆశ" కలిగినది. గాంధీ, జవహర్లాలుగార్లతో మాట్లాడ నున్నాను. మా పోరాటానికి కాంగ్రెసు సహాయపడుతుందని నమ్మకము మాకు బాగా వున్నది. మా సంస్థానాధీశుడు బ్రిటిషు ప్రభుత్వానికి అండగా నిలచాడు. తమ యుద్ధ ఏర్పాటులకు ఈ సంస్థానము చాల ముఖ్యమైనదని బ్రిటిషు ప్రభుత్వము తలుస్తూ వున్నది.

"మాది జాతీయ ఉద్యమము. మా సంస్థానమందలి ప్రజలందరి బలమూ మాకున్నది. యీ నాటికి హిందువులు, సిక్కులు, పీడిత జాతులకు సంబంధించిన వారే 950 మంది జైళ్ళలో మగ్గుతున్నారు. ఇతర ప్రాంతాలనుండి దిగుమతిఅయి బాధ్యత లేకుండా పాలన సాగించే మంత్రి వర్గముయొక్క స్థానములో బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని మేము కోరుతూంటే, నిర్బంధ విధానాన్ని ప్రయోగించి మా పోరాటాన్ని అణచాలని ప్రభుత్వము పని చేస్తోంది.

కాల్సియా సంస్థానం

ఈసంస్థానం పంజాబ్ రాష్ట్రంలోనిది. మోగా రైల్వే స్టేషన్‌వద్ద"గొల్ల"మార్కెట్టును పికెటింగు చేయడంతో ప్రారంభమై 2 నెలలనుండి పోరాటము సాగుతోంది. ప్రజల ఆర్థిక హక్కులను నెరవేర్చి 100 గురుపైగా ఉన్న రాజకీయ ఖైదీలను విడుదల చేయవలసిందని ప్రజలు కోరుతున్నారు. పంజాబులోని బ్రిటిషు యిండియా నుండి రైతులు వీరికి సహాయము చేయ సాగారు. పంజాబు ప్రభుత్వము "స్టేట్సు ప్రొటెక్షన్ అక్టును" పంజాబులోని 5 జిల్లాలకు వర్తింపజేసి. బ్రిటిషు ఇండియానుండి వీరికి సహాయము చేసే వారిని అరెస్టు చేయ సాగింది. అంబాలాలో 25 మంది రైతులు అరెస్టు చేయబడ్డారు. ప్రతి దినమూ 5 గురు పంపుదు ఈ చట్టాన్ని ధిక్కరిస్తూ సత్యాగ్రహము చేస్తున్నారు.

తుపాను భీభత్సం

ఈ నెల 24, 25 తేదీలలో వీచిన గాలివానవల్ల ఆంధ్ర దేశములో చాలా గ్రామాలు నష్ట పడ్డాయి. బందరునుండి కాకినాడ వరకు తూర్పు సముద్రతీరాన 30 మైళ్ళ మేరలోనున్న గ్రామాలలో పంటలు మునిగిపోయాయి. యిళ్లు కూలిపోయాయి. ఎందరికో ప్రాణ నష్టము కలిగింది. అసంఖ్యాకమైన పశువులు మరణించాయి—కేవలము బందరులోనే 20 లక్షలు విలువగల ఆస్తి నష్టమయింది. బందరు కోటలో లక్ష ఇరవై వేల వేరుశనగ బస్తాలు నీట గలిశాయి.

కృష్ణా, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాలలో కోతల రోజులవడమువల్ల, కోసిన చేలల్లో పనలు కొట్టుకు పోయాయి.

చిన్న చిన్న కుప్పలు తేలిపోయాయి. మిగిలిన కుప్పలు కుళ్ళిపోతాయి. కోతలకు సిద్ధంగావున్న చేలన్నీ మునిగిపోయాయి. రైతాంగానికి తీరని నష్టం వాటిల్లినది. రైలు మార్గాలు తెగిపోయాయి. కలకత్తా మెయిలు, రాయచూరు, నాగపూరు మీదుగా వస్తోంది. యీ తుపానువల్ల ఇంచు మించు కోటిన్నర రూపాయల ఆస్తి నష్టం కలిగింది.

రాజోలులో 14 గురు చచ్చిపోయారు. గోదావరిలో లంగరువేసి ఉన్నదే, స్టీమరు ఒకటి మునిగిపోయింది. 1 చచ్చిపోయాడు. సుమారు 20 వేల ఖరీదైన పడవలు మునిగిపోయాయి. బెజవాడలో కోతలకు పోయే కూలీలు 2 రు మరణించారు. అందకు వస్తూన్న వివరాలు కొద్దిగానే. కుగ్రామాలలో జరిగిన నష్టం, వివరాలను తెలుసుకొని, దానిని పత్రికలకు, ప్రజలకు, ప్రభుత్వానికి తెలియజేసి, వాటి నివారణకు ప్రజా సంఘాలు పూనుకోవాలి.

నివారణ ప్రయత్నాలు.

స్థానికంగా తుపాను నష్ట నివారణకు సంఘాలు ఎప్పడి నర్సాపురం, గుడివాడలో బాధితులకు కొలదిగా సహాయము చేస్తున్నాయి. డిశెంబరు 5 వ తేదీ గుడివాడలో కృష్ణాజిల్లా కంతకును నష్ట నివారణ సంఘము ఏర్పరచుటకు జిల్లా రైతు సంఘమువారు ఏర్పాట్లు గావించుచున్నారు. ఆంధ్ర దేశ మంతటికి ఒక నివారణ సంఘము యేర్పాటు గావించి ప్రజల నుండి ధనము వసూలు చేయుటకును, ప్రభుత్వపు దృష్టికి తెచ్చి వారు విరివిగా సాయపడు నటుల చేయాలని కోరుచున్నాము.

నేటి ప్రపంచం

ఫ్రెంచి కార్మికుల విప్లవమా? ★ ఫాసిస్టు విద్రోహమా?

ఫ్రాంసు కార్మికుల సమ్మె—ఆంగ్లో ఫ్రెంచి సంభాషణలు—స్పానిష్ ప్రజల తిండి సమస్య—చైనా జపాను యుద్ధం.

అక్టోబర్ 1వ తేదీ ప్రపంచ యుద్ధమో జకోస్లొవేకియా బలిమో అని ప్రపంచమంతా ఆతురతగా వీక్షించింది. ప్రపంచ యుద్ధం తప్పింది. బలి అయింది. మెరుపు వెలుగైనా కాలేదు. అప్పుడే కొందరు, కాలవిలవిదిన్పి నోట, శాంతి పల్లవించింది. ఇక యుద్ధం లేదు అని చెప్పిన దేశాలే యుద్ధానికి తయారవు తున్నాయి. మ్యూనిక్ ఒడంబడిక శాంతిదేనిత ప్రత్యక్షమయితే మరి యీ ఆయుధ సన్నాహాలు దేనికి? ఎటు ఎటుపోవ ఎంచెత్తుతాయి? ఈ ప్రశ్నలకు ఫ్రాంసు ప్రజలు అంతరంగికంగా పసిగడుతూనేవున్నారు. శాంతి శాంతి అని పలవరించడం. అశాంతి అని ఆక్రోశించడం. చివరకు మరో యుద్ధానికి తయారు గావడం.

ఫ్రాంసులో దలదీర్ ప్రభుత్వంకూడా ఇలాంటి ప్రయత్నాలే చేస్తున్నది. కార్మికులు ఆయుధ సన్నాహానికై ఎక్కువ గంటలు పని చేయాలని తుకు నెట్టాలని చూస్తే మరో 10 వేల మంది సమ్మె చేస్తామని సిండికేటు యూనియన్లు ప్రకటించింది. తుపాకి ఫ్యాక్టరీ కార్మికులకు సానుభూతిగా, ఉక్కు కార్మికులు 5 వేల మంది సమ్మెచేసి ఫ్యాక్టరీలను ఆక్రమించుకొన్నారు. ప్రభుత్వం మొబైల్‌గార్డు (సైనికులు) వీరిని బయటికి తరమ ప్రయత్నించారు. ప్రభుత్వం గార్డును పంపడం చూసి, కివిసి, మెటల్ కార్మిక సంఘ కార్యనిర్వాహక వర్గం 40 వేల మంది సమ్మె చేయాలని నిశ్చయించింది. ఒక గంటవరకు గార్డు ఖాళీ చేయించలేకపోయారు. కార్మికులు బారికేడ్లు (అడ్డు) కట్టివేశారు. సమ్మె రోజు రోజుకూ వృద్ధి పొందింది. 23వ తేదీ నాటికి వెలెన్సియన్నెస్‌లో 28 వేల వరకు కార్మికులు సమ్మె చేసి ఫ్యాక్టరీలను ఆక్రమించు కొన్నారు. 40 ఫ్యాక్టరీలలో ఆక్రమించుకొన్న కార్మికులను గార్డులు బలిమిని వేశారు.

బొంబర్సు యొక్క కామర్సు కమీషనులో కూడ కమ్యూనిస్టులు ఒక తీర్మానం తెచ్చారు. అది పై డిక్రీ లాను వ్యతిరేకిస్తూ తెచ్చించే. అది కూడా 7—8 ఓట్లతో ఓడిపోయింది. ఈవిధముగా సోషలిస్టులు, కమ్యూనిస్టులు వ్యతిరేకించుతూంటే రాడికల్సు మాత్రం ప్రభుత్వాన్ని సమర్థించుచున్నారు.

తుపాకి ఫ్యాక్టరీలో ప్రారంభమయిన సమ్మె క్రమక్రమంగా అన్ని శాఖలకు ప్రాకింది. 15 వేల మైనర్లు సమ్మెచేశారు. 25 వ తేదీ 25 వేల మంది మెటల్, మైనర్ వర్కరులు సమ్మె చేశారు. సమ్మెచేసి ఫ్యాక్టరీలలోనే కూర్చొంటున్న కార్మికులను తొలగించడానికి వస్తున్న మొబైల్ గార్డ్సును రానీయకుండా రోడ్లమీద కార్మికులు బారికేడ్లు కట్టారు. విమానశాఖకు కూడా సమ్మెప్రాకింది. రేనాల్ట్స్ అనే కర్మాగారాలలో 3 వేల మంది గుర్రాల మీద ఎక్కివచ్చిన సైనికులకు, కార్మికులకు

పబ్లిక్ సర్వీసులకు ఉంగకు కల్గించరాదని ప్రభుత్వం ఆజ్ఞాపించింది. బదులుగా జనరల్ స్ట్రయిక్ చేయడానికి నిర్ణయించబడింది. సోషలిస్టులు దలదీర్‌ను రాజీనామా ఇయ్యమని కోరారు. వెనుకటి ప్రధాని బ్లూమ్ కూడా దలదీర్‌ను రాజీనామా ఇయ్యమని కోరారు.


సమ్మె చేసినందుకుగాను మెటలర్జికల్ కార్మికులను 50 వేల కార్మికులను యజమానులు పనిలో నుండి తొలగించారు. ఒక్కొక్కరే ప్రార్థించితే తప్ప పనిలో పెట్టుకోరట.

ప్రభుత్వం "రిక్విజిషన్" ఆర్డరువల్ల సమ్మెదార్ల సంఖ్య తగ్గిపోతున్నది. కార్మిక నాయకులు కూడా పనిలోకి పోతున్నారు. కాని 30 వ తేదీన మాత్రం జనరల్ స్ట్రయిక్ తప్పదు.


అప్పుడే మిలటరీ ట్రిబ్యునల్ క్రింద 11 గురికి 10 రోజుల ఖైదు విధించారు. ధాన్నిబట్టి ప్రభుత్వపు లొంగుబాటు తెలియ చేస్తుంది. రేనాల్ట్సు కర్మాగారాలలో కార్మికులు బారికేడ్లు



ఫ్రెంచి విదేశాంగ మంత్రి బోనెట్



ఫ్రెంచి ప్రధాని దలదీర్



బ్రిటిష్ విదేశాంగ మంత్రి హాలిఫాక్సు

ఒక కొత్త డిక్రీ ప్యాస్ చేసింది. ఈ డిక్రీవల్ల ఆయుధ పునర్నిర్మాణం జరిగితే జరగవచ్చు. కానిమళ్ళీప్రపంచమార్కెట్టునుపంచుకొనేందుకు జరిగే యుద్ధాల కోసం, కార్మికులను ఎక్కువ పనిచేసి త్యాగం చేయమంటున్నది బూర్జువా ప్రభుత్వం. కాని కార్మికులు దీని అంతరార్థం గ్రహించారు. తమ హక్కులకై పోరాడ దలచారు. మళ్ళా పారిస్‌లో బ్రహ్మాండమైన సమ్మెలు సాగాయి.

మొదట డెమైన్ వద్ద తుపాకుల ఫ్యాక్టరీలలో సమ్మె ప్రారంభమయింది. 600 మంది సమ్మె చేశారు. వెలెన్సియన్నెస్ కార్మికులు జనరల్ స్ట్రయిక్ కోసం ప్రయత్నించ నారంభించారు. మరునటిరోజున, యజమానులుసమ్మె చేసినందుకుగాను 500 మందిని ఉద్యోగం నుండి ఊడబెరికారు. దానికి సానుభూతిగా 4 వేల మంది సమ్మెచేసి, ఫ్యాక్టరీలను ఆక్రమించారు. దలదీర్ ప్రభుత్వం వీరిని బలవంతాన బయట చేసింది.

ఫ్రెంచి ట్రేడ్ యూనియన్ కార్యదర్శి సమ్మె అన్నిశాఖలకు ప్రాకుతుందని, ప్రభుత్వోద్యోగియులతో సహా చేస్తారని వార్నింగ్ ఇచ్చారు. పెట్రోలియం కార్మికులుకూడ సమ్మె చేసి డిపోలను ఆక్రమించారు.

ఇలా ఒకప్రక్క కార్మికులు బ్రహ్మాండమైన ఒత్తిడి తెస్తున్నారు. మరొకప్రక్క ఛాంబర్ ఫైనాన్సు కమిటీలో సోషలిస్టులు ఒక తీర్మానం తెచ్చారు. అది క్రొత్తగా ప్రభుత్వం పెట్టిన ఫైనాన్సు డిక్రీ లా (కార్మికుల పని హెచ్చించి, ఆయుధ నిర్మాణం వృద్ధి చేస్తుంది. లా.)ను వ్యతిరేకిస్తుంది. కాని 18—20 ఓట్లతో—రెండు ఓట్ల భేదంతో ఓడిపోయింది.

కాని రాడికల్ సోషలిస్టులు (నిజానికివీళ్ళని సోషలిస్టులనడము నిగ్గుచేటు — ఇది దలదీర్ పక్షమే.) దలదీర్‌లో విశ్వాసాన్ని భూపించే లాంటి తీర్మానం 25—16 ఓట్లతో ప్యాస్ చేసింది.

ఘర్షణ జరిగింది. 12 మందికి గాయాలు తగిలాయి. ఒకని తల బ్రద్దలయింది. కన్ను ఊడిపోయింది.

పరిస్థితులు విషమించిన కొలదీ ప్రభుత్వం కఠిన చర్యల తీసుకొంటున్నది. ఫాసిస్టు దేశాలలోవలె నిరంకుశ ప్రవర్తనకు పాల్పడ సాగినది. రేనాల్డ్సులో 280 మందిని అరెస్టుచేసి కార్మికులను వెళ్ళగొట్టారు. ప్రభుత్వము ఏయుద్ధము వస్తేనో ఉపయోగించ వలసిన చట్టాలన్నీ వుపయోగించు తున్నది. యుద్ధ సమయాలలో అడిగినప్పుడు లాగా రైల్వే కార్మికులందరూ పని చేయాలని "రిక్విజిషన్" పంపింది. దీనికి నోటీసులు సరిగాలేవని కార్మికులు తిరస్కరించారు. ఊరేగింపులు మీటింగులు నిషేధింప బడినాయి. మిలటరీ ఆర్డర్లను వినకపోతే తిరుగబాటు క్రింద లెక్కవేసి, కార్మికులను శిక్షించడానికి మిలటరీ ట్రిబ్యునల్ ఒకటి ఏర్పరచారు.

వస్తుపుర తీసుకొని పోలీసులతో సంఘర్షణ పడుటవల్ల చాలా నష్టం వచ్చింది. యజమానులు "లాకౌట్" (మూసివేయడం) ప్రకటించారు.

రేపటి (బుధవారం) సమ్మె పైనవే దలదీర్ ప్రభుత్వం ఉండుటా ఊడుటా ఆధారపడి వుంది. ప్రభుత్వం అన్ని విధాల సమ్మెను భగ్నం చేయాలని ప్రయత్నించుచుంది. యుద్ధం వస్తే ప్రకటించే మాదిరిగా విశేష "ఆర్డరు" అవసరమైతే, 1878 లో ప్యాసయిన "స్టేట్ అవసీజ్"ను ప్రకటించవచ్చు. అంటే పౌర ప్రభుత్వమే పోయి మిలటరీ ప్రభుత్వం ఏర్పడడమన్నమాట.

రోజు రోజుకు తెలియవచ్చే సంఘటనల వలన ఫ్రెంచి కార్మికులు అన్నిటికి సిద్ధంగా ఉన్నారని తెలుస్తుంది. రేపు ప్రభుత్వాన్ని ధిక్కరించి సమ్మెచేయడమంటే మిలిటరీతుపాకులకు ఎదురు నిలబడటం అన్నమాట. అంటే ఇక

విప్లవం. ఈసన్నాహాన్ని చూచి దలదీర్ లొంగు తాతామంచిదే. లేకపోతే ఈతిరుగుబాటు ఫ్రెంచి కార్మిక విప్లవానికో, ఫాసిస్టు తిరుగుబాటుకో దారి తీస్తుంది. నేడు దలదీరే ఫాసిస్టుల కను కూలంగా ఉన్నారు. కాబట్టి ఫాసిస్టులు అతనికి సాయం చేయవచ్చు. మళ్ళా అంతర్జాతీయ పరిస్థితులలో, ప్రజా స్వామికానికి, ఫాసిస్టులకు మధ్య పరీక్ష ఇది. ఎవరు గెలుస్తారు. ఇది ఫ్రెంచి సోషలిస్టులపై ఆధారపడి ఉంటుంది. మ్యూనిక్ సంధికి సమ్మతించి సోషలిస్టులు ద్రోహం చేశారు. ఈనాడు అల్లు గానుంటా వీరు కమ్యూనిస్టుల తరపున నిలబడితే, కార్మి కుల విజయం తప్పదు. లేక జర్మనీలో సోషల్ డెమాక్రేట్లు చేసినట్లు ద్రోహం చేస్తే ఫ్రాం సును జర్మనీకి పట్టిన గతే పట్టడానికి దోహద మిస్తుంది. నేపటి జయాపజయాలు సోషలిస్టు కమ్యూనిస్టుల ఐకమత్యములోనే ఉంది.

బ్రిటిష్ — ఫ్రెంచి సంభాషణలు

మ్యూనిక్ శాంతిదేవత కప్పుడే ముప్పు వచ్చింది. హిట్లర్ మళ్ళా కాలనీల సమస్య లేవదీశాడు. ఫ్రాంసు బ్రిటన్లలోను, కాలనీల లోను తీవ్రమైన ప్రతిఘటన. జర్మనీకి కాలనీ లను తిరిగి ఈయరాదని ఐయలు దేరింది. ఫ్రాంసులో మితవాదులైన రిపబ్లికన్ ఫెడరే షన్ గ్రూప్ సైతం ఇలాగే తీర్మానించింది. కాలనీల రక్షించుకొనేందుకు, బ్రిటన్ ఫ్రాంసు లొకవిధానం నిర్ణయించుకోవాలని కూడా అడి గింది. ఇలాంటి సమయంలో బ్రిటన్ తాను కాలనీలను తిరిగి యివ్వనని ప్రకటించింది. కాని ఇపుడు హిట్లర్ హాలిఫాక్సుల ప్రయాణం దేనికి? దలదీర్ చాంబర్లేన్ సంభాషణలు దేనికి? కొందరు కాలనీలను తిరిగి ఇవ్వకుండా ఉండ టానికే వెళ్లుచున్నారని తలుస్తున్నారు. మరి కొందరు జపాను దాడి సరిక్కష్టే ఎత్తులు ఆలో చిస్తుందని అంటున్నారు. యూదుల గురించి ఆలోచించడానికని కొందరు పొరపడుతున్నారు. కాని నిజమైన ముఖ్యకారణాలు రెండు. ఒకటి ఫ్రెంచి కాలనీలను కామెరూనులను జర్మనీకి ఇప్పించడానికి. రెండవది స్పెయిన్లో రిపబ్లి కన్ ప్రభుత్వానికి ద్రోహం చేయడానికి.

చాంబర్లేను, హాలిఫాక్సులు ఫ్రాంసు ప్రవే శించగానే కొందరు "డౌన్ విత్ మ్యూనిక్"అని గోలచేశారు.

ఆంగ్లో ఫ్రెంచి ప్రకటనల ననుసరించి ఇక ముందు రెండు దేశాలు ఒకే విధానం అవలం బిస్తాయట! అంటే ఫాసిస్టు అనుకూల పద్ధతి అన్నమాట! నిదర్శనం కనపడుతూనే ఉన్నది. ఆంగ్లో-జర్మని సంధి తయారు. రిబ్బన్ట్రాప్ (జర్మన్ విదేశాంగ మంత్రి) వచ్చి దస్కతు చేయడమే తరువాయి. అంతా తయారయింది. ఈ సంధివల్ల ఫలితం: రష్యా ఫ్రాంసు సంధి భగ్నం కావడం, తర్వాత ఫ్రెంచి—ఇటలీ సంధికి ప్రయత్నిస్తారు. ఈవిధంగా నాల్గు రాజ్యాల ఒడంబడికకు గూఢపుతాణి ఇది.

ఫ్రాంకో—జర్మని సంధి ద్వారా, జర్మనీకి ఇంగ్లండు పైన గల కోపాన్ని తగ్గిస్తుందట ఫ్రాంసు. ఇందుకు ప్రతిఫలంగా, ఆంగ్లో—ఇటా లియన్ పాక్టు ద్వారా ఇటలీకి ఫ్రాంసుపై గల కోపాన్ని తగ్గిస్తుందట బ్రిటన్. ఇలా చేస్తే ఉన్నది 'చిత్తం, చిత్తం' అంటున్నాయి బ్రిటిషు ఫ్రాంసులు. చెకోస్లావేకియా చీపెన్ను మంత్రి. నిరో హిట్లరును వర్ణించుచున్నారు.

ఆయన కూడా కాలనీల విషయం గాడనే చెబుతున్నాడు. అతడు నాజీ పక్షపాతి అని అందరికీ తెలుసు. కాని అతడు తాను విమానాలు ఎలా పని చేస్తాయో చూడటానికి వెళ్లాడట! ఇతని ప్రయాణానికి, చాంబర్లేను దలదీర్తో బేరం ఆడటానికీ సంబంధం లేదని తలపడం పొర పాటు.

జర్మనీని సంతోషపెట్ట దలచుకొన్న బ్రిటన్ సలహా ప్రకారం ఫ్రాంకో—జర్మని సంధికి తల పడి, ఫ్రాంసు ఎందుకు లొంగుతున్నది? ఇందుకు జకోస్లావేకియా విచ్ఛిన్నమే కారణం.

జకోస్లావేకియా గతి

జకోస్లావేకియా విచ్ఛిన్నంకూ ఫ్రాంసుకూ సంబంధమేమని అడగవచ్చు. కాని సంబంధ మున్నది. జక్ తిపెన్ను లైన్సు అన్నీ జర్మనీకి అప్పజెప్పడం వల్ల ఫ్రాంసు సరిహద్దులలో జర్మన్ సైన్యాలు కూర్చున్నాయి. ఇప్పుడు జర్మన్ బెదరింపుకు లొంగి, జర్మనీతో సంధి చేసుకోడానికి సంసిద్ధపడింది. మ్యూనిక్ ఒడం బడికతో ఒక లొంగుబాటు, ఫ్రాంకో జర్మనీతో మరో లొంగుబాటు, ఫ్రాంసు బ్రిటన్ల లొంగు బాటు అలా ఉంచండి, జక్ గతి చూడండి.

అనుకున్న దానికంటే ఎక్కువ జకోస్లావే కియా నష్టపడింది.

> ### 4—12—38 బెజవాడలో
>
> ఆంధ్రరాష్ట్ర రైతు సంఘం, జమీన్ రైతు సంఘం, రైతు రక్షణ సంఘం, కాంగ్రెసు జమీన్ రైతు ఉపసంఘముల సంయుక్త సమావేశము జరుగును. పై సంఘముల సభ్యులందరు విచ్చేయ ప్రార్థన.
>
> అధ్యక్షులు,
>
> **ఆంధ్రరాష్ట్ర రైతు సంఘము.**

ఈ మధ్యనే జకోస్లావేకియా, సబ్ కార్పా థియన్ ఉధేనియాలకు, అటానమీ (స్వాతం త్ర్యం) ఈయబడింది. జక్ ఛేంబర్లో ప్యాస యింది. ఇక సెనేటులో ప్యాస్ కావడమే ఆలస్యం. ఇలా జకొస్లొకియాటి జక్ నుండి విడి పోయాయి.

జక్—జర్మని సరిహద్దు సమస్య పూర్తిగా తేలిపోయింది. సరిహద్దుల (క్రొత్త) లోని 60 గ్రామాలు. 50 వేల ప్రజలుండేవి, జర్మనీకి అర్పణం అయినవి. ఆస్ట్రియా, సైలేషియా లను కల్పడానికి, జకోస్లావేకియా గుండా రోడ్డు నిర్మించడానికి జర్మని ప్రభుత్వం పూనుకొన్నది. జక్ తల వూపింది. డాన్యూబ్, ఆర్డర్లను కలుపుతూ ఒక కాలువ కూడా త్రవ్వబడు తున్నది. దీనికి జక్ [illegible] మైన నిర్మాణంలో జర్మని కావలసినంత బలం సంపాదించింది. బాల్కన్లోను, యూరప్ అన్నిటిలో మూలలోను పసుపుపడి సంపాదిం చింది బ్రిటిష్ సామ్రాజ్య రాజ్యాల చేపడను (తూర్పు) వస్తున్నది. 1914 లో బెర్లిన్ బాగ్దాద్ దారి యుద్ధం వచ్చింది. ఇపుడు మళ్ళా హిట్లర్ ల సమీపానికి చేరుకొన్నారు. ఇంకా హిట్లర్ మెమెల్ను మ్రింగాలని చూస్తు న్నారు.

ఈ క్రింది లెక్కలు చూస్తే జకోస్లావేకియా ఆయా దేశాలకు ఎంత పంచిపెట్టిందీ తెలుస్తుంది.

జర్మనీకి:— 10,930 చదరపు మైళ్లు. 3,652,200 మంది మనుష్యులు.

హంగేరికి:— 4,635 చదరపు మైళ్ళు. 1,041,500 మంది మనుష్యులు.

పోలండ్కు:— 375 చదరపు మైళ్ళు. 235,400 మంది మనుష్యులు.

వీటితో అనేక ముఖ్యనగరాలను గూడ పోగొట్టుకొంది.

జకోస్లావేకియా విచ్ఛిన్నమగుటయే గాక, అచటి బూర్జువా ప్రభుత్వం హిట్లర్ ఆజ్ఞానుసా రంగా, కమ్యూనిస్టులను,సోషల్ డెమాక్రేటులను అణచ ప్రయత్నిస్తుంది. వీరే చివరి క్షణం దాకా జక్ స్వాతంత్ర్యం నిలబెట్టడానికి తయారైనారు. ఎంత విపరీతం!

స్పెయిన్కు తిండి

హిట్లర్ చూపంతా తూర్పు యూరప్పైన ఉంటే ముస్సోలినీకి మధ్యధరా సముద్రంమీద స్పెయిన్మీద దృష్టి ఉంది. ఈమధ్యనే ఆంగ్లో ఇటాలియన్ పాక్టుకు సంధి చేసికొన్న బ్రిటన్, ఫ్రాంసును ఒత్తిడి చేసేది మరోవిషయం ఉంది అది స్పెయిన్లో విద్రోహులకు బెలిగరెంటు రైట్సు (ఆయుధాలు కొనుక్కొనే హక్కు) ఇవ్వడం. దీని విషయమై నాన్ ఇంటర్వెన్షన్ కమిటీ నిర్ణయమే తుది నిర్ణయమని ఈదేశాలు ప్రకటించినా లోలోన గూఢపుతాణి అదే. అపుడే ఫ్రాంసుకూడ ఒక విధంగా ఇటలీ, అబి సీనియా జయించడాన్ని ఒప్పుకొంది. ఫ్రాంసు బ్రిటన్లు తమకు ద్రోహం చేస్తారేమోనని భయ పడే ఈ మధ్య స్పెయిన్ పాప్యులర్ ఫ్రంటుకు చెందిన వివిధ పక్షాలు 14 ఒక ప్రకటన గావిం చాయి. "తమ ప్రభుత్వం ప్రజల విశ్వాసం చూరగొన్నది. దేశాన్ని కాపాడ కంకణం గట్టు కొంది. తమ వెనుక జరిగే గూఢపుతాణీలకు— ఇతర దేశాల ప్రయత్నాలకు లొంగదు. ఎక్కువ సైన్యాలు, ఆయుధాలు నిర్మించి బలం సంపాదించింది."

ఈ ప్రకటన వల్ల ఫ్రాంకోకు ఇతర దేశాలు ఇంకా తీవ్రంగా సహాయం చేస్తేనేగాని గెలవ డని తేలిపోయింది.

ఎబ్రో రంగాన జూలై 25 నుంచి నవంబరు 7వ తేదీ వరకు జరిగిన యుద్ధం వల్ల, ఫ్రాంకో ఏమీ జయించలేదు చివరకు ఎబ్రోను పట్టు కొన్నా అది ఇటాలియన్ల వల్లనే.

నేడు స్పెయిన్కు ఎదుర్కొన్న ముఖ్య సమస్య తిండి సమస్య. చలికాలం. తిండి, బట్టలు అవసరం. ఇది గుర్తించే స్పానిష్ వీర యువకులు ఇండియాను కూడా సహాయం చేయమని ప్రార్థించారు. జవహరు ఉద్బోధన చేత బొంబాయిలో ఒక కమిటీ ఏర్పడింది. ఇండియా నుండి ఒక ఆహారపు ఓడ పంపటా నికి యత్నాలు జరుగుచున్నాయి. దానికి ప్రజా స్వామ్య ప్రియులందరూ సహాయం గావించాలి. లండన్లో కూడ బ్రహ్మాండ యత్నాలు జరుగు చున్నాయి. రష్యన్ కార్మికులు 4820 టన్నుల గోధుమ 1 లక్ష టిన్నుల పాలు, మాంసం ఇంకా వెన్న పంచదార పంపుచున్నారు.

స్విట్జర్లండ్లో ఈ సంవత్సరము పాలు ఎక్కువగా మిగిలిపోయాయి. సోషలిస్టులు ఒక తీర్మానం తెచ్చారు. మిగిలిన పాలను స్పెయిన్ పిల్లలకు పంపాలని. కాని ప్రభుత్వం అంగీకరించలేదు. తమ తటస్థవిధానమే దానికి కారణమని చెప్పారు. ఇప్పుడు పాల ధర తగ్గించి, నష్టపడిచే కన్నా మిగిలిన పాలు స్పెయిన్ పంపమని సోషలిస్టుల గోల, కాని ప్రభుత్వం వినలేదు.

యుద్ధ తీవ్రత ఏమీ తగ్గలేదు. సెగ్రీ సెక్టా రులో విద్రోహులు జయించారు. 1200 రిపబ్లికన్లను పట్టుకున్నారు. విద్రోహులు బార్సిలోనాపై బాంబులు వేశారు. అందుచేత 51 మంది మరణించారు. 70 మంది గాయపడ్డారు.

ఫ్రెంచి—ఆంగ్లో సంభాషణల ఫలితముగా విద్రోహులకు బెలిగరెంటు రైట్సు ఇవ్వబడలేదని తీవ్రంగా బాంబులు కురిపిస్తున్నారు విద్రో హులు.

బ్రిటన్ ఫ్రాన్సులు ద్రోహం చేయకుండా ఆపగలిగేది, బ్రిటిష్ ఫ్రెంచి కార్మికులే, స్పానిష్ ప్రజలకు, పసిపాపలకు తిండి, బట్ట సప్లయిచేసి, యూరెండు లేకపోవడంవల్ల ఓడి పోయారనే నింద ప్రపంచంమీదకు రాకుండా చూడాలసిన బాధ్యత ప్రజాస్వామ్య ప్రియులది. బానిస దేశీయులగు మనబోటివారిది.

చైనా—జపాను యుద్ధం

జపాను కాంటన్ను మరల స్వాధీనం చేసు కోవాలని, చైనా సైన్యాలు ప్రయత్నించు చున్నాయి. కాంటన్ పడిపోవడం, యాంగిట్సీ నదిని విదేశీయులకు మూయడం బ్రిటిషు పెట్టు బడిదార్లకు భయం కల్గింది. అమెరికా, బ్రిటన్లు యాంగిట్సీని తెరవమని, కోరిన జపాను నిరాకరించింది. ఇప్పుడు బ్రిటిష్ పెట్టు బడిదార్లు రంగూన్ నుండి యూనాన్కు, రోడ్డు నిర్మిస్తున్నారు. వీటి వల్ల ఆయుధ సామగ్రి చీనాకు త్వరగా సప్లయి అవుతుంది. రష్యా 6 వేల టన్నుల విమానాలు, ఆయుధాలు, మందు సామాను ఒక ఓడలో పంపింది. అది రంగూన్ వచ్చింది. ఈ దారి గుండానే చైనా చేరుతవి. ఇంకా కొన్ని ఓడలు కూడా వస్తాయట! ఈవిధంగా రష్యా తన ధర్మాన్ని తాను నెరవేర్చుకొంటోంది.

జపాను, పీకింగ్, షాంగే, నాంకింగ్ కాంటను, హాంకోల ఆక్రమణతో ఒక పప్పెట్ (కీలుబొమ్మ) ప్రభుత్వాన్ని స్థాపించ దలచు కొన్నారు.

చైనా కమ్యూనిస్టు పార్టీ మరొకసారి జంగ్-కై-షేక్లో తమ విశ్వాసాన్ని చూపించి యునైటెడ్ ఫ్రంటును కాపాడుతామని వాగ్దానం చేశారు. వెంటనే సోషలిస్టు ప్రభుత్వం చైనాలో నెలకొల్పడం తమ ఉద్దేశ్యం కాదని తెలియ జేశారు. కాని సన్యట్సేనుయొక్క డెమా క్రటిక్ రిపబ్లిక్ సిద్ధాంతాలకు పాటుపడతా మన్నారు. ఈ నాడు కమ్యూనిస్టుల సహ కారంవల్ల, కమ్యూనిస్టు గొరిల్లా సైన్యాలవల్ల జపాను దాటి అరికట్ట బడుతోంది.

సంవత్సర చందా	3—0—0
అర్ధ సంవత్సర చందా	1—10—0
విడి ప్రతి [24 పేజీలు] అణా	

నవశక్తి కార్యాలయం.
గవర్నరు పేట, బెజవాడ.

నవశక్తి

ADVERTISE IN **NAVASAKTI**
The Leading Telugu Socialist Weekly

Published by M. Chandrasekhara Rao } at Navasakti Press, Governorpet, Bezwada.
Printed by Tummala Venkata Ramiah }

END OF ISSUE